సాలూరులో ప్రతిష్టాత్మక కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి
శంకుస్థాపన
సాలూరు నియోజకవర్గం, విజయనగరం జిల్లా మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో 561.88 ఎకరాల్లో, రూ.834 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి, ఇతర మౌలిక వసతుల కల్పనకు కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ. ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా.. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో నేడు శంకుస్థాపన..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



సాలూరులో ప్రతిష్టాత్మక కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి
శంకుస్థాపన
అధికారంలోకి వచ్చిన 50 నెలల్లోనే వివిధ సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ, నాన్ డీబీటీ క్రింద గిరిపుత్రులకు మన జగనన్న ప్రభుత్వం చేసిన ఖర్చు అక్షరాలా
రూ.16,805.77 కోట్లు..



epaper.vaartha.com WWW.VAARTHA.COM గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 206, పేజీలు : 10+2 వెల : 6.50


దశాబ్దాలుగా వెనుకబడ్డ ఉత్తరాంధ్ర ప్రాంతంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి,
ఎందరో గిరిజనుల జీవితాల్లో విద్యా కుసుమాలు విరబూసేలా..

# సాలూరులో ప్రతిష్టాత్మక కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి

## శంకుస్థాపన

సాలూరు నియోజకవర్గం, విజయనగరం జిల్లా మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో 561.88 ఎకరాల్లో,
రూ. 834 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి, ఇతర మౌలిక వసతుల కల్పనకు
కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ. ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా ..
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో
నేడు శంకుస్థాపన..



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



శ్రీ. ధర్మేంద్ర ప్రధాన్
కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి శాఖామాత్యులు

సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లేఅవుట్ నమూనా





అధికారంలోకి వచ్చిన 50 నెలల్లోనే వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ, నాన్ డీబీటీ క్రింద గిరిపుత్రులకు మన జగనన్న ప్రభుత్వం చేసిన ఖర్చు అక్షరాలా
రూ.16,805.77 కోట్లు..

## గిరిజన ప్రాంతంలోనే సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ..

గిరిజన విశ్వ విద్యాలయం గిరిజన ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలనే సత్సంకల్పంతో.. దత్తిరాజేరు మండలం మర్రివలసలో, మెంటాడ మండలం చినమేడపల్లి పరిధిలో భూసేకరణ.. ప్రభుత్వ భూమిని కేటాయించడంతో పాటు, ఇప్పటికే ఆయా గ్రామాల్లో యూనివర్సిటీకి భూములిచ్చిన రైతులకు రూ. 29.97 కోట్ల పరిహారం.. మౌలిక వసతుల కల్పనకు మరో రూ. 28.49 కోట్లతో అడుగులు వేగంగా వేయిస్తున్న జగనన్న ప్రభుత్వం..

## ఉత్తరాంధ్రకు మకుటాయమానంగా సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ

- గత ప్రభుత్వం విభజన హామీలో ఒకటైన సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ అంశాన్ని గాలికొదిలేస్తే, ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్రంలోని గిరిజన ప్రాంతంలోనే విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తోంది మన జగనన్న ప్రభుత్వం..
- విశాఖపట్నం-రాయగడ జాతీయ రహదారికి సమీపంలో, విశాఖ-హౌరా రైల్వేలైన్ లోని విజయనగరం, గజపతి నగరం, బొబ్బిలి రైల్వేస్టేషన్లకు అందుబాటులో ఉండేలా, భోగాపురం అంతర్జాతీయ ఎయిర్ పోర్టు సమీపంలో యూనివర్సిటీకి భూకేటాయింపు.. వర్సిటీకి అవసరమైన భూమి, విద్యుత్, నీటి సరఫరా మరియు రోడ్డు కనెక్టివిటీని సమకూర్చిన జగనన్న ప్రభుత్వం.. శరవేగంగా నిర్మాణ పనులకు చర్యలు..
- సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో ఇంగ్లీష్, సోషియాలజీ, ట్రైబల్ స్టడీస్, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, జర్నలిజం, ఎంబీఏ, ఎంఎస్ డబ్ల్యూ, డిగ్రీ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బోటనీ, కెమిస్ట్రీ, జియాలజీ, టూరిజమ్ అండ్ ట్రావెల్ మేనేజ్ మెంట్, బి.కామ్ లో ఒకేషనల్ తదితర 14 అకడమిక్ కోర్సులు అందుబాటులో.. స్కిల్ డెవలప్ మెంట్, ఒకేషనల్, జాబ్ ఓరియెంటెడ్ షార్ట్ టర్మ్ కోర్సులు అందించనున్న వర్సిటీ..
- గిరిజన తెగల వ్యక్తిగత, సాంస్కృతిక మరియు పర్యావరణ అభివృద్ధికి ప్రోత్సాహాన్ని అందించనున్న యూనివర్సిటీ..
- 2019 నుండి విజయనగరం జిల్లా కొండకారకంలోని ఆంధ్రా యూనివర్సిటీ పాత పీజీ క్యాంపస్ భవనాల్లో వర్సిటీ తరగతులను నిర్వహిస్తున్న జగనన్న ప్రభుత్వం.. ప్రస్తుతం అక్కడ విద్యనభ్యసిస్తున్న 385 మంది విద్యార్థులు.



## కేవలం 50 నెలల్లో గిరిజన సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం అమలు చేసిన విప్లవాత్మక కార్యక్రమాలు..

- అర్హులైన ఎస్టీ కుటుంబాలకు 2 ఎకరాల భూమి ఇస్తూ ఇప్పటికే 1.54 లక్షల మంది గిరిజనులకు 3.23 లక్షల ఎకరాల్లో అన్ని హక్కులతో కూడిన RoFR పత్రాల పంపిణీ..
- రూ. 410.11 కోట్లతో 4.58 లక్షల మంది ఎస్టీ కుటుంబాలకు జూలై, 2019 నుండి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్..
- గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా 37 మండలాలతో అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం పేరుతో 2 కొత్త జిల్లాల ఏర్పాటు..
- పార్వతీ పురం, పాడేరులలో రూ.1,000 కోట్లతో 2 మెడికల్ కాలేజీలు.. 300 మెడికల్ సీట్లతో నాణ్యమైన వైద్య సేవలు.. గిరిజనుల ఆరోగ్య సమస్యలపై పరిశోధనలకు పెద్దపీట..
- గిరిజనుల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ ప్రతి ITDA పరిధిలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉండేలా రూ. 246.30 కోట్లతో పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతంపేట, పార్వతీపురంలో, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం, ఏలూరు జిల్లాలోని బుట్టాయిగూడెం, ప్రకాశం జిల్లాలోని దోర్నాలలో 5 గిరిజన మల్టీ స్పెషాలిటీ హాస్పిటళ్ల నిర్మాణం..
- ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్థుల కోసం పలాసలో రూ.50 కోట్లతో 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, డయాలసిస్ యూనిట్ల నిర్మాణం, గిరిజన ప్రాంతాల్లో 24/7 వైద్య సౌకర్యం..
- ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో గిరిజనులకు వారి గ్రామంలోనే మెరుగైన వైద్యం..
- 105.32 ఎకరాల్లో రూ.153.85 కోట్లతో కురుపాంలో ట్రైబల్ ఇంజినీరింగ్ కళాశాల..
- కనీసం 500 జనాభా ఉన్న ప్రతి తండా/ గూడెంను పంచాయతీగా వర్గీకరిస్తూ, గిరిజన ప్రాంతాల్లో 165 గ్రామ పంచాయతీలు ఏర్పాటు.. గిరిజన ప్రాంతాల్లోని 497 సచివాలయాల్లో అన్ని ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకే 100 శాతం రిజర్వేషన్..
- ఎస్టీలకు గ్రామ, వార్డు సచివాలయాలు, అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్, వాలంటీర్లు, ఆర్టీసీ, వైద్య రంగాలలో మొత్తం 41,195 ఉద్యోగాల కల్పన..
- 7,921 మంది గిరిజన లబ్ధిదారులకు రూ.145.37 కోట్ల వైఎస్సార్ బీమా పరిహారం చెల్లింపు..
- వైఎస్సార్ రైతు భరోసా సాయం క్రింద 3,40,503 మంది ఎస్టీ రైతులకు రూ.2,089 కోట్లు, ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద 92,797 మందికి రూ.71 కోట్లు, వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలు క్రింద 1,83,025 మందికి రూ. 48.26 కోట్లు, డా॥ వైఎస్సార్ ఉచిత పంటల బీమా క్రింద 70, 618 మందికి రూ.107 కోట్ల ఆర్థిక సాయం అందించిన జగనన్న ప్రభుత్వం..
- గిరిజన సంక్షేమాభివృద్ధికి రాష్ట్రస్థాయిలో ఒక ఛైర్మన్, ఐదుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు..
- చిన్నారుల భవిష్యత్ కోసం మన బడి నాడు నేడు క్రింద తొలి దశలో రూ.140 కోట్లతో 352 గిరిజన సంక్షేమ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన.. రెండో దశలో రూ.103.39 కోట్లతో 358 గిరిజన సంక్షేమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు..
- మన జగనన్న ప్రభుత్వంలో రూ. 4,256 కోట్లతో 3,82,061 మంది ఎస్టీలకు గడపవద్దనే ఒక్కొక్కరికీ నెలకు రూ. 2,750 చొప్పున పెన్షను.. రూ. 3,537.40 కోట్ల విలువైన 1,41,496 ఇళ్ల పట్టాల పంపిణీ.. రూ. 530.31 కోట్ల విలువైన 1,03,839 ఇళ్ల నిర్మాణం..
- దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రభుత్వంలోని అన్ని నామినేటెడ్ పదవుల్లో, అన్ని నామినేటెడ్ పనుల్లో 50 శాతం చొప్పున రిజర్వేషన్లు..
- 50 నెలల కాలంలోనే మొదట ఒక ఎస్టీ సోదరికి, తర్వాత ఒక ఎస్టీ సోదరుడికి ఉప ముఖ్యమంత్రిగా స్థానం..

శ్రీ. బొత్స సత్యనారాయణ, రాష్ట్ర విద్యా శాఖామాత్యులు | **గిరిజన సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం** | శ్రీ. పీడిక రాజన్న దొర, ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 25 ఆగష్టు, 2023 ఉదయం 11 గంటలకు సాలూరులో "కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయానికి శంకుస్థాపన" కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



బ్రిక్స్ సమ్మిట్‌లో ఉన్న ప్రధాని మోడీ గురువారం స్థానిక పత్రికలలో వచ్చిన చంద్రయాన్ వార్తలను బ్రెజిల్ అధ్యక్షుడితో కలిసి ఆసక్తిగా పరిశీలిస్తున్న దృశ్యం

## ప్రిగోజిన్ మృతి ఘటన..
## 30 సెకన్ల ముందు వరకూ అంతా సవ్యంగానే!

**మాస్కో, ఆగస్టు 24:** రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై తిరుగుబాటు చేసి ఆపై వెనక్కి తగ్గిన ప్రైవేట్ సైన్యం వాగ్నర్ గ్రూప్ అధినేత యెవ్‌గనీ ప్రిగోజిన్ మరణంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన ప్రయాణించిన ఎంబ్రేర్ లీగసీ 600 ఎగ్జిక్యూటివ్ జెట్ కుప్పకూలిన విషయం విదితమే. అయితే ప్రమాదానికి 30 సెకన్ల ముందు వరకూ ఈవిమానంలో ఎలాంటి సాంకేతిక సమస్య తలెత్తలేదని ఫ్లైట్ ట్రాకింగ్ డేటా ప్రకారం తెలుస్తోంది. చివరి క్షణాల్లో ఆ విమానం ఒక్కసారిగా కుప్పకూలినట్లు సమాచారం. ఫ్లైట్‌రాడార్ 24 సమాచారం ప్రకారం, 'బుధవారం సాయంత్రం 6.11 గంటల సమయంలో ఎంబ్రేర్ లీగసీ 600 నుంచి ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్‌కు ట్రాన్స్‌మిటింగ్ పొజిషన్ డేటా ఆగిపోయింది. అయితే జెట్ నుంచి మరో 9 నిమిషాలపాటు మిగతా సమాచారం బదలీ అయింది. విమానం 28వేల అడుగుల ఎత్తులో ఉంది. అక్కడి నుంచి ఎత్తు క్షణానికోసారి వేగంగా మారిపోయింది. ఒకదశలో 30వేల అడుగుల ఎత్తుకు వెళ్లింది. కేవలం 30 సెకన్లలోనే విమానం 28వేల అడుగుల ఎత్తు నుంచి 8వేల అడుగులకు పడిపోయింది. ఆ తర్వాత కొద్ది సెకన్లకే విమానం కుప్పకూలింది. ఫ్లైట్ రాడార్24 ప్రతినిధి పెట్‌చెనిక్ మాట్లాడుతూ, 'ఈ ప్రమాదం క్షణాల్లో జరిగిపోయింది. విమానం ఉన్నట్టుండి నిలువుగా కిందకు వచ్చింది. 30 సెకన్ల ముందు వరకు కూడా ఈ విమానంలో సమస్య ఉన్నట్లు ఎలాంటి సంకేతాలు రాలేదు' అని తెలిపారు. పొగలు వెలువరిస్తూ విమానం వేగంగా కిందకు వచ్చి కూలిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ప్రమాదంలో ప్రిగోజిన్‌తో సహా మొత్తం 10 మంది దుర్మరణం చెందినట్లు రష్యా ఫెడరల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీ వెల్లడించింది. ఇందులో ఏడుగురు ప్రయాణికులు, ముగ్గురు సిబ్బంది ఉన్నారు. ప్రిగోజిన్‌తో పాటు, వాగ్నార్ గ్రూప్ సెకండ్-ఇన్ కమాండ్ దిమిత్రి ఉత్కిన్ కూడా ఈ ఘటనలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ ప్రైవేట్ జెట్ విమానం మాస్కో నుంచి సెయింట్ పీటర్స్‌బర్గ్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఇప్పటి వరకు 8 మృతదేహాలను గుర్తించారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు రష్యా ప్రకటించింది.

## సెప్టెంబరు మూడవ వారంలో అసెంబ్లీ సమావేశాలు

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాలు సెప్టెంబరు మూడవ వారంలో జరుగున్నాయి, ఆ నెల 18,20 తేదీలో ఈ సమావేశాలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి,అయిదు రోజుల నుంచి 10 రోజుల పాటు ఈ సమావేశాలు జరుగుతాయనేది ప్రాథమిక సమావేశం, ఈ సమావేశాలకు ముందస్తు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.సమావేశాలకు సంబంధించి ఆయా ప్రభుత్వ విభాగాలనుంచి దస్త్రాలు పంపాలని ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

# 'సంక్షేమం'లో అగ్రస్థానం

≫ 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి కారణాంతరాల వలన లబ్ధి అందని 2,62,169 మంది రూ.216.34 కోట్లును సిఎం జగన్ నేరుగా లబ్దిదారుల ఖాతా డిబిటి విధానంలో జమచేసారు.ఆ లబ్దిదారులకు విడుదల చేసిన మొత్తాలకు భారీ చెక్కు నకలును ఆవిష్కరించారు.జగనన్న చేదోడు,వైఎస్సార్ మత్స్యకార భరోసా, జగనన్న విద్యాదీవేన, వసతి దీవెన, అమ్మఒడి, వైఎస్సాఆర్ కాపు నేస్తం సహా పలు పథకాలు ద్వారా లబ్ధిని జమకూర్చారు.జగన్నచేదోడు కింద 43,131 మందికి రూ.42,13,10,000లను, ఇబిసి నేస్తం కింద 8,753 మందికి రూ.13,12,95,0000.నేతన్న నేస్తం ద్వారా 267 మందికి రూ.64.08,00లు మత్స్యకార భరోసా ద్వారా 207 మందికి రూ.20,70,000లు,జగనన్న అమ్మఒడి ద్వారా 14,836 మందికి రూ.2,225,40.000లు,విద్యాదీవెన ద్వారా 32,77లమందికి రూ.26,66,00.000లు వసతి దీవెన ద్వారా 36,898మందికి రూ.32,13,00.000కి.వైఎస్సార్ ఆసరా ద్వారా 16,717 మందికి రూ.36,01,56,051 కింద నేడు డిబిటీ ద్వారా లబ్ధి అందింది,రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం నేడు రూ.216,33,73,051 మందికి ప్రయోజనం లభిస్తోంది.ఈ కార్యక్రమానికి వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా ఆయా జిల్లా కలెక్టర్లు, ఇన్‌చార్జీమంత్రులు, లబ్దిదారులతో సిఎం జగన్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నాని చెప్పారు.అర్హత ఉన్న ఏ ఒక్కరు సంక్షేమ పథకం అందక నష్టపోకూడదన్నారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఏ మంచి పనిచేసినా వక్రీకరిస్తున్నామన్నారు.ప్రతిదీ పాజిటీవ్ తీసుకుందామన్నారు. ఆరోపణల్లో నిజం ఉంటే మనల్ని మనం సరిచేసుకుందామన్నారు. అందులో వాస్తవం లేకపోతే ప్రెస్‌మీట్ పెట్టి గట్టిగా తిట్టండన్నారు.మన తప్పు ఉంటే సరిదిద్దుకుందామన్నారు.అలా చేయకపోతే ప్రజల్లో రాంగ్ మేసేజ్ పోతుందన్నారు. నాలుగేళ్లలో లబ్దిదారుల ఖాతాల్లో రూ.1.647 కోట్లు జమచేసారు.గత ప్రభుత్వంలో ఏ పార్టీఅని అడిగి పథకాలుఇచ్చేవారు.లంచాలు లేకుండా గత ప్రభుత్వం ఏ పథకం ఇవ్వలేదు, సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి సంబంధిత లబ్ది చేకూరుస్తున్నామన్నారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోన్నట్లు తెలిపారు.ఈ క్రమంలో అర్హత ఉండి, సంక్షేమ పథకాలు అందని వారు తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామన్నారు.అలా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతను పరిశీలించి ఏటా రెండుసార్లు లబ్ధిని చేకూర్చుతున్నామని తెలిపారు.ప్రతి ఏటా జూలై, డిసెంబరుల్లో ఆయా పథకాలకు సంబందించి నిధులను వారి ఖాతాల్లో జమచేస్తామన్నారు.కొత్తగా వైఎస్సాఆర్ పెన్షన్ కానుక కింద 2,99,085 మంది లబ్దిదారులను ఎంపిక చేసామన్నారు. వివిధ కారణాల వల్ల పథకాలు అందుకోలేకపోయిన వారికి అవకాశం కల్పించామని పలు పర్యాయాలు ఈ కార్యక్రమంలో సిఎం జగన్ స్పష్టం చేసారు.అర్హత ఉండి కుడా లబ్ది పొందక పోతే మరో దరఖాస్తు చేసుకోవాలన్నారు.పథకాల మంజూరులో కులం,మతం,పార్టీ,వర్గం, రాజకీయాలు చూడటం లేదన్నారు.అర్హత ఒక్కటే ప్రాతిపదికగా తీసుకుంటున్నామన్నారు.ఈ ప్రాతిపదికనే అర్హుల ఇళ్ల తలుపులను సంక్షేమ పథకాలు తడుతున్నాయన్నారు.

ప్రజా సంతృప్తే తమ ఆత్మ విశ్వాసాన్ని మరింత పెంచుతుందన్నారు.గత ప్రభుత్వానికి,తమ ప్రభుత్వానికి పాలనలో తేడాను ప్రజలు గమనించాలన్నారు.ఇవన్ని తాము నవరత్నాల పాలన ఇస్తామన్న మాటకు కట్టుబడి చేస్తున్నామన్నారు. టిడిపి హయంలో ఎన్నికలకు రెండు నెలల ముందు పెన్షన్‌దారులకు రూ.1000 పెంచారన్నారు. వారు ఎన్నికలకు ఆరు నెలల ముందు వరకు టిడిపి హయంలో 39లక్షల మందికి రూ.400కోట్లు ఇచ్చేవారన్నారు.తమ ప్రభుత్వం హయంలో మొత్తం పెన్షన్‌దారుల సంఖ్య 64లక్షల 27వేలకు చేరుకుందన్నారు.ప్రస్తుతం పెన్షన్ మొత్తాన్ని రూ.2750లు ఇస్తున్నామన్నారు.ఈమొత్తాన్ని వచ్చే జనవరి నుంచి రూ.3000లకు పెంచిందన్నారుఇక ప్రతి సంవత్సరం జూన్,డిసెంబరుల్లో అంటే ఏడాదికి రెండు ధపాలు సంక్షేమ పథకాలు అందుకోలేని లబ్దిదారులు ఎవ్వరైనా ఉంటే వారికి మంచి జరుగుతుందన్నారు. డిసెంబరు నుంచి మే వరకు అమలైన సంక్షేమ పథకాల్లో అర్హత ఉండి లబ్దిపొందనివారికి జూన్‌లో,జూన్ నుంచి నవంబరు వరకు అర్హత ఉండి లబ్దిపొందని వారి డిసెంబరు ప్రయోజనాన్ని అందిస్తామన్నారు,.ఇది కుడా దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యంత పారదర్శకంగా సోషల్ ఆడిట్ కోసం గ్రామ,వార్డు సచివాలయాల్లో ఏకంగా జాబితాను ప్రకటిస్తున్నామన్నారు.

ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, పురపాలక,పట్టణాభివృద్ది శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,గ్రామవార్డు సచివాలయాల శాఖ స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్,బీసీ సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతాము,వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణదివ్వేది, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, బీసీ, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి జి.జయలక్ష్మి,హేండ్‌లూమ్స్ టెక్స్‌టైల్స్ ముఖ ్యకార్యదర్శి కె.సునీత, పౌర సంబంధాల కమీషనర్ హెచ్.అరుణ్‌కుమార్,హే ండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్ కమీషనర్ ముదావత్ ఏం నాయక్, సెర్ప్ సీఇవో ఇంతియాజ్. గ్రామ,వార్డు సచివాలయాల శాఖ స్పెషల్ సీఎస్ మొహమ్మద్ దీవాన్ దీవన్, గ్రామ,వార్డు సచివాలచాల శాఖ డైరెక్టర్ జి.లక్ష్మీషా ఇతర అధికారులు పాల్గొన్నారు.



హిమాచల్‌ప్రదేశ్‌లోని కులుజిల్లాలో తీవ్రస్థాయిలో వచ్చిన వరదలకుపలు భవనాలు కూలిపోయిన దృశ్యం

### తెలుగు సినిమాలకు జాతీయ అవార్డు రావడం పట్ల
## గవర్నర్ జస్టిస్ నజీర్, సిఎం జగన్ హర్షం

**విజయవాడ, ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు చిత్రాలు జాతీయ అవార్డులు రావడం పట్ల జస్టిస్ అబ్దుల్ నజీర్, సిఎం జగన్‌లు వేర్వేరు ప్రకటనలో అభినందనలు తెలిపారు.ఈ అద్భుతాలను సాధించిన అల్లు అర్జున్,ఆర్‌ఆర్‌ఆర్ టీమ్‌కు వారు అభినందనలు తెలిపారు.భారతీయ చలన చిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా అవార్డులు తెలుగువారు సాధించడం గర్వంగా ఉందన్నారు. ఉత్తమ నటుని అవార్డు లభించిన అర్జున్‌ను, కొండపోలం గీత రచయిత చంద్రబోస్‌ను,అత్యధిక జనాదరణ పొందిన చలన చిత్రం ఆర్‌ఆర్‌ఆర్ టీమ్‌ను అభినందించారు.ఈ చిత్రం ఉత్తమ గాయకుడు, ఉత్తమ నేపథ్య సంగీతానికి,ఇతర సాంకేతిక అంశాల్లో అవార్డు సాదించడం అద్భుతమన్నారు. ఉత్తమ సంగీత దర్శకుని అవార్డు సాధించిన దేవి ప్రసాద్‌ను అభినందించారు.

## ఆ ఇంటికి వెళ్లేందుకు రాహుల్ గాంధీ నో!

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** అగ్రనేత రాహుల్‌గాంధీ ఎంపి సభ్యత్వాన్ని పునరుద్ధరించిన నేపథ్యంలో గతంలో ఆయన ఖాళీ చేసిన అధికారికి బంగ్లాను అధికారులు తిరిగి ఆయనకే కేటాయించారు. అయితే ఆ ఇంటికి వెళ్లేందుకు రాహుల్ నిరాకరించినట్లు తెలుస్తోంది. తన పాత బంగ్లాకు వెళ్లబోనని చెబుతూ పార్లమెంటరీ హౌసింగ్ కమిటీకి ఆయన లేఖ రాసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పరువునష్టం కేసులో రాహుల్‌కు సూరత్ కోర్టు 2 ఏళ్ల జైలు శిక్ష విధించిన నేపథ్యంలో లోక్‌సభ సచివాలయం ఆయనపై అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. దీంతో నిబంధనల ప్రకారం ఢిల్లీలోని 12 తుగ్లక్ లేన్‌లోని అధికారిక బంగ్లాను ఖాళీ చేయాలని పార్లమెంటరీ హౌసింగ్ కమిటీ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో గత ఏప్రిల్‌లో రాహుల్ ఆ ఇంటిని ఖాళీ చేసి, 10 జన్‌పథ్‌లోని తన తల్లి, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ నివాసానికి మారారు. కాగా ఈ జైలు శిక్షపై సుప్రీంకోర్టు ఇటీవల స్టే విధించడంతో రాహుల్ ఎంపి సభ్యత్వాన్ని లోక్‌సభ సచివాలయం పునరుద్ధరించింది.

ఈ క్రమంలోనే 12 తుగ్లక్ లేన్‌లోని బంగ్లాను తిరిగి ఆయనకే కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. దీనిపై తన సమ్మతి తెలియజేసేందుకు 15 రోజులు గడువు ఇచ్చింది. ఆ గడువు బుధవారంతో ముగిసింది. అయితే పాత బంగ్లాకు వెళ్లేందుకు రాహుల్ ఆసక్తి చూపలేదని పార్టీవర్గాలు తాజాగా వెల్లడించాయి. దీంతో పార్లమెంటరీ హౌసింగ్ కమిటీ ఆయనకు మరో రెండుఆప్షన్లు ఇచ్చిందట. 7 సఫ్దార్ గంజ్‌లేన్, 3 సౌత్ అవెన్యూ బంగ్లాలు ఎంచుకోవచ్చని హౌసింగ్‌కమిటీ సూచించినట్లు సమాచారం.

## పునఃపరిశీలన

≫దశలో జిల్లా కలెక్టర్లుతో తమ పరిధిలోని ప్రతి నియోజకవర్గం నుంచి తొలగించిన ఓట్లలో 100 ఓట్లకు సంబంధించిన పరిశీలన ర్యాండమ్‌గా చేయిస్తున్నామని వివరించారు.ఈ ప్రక్రియ అంతా ఆగస్టు 30వ తేది లోపుగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు.నకిలీ ఓట్లు నమోదు తదితరంశాలపై వచ్చిన ప్రతి ఫిర్యాదును ఎన్నికల కమీషన్ తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. ప్రతి ఫిర్యాదుపైన తగిన విచారణ జరిపిస్తుందన్నారు.ఓటర్లు నమోదు ప్రక్రియపై ఎన్నిపకల కమీషన్ పూర్తి దృష్టి పెడుతుందన్నారు.

## జాతీయ చలనచిత్ర అవార్డుల విజేతలకు శుభాకాంక్షలు: చంద్రబాబు ట్వీట్

**అమరావతి, ఆగస్టు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రప్రభుత్వం ప్రకటించిన జాతీయ చలనచిత్ర అవార్డుల్లో అనేక అవార్డులను సాధించి తెలుగు చలనచిత్ర రంగానికి విశిష్ట గుర్తింపు తెచ్చిన విజేతలందరికీ శుభాభినందనలు అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ట్వీట్ చేశారు. ఉత్తమ నటుడు అవార్డు గెలుచుకున్న అల్లు అర్జున్‌కు శుభాకాంక్షలు అని తెలిపారు. అలాగే వివిధ విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకున్న 'ఆర్‌ఆర్‌ఆర్', 'ఉప్పెన', 'కొండపొలం' చిత్రాల దర్శక, నిర్మాతలకు సాంకేతిక నిపుణులకు, ఉత్తమ విమర్శకుడిగా ఎంపికైన పురుషోత్తమాచార్యులకు అభినందనలు అంటూ బాబు ట్వీట్ చేశారు.

**'తగ్గేదేలే' అని నిరూపించారు: లోకేష్**

69వ జాతీయ చలనచిత్ర అవార్డులకు ఎంపికైన మన తెలుగు నటీనటులు, కళాకారులు, అందరికీ హృదయపూర్వక అభినందనలు అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ ఎంపికై తెలుగు సినీచరిత్రను తిరగరాసి తగ్గేదేలే అని నిరూపించారని అన్నారు. ఆర్‌ఆర్‌ఆర్, పుష్ప, కొండపొలం, ఉప్పెన చిత్రాలకు వివిధ కేటగిరీల్లో అవార్డులు రావటం చాలా సంతోషకరం అని లోకేష్ పేర్కొన్నారు.

# ట్యాంకరును ఢీకొన్న రోల్స్‌రాయిస్ పాంథమ్
### ఇద్దరు మృతి: గురుగ్రామ్‌లో బాధితులకు చికిత్స

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** హర్యానాలోని నూహ్ ప్రాంతంలో జరిగిన ఘోరప్రమాదంలో ఇద్దరు చనిపోయారు. రోల్స్‌రాయిస్ పాంథమ్ లగ్జరీకారు న్యూఢిల్లీ ముంబయి ఎక్స్‌ప్రెస్‌వేపై పెట్రోలు ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఘోరప్రమాదం సంభవించింది. ప్రమాద సమయానికి ముందు రోల్స్ రాయిస్‌కారు గంటకు 230 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నట్లు తేలింది. కారులో ముగ్గురు ప్రయాణిస్తున్నారు. గురుగాంవ్ ఆసుపత్రికి వీరిని తరలించారు. దివ్య, తస్‌బీర్ చండీఘర్‌కు చెందిన వారుకాగా వికాస్ ఢిల్లీప్రాంతానికి చెందినవారు. ఇద్దరు స్పాట్‌లోనే చనిపోయారు. వారిలో డ్రావర్ రామ్‌ప్రీత్; ఆతని సహాయకుడు కుల్దీప్‌లు చనిపోయినట్లుపోలీసులు తెలిపారు. పదికోట్ల విలువైన పాంథమ్‌కారు కేవలం కొంతభాగం మాత్రమే మిగిలి ఉంది. ప్రమాదంసమాచారం తెలుసుకున్న వెంటనే తాము ఆప్రాంతానికి వెళ్లామని, కేవలం ఐదారు నిమిషాల్లోనే అక్కడకు చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు. అప్పటికేన ప్రమాదంజరిగిపోయిందని, టాంకర్ మంటల్లో చిక్కుకున్నదని అన్నారు. అయితే కారులో ఎవ్వరూ లేరని, వారంతా వదిలి వెళ్లిపోయారన్నారు. అంతకుముందు పోలీసులు వివరాలు అందిస్తూ కారులో ఉన్న ఐదుగురిని సులువుగానే తరలించామని, మరోకారులో వారి బంధువులు వస్తుండటంతో వీరిని వెంటనే తరలించారని అన్నారు. మొత్తంఎనిమిది కార్లు ఒక గ్రూప్‌లో ఉన్నాయని, ప్రతికారు కూడా సూపర్‌కార్ వంటిదేనని మొదటికారుకు ముందు ఎస్కార్ట్ వాహనాలుకూడా ఉన్నాయని తేలింది. ప్రమాదం జరిగిన కారునుంచి బాధితులను వెంటనే వెలికితీసి మరోకారులో వారిని తరలించేసినట్లు చెప్పారు. ఈరెండు వాహనాలుకూడా ఢిల్లీనుంచే వస్తున్నాయని, లిమోసిన్ ఢీకొనడంవల్లనే ప్రమాదం జరిగిందని ఎఎస్ఐ అశోక్‌కుమార్ తెలిపారు.

# వైఎస్సార్సీకి151 సీట్లు పైనే

≫చంద్రబాబు విజయంగా ఆ పార్టీ నాయకులు సంబరాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ గత ఎన్నికల్లో వచ్చిన 151 స్థానాలకు మించి ఎమ్మెల్యేలు గెలవబోతున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించిన సమీక్షా సమావేశాలు పూర్తి ఉత్సాహంగా, ఆహ్లాదకరంగా అంతర్గత సమస్యలను పరిష్కరించుకునే దిశగా అనేక సూచనలు, సలహాలు వచ్చాయని తెలిపారు. చంద్రబాబు, లోకేష్‌లు తాము అధికారంలోకి వస్తే తంతాం, పొడుస్తాం, చంపుతాం, పోయిస్తామంటూ అసభ్యకరమైన పదజాలం వాడుతున్నారన్నారు. కాపుల ఆరాధ్యదైవం వంగవీటి రంగా అని, హత్య చేసింది టిడిపి కాదా అని ప్రశ్నించారు. విజయవాడలో యువగళం ముగించుకొని 60 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఏలూరులో షడన్‌గా లోకేష్ ప్రత్యక్షమవ్వడం వికలాచార్య సినిమాను తలపిస్తుందన్నారు. విజన్ 2047 అంటూ కాపీ కోతలు చంద్రబాబు కోస్తున్నాడని, టిడిపి పతనం ఖాయమన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు రావద్దని చంద్రబాబు, లోకేష్‌లు అడ్డం పడుతున్నారని, రాష్ట్ర అభివృద్ధికి వారు వ్యతిరేకమన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్‌లో ఎన్నికల్లో కుప్పంలోనూ టిడిపి ఓడిపోయిందన్నారు. టిడిపి దొంగ ఓట్లపై ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా ఎం.పి. విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలు, మండల చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, నంబూరు శంకరరావు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

25-8-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
నవమి రా.08-07; జ్యేష్ఠ తె.04-23
వర్జ్యం ఉ.10-19 ల 11-53
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు వ్యతిరేకతలు ఉంటాయి. వృథా ఖర్చులు అధికం.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** స్త్రీలకు సమస్యలు. వివాదాలకు దూరంగా వుంటే శ్రేయస్కరం.

**కర్కాటకం:** ధర్మ రక్షణకై పాటు పడతారు. ఉన్నత పదవి లభిస్తుంది.

**సింహం:** సామాన్య ధన లాభం. ప్రశాంతత కరువవుతుంది.

**కన్య:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**తుల:** ధర్మ రక్షణకై పాటుపడతారు. పదోన్నతి లభిస్తుంది. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** వ్యాపారులకు లాభాలుంటాయి. ఇతరులకు సామాన్యంగా ఉంటుంది.

**ధనుస్సు:** బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మకరం:** క్రయ-విక్రయాలు సామాన్యం. అనుకోని సమస్యలు ఎదురవుతాయి.

**కుంభం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. ప్రశాంతత లోపిస్తుంది.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:24/08/23

DAY - SINGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 135432
2nd Prize Rs.7000/- 79203
3rd Prize Rs.3500/-
03521 06518 17618 24349 27100
36732 59242 68426 75227 92131
4th Prize Rs.200/-
0729 0858 2161 3319 4118 5443 7669
9314 9465 9865
5th Prize Rs.100/-
2496 2547 2615 4578 4757 5138 7953
8219 8271 8833
6th Prize Rs.50/-
0083 1763 2732 3961 5614 7698 9415
0269 1771 3278 4094 5747 7797 9479
0309 1782 3344 4247 5906 7890 9664
0487 1875 3378 4335 5945 7922 9723
0495 1923 3417 4452 5961 8409 9785
0704 1967 3420 4537 6214 8451 9794
0723 1979 3450 4658 6256 8468 9866
0871 1989 3564 4835 6498 8523 9887
1050 2079 3590 4874 7257 8635 9965
1102 2119 3643 4906 7324 8662 9996
1222 2189 3667 5105 7360 8820
1349 2243 3689 5449 7490 8832
1496 2328 3772 5490 7506 8855
1659 2427 3799 5604 7570 9143
1675 2731 3802 5613 7628 9309

DAY - KUIL SERIES Dr No:201
1st Prize Rs.100000/- 648127
2nd Prize Rs.7000/- 07099
3rd Prize Rs.3500/-
34165 45225 52753 65598 72486
77472 78585 88257 90735 99593
4th Prize Rs.200/-
1374 2158 2879 4595 5430 6936 7603
7898 8250 9893
5th Prize Rs.100/-
0615 1107 1270 4627 4882 5887 6760
7524 9501 9837
6th Prize Rs.50/-
0018 1306 2529 4468 6521 7649 8831
0038 1378 2546 4500 6586 7655 8838
0050 1425 2742 4649 6601 7827 9061
0376 1567 2779 4972 6609 7865 9069
0386 1789 2806 5118 6697 7871 9262
0581 1913 2824 5260 6720 7905 9686
0645 1935 2836 5404 6861 8027 9755
0802 1976 3211 5478 6870 8054 9758
0954 2085 3355 5480 7009 8123 9760
0982 2129 3358 5869 7158 8147 9892
1035 2208 3566 5925 7167 8149
1069 2258 3770 5949 7208 8302
1075 2350 3899 5953 7263 8314
1149 2385 3907 6046 7337 8428
1167 2491 4021 6226 7508 8547

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:24/08/23

DAY - ROSA SERIES Dr No:201
1st Prize Rs.100000/- 876784
2nd Prize Rs.7000/- 01980
3rd Prize Rs.3500/-
00378 01894 04844 42757 54052
70399 71714 87356 95671 96997
4th Prize Rs.200/-
1617 3393 4269 6108 6442 6560 6923
8634 9318 9734
5th Prize Rs.100/-
0417 1257 2840 6152 6780 7800 7891
8269 8314 8669
6th Prize Rs.50/-
0317 1794 3155 4166 5493 7335 8685
0382 1884 3208 4178 5756 7403 8753
0520 1889 3219 4253 5788 7413 8794
0600 2088 3313 4322 5918 7491 9247
0748 2183 3336 4370 6278 7716 9273
0787 2324 3467 4402 6626 7756 9426
0849 2665 3479 4455 6748 7795 9434
0925 2736 3522 4495 6879 7841 9435
1035 2771 3650 4516 6930 7879 9650
1037 2810 3945 4568 6949 8010 9801
1175 2816 3987 4808 6961 8189
1352 2830 4012 4971 6968 8242
1439 2955 4033 5020 7051 8349
1496 3065 4084 5151 7124 8500
1676 3154 4116 5176 7153 8658

DAY - DEAR SERIES Dr No:201
1st Prize Rs.100000/- 493659
2nd Prize Rs.7000/- 72471
3rd Prize Rs.3500/-
01611 13063 17645 19505 28564
47814 59697 64713 75566 80916
4th Prize Rs.200/-
0238 1548 1965 2010 5074 5503 7001
8872 8951 9156
5th Prize Rs.100/-
1131 3344 5013 5650 5745 6178 6255
7901 8344 9843
6th Prize Rs.50/-
0012 0910 2817 4543 5789 7139 8877
0029 1080 2887 4567 5797 7218 9027
0053 1390 2903 4927 5878 7239 9344
0063 1407 2941 5055 5926 7303 9363
0078 1423 3031 5184 5984 7322 9536
0145 1468 3069 5286 6281 7651 9614
0384 1534 3252 5376 6363 8147 9618
0396 1721 3498 5405 6648 8333 9670
0401 1816 3588 5426 6650 8360 9750
0463 2083 3983 5440 6674 8547 9978
0585 2184 4011 5455 6716 8594
0634 2342 4114 5526 6764 8599
0704 2567 4214 5531 6849 8674
0775 2674 4317 5747 6977 8798
0850 2734 4398 5750 7108 8839

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:24/08/23

DAY - THANGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 323245
2nd Prize Rs.7000/- 53898
3rd Prize Rs.3500/-
06820 11959 15375 22264 30433
37189 50102 58362 70632 71006
4th Prize Rs.200/-
0600 0823 1611 2195 4254 4736 4770
7583 8669 9739
5th Prize Rs.100/-
1756 3443 4400 5700 6814 6946 8571
8584 9111 9554
6th Prize Rs.50/-
0319 1494 3344 4739 6215 7944 8942
0352 1572 3380 4801 6453 8009 8961
0357 1695 3391 4846 6568 8086 9159
0402 1722 3561 4854 6573 8105 9167
0434 1890 3622 4883 6660 8484 9203
0536 2193 3823 5522 6977 8575 9236
0666 2333 3948 5795 7135 8602 9271
0684 2439 4075 5816 7263 8643 9309
0713 2518 4076 5997 7443 8655 9335
0746 2775 4153 6059 7517 8699 9418
1007 2779 4320 6097 7526 8708
1183 2902 4564 6112 7534 8790
1402 2983 4582 6147 7609 8799
1412 3070 4599 6168 7787 8848
1428 3165 4685 6184 7886 8936

DAY - VAIRAM SERIES Dr No:60
1st Prize Rs.50000/- 984468
2nd Prize Rs.7000/- 36226
3rd Prize Rs.3500/-
04502 12446 14289 15372 45033
52448 60426 64860 70076 76272
4th Prize Rs.200/-
1596 1802 2033 4027 5291 6057 6573
7999 8457 8499
5th Prize Rs.100/-
0488 0663 1226 2818 3443 4938 6493
7630 8506 9128
6th Prize Rs.50/-
0085 2066 3329 4484 6181 7482 8706
0101 2237 3389 4591 6301 7745 8727
0225 2467 3482 4700 6308 7862 8779
0463 2570 3510 4847 6376 7967 9023
0486 2586 3548 4965 6452 7977 9349
0518 2678 3641 5013 6541 8240 9386
0672 2710 3870 5177 6626 8296 9448
0772 2800 3944 5189 6688 8299 9778
0782 2881 4105 5213 6759 8312 9805
1411 2909 4239 5273 6935 8316 9972
1579 3027 4286 5292 7081 8426
1602 3079 4348 5373 7110 8427
1642 3103 4414 5425 7136 8533
1700 3141 4421 5606 7294 8684
1956 3305 4461 6149 7368 8700

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:24/08/23

DAY - NALLANERAM SERIES Dr No:201
1st Prize Rs.50000/- 275257
2nd Prize Rs.7000/- 23811
3rd Prize Rs.3500/-
01696 07262 18583 20128 33021
36371 56735 56972 74795 94736
4th Prize Rs.200/-
0511 0589 0652 3581 5212 6591 7166
7240 7436 7638
5th Prize Rs.100/-
0297 1098 2643 2866 3130 4256 5857
7243 8724 9322
6th Prize Rs.50/-
0110 1174 2753 3640 5552 7611 9521
0190 1227 2798 3949 5565 7725 9527
0212 1284 2821 3952 5789 7791 9597
0351 1348 2833 4024 6019 7921 9631
0519 1397 2869 4126 6101 8024 9639
0555 1410 2876 4208 6206 8247 9756
0572 1469 2924 4523 6341 8393 9815
0790 1580 3010 4544 6439 8509 9860
0811 1638 3015 4667 6451 8542 9874
0987 1895 3265 4770 6501 8593 9982
0995 2185 3436 4868 6723 8802
1090 2226 3451 5108 6748 9044
1094 2326 3510 5479 7041 9196
1143 2487 3522 5517 7349 9301
1172 2580 3533 5549 7390 9354

DAY - MANI SERIES Dr No:60
1st Prize Rs.50000/- 816731
2nd Prize Rs.7000/- 98839
3rd Prize Rs.3500/-
03253 06631 07681 17618 20624
30729 38908 51050 96935 97449
4th Prize Rs.200/-
0224 0625 1714 2359 3278 4026 5847
6332 6556 9256
5th Prize Rs.100/-
0319 0571 0738 1519 1709 3325 3789
5576 7024 8265
6th Prize Rs.50/-
0013 1257 3452 4361 5726 7542 8888
0129 1312 3455 4434 5750 7577 9186
0218 1369 3505 4455 6101 7603 9388
0390 1735 3632 4475 6283 7694 9443
0412 1845 3662 4490 6397 7782 9537
0474 2046 3712 4615 6439 7793 9662
0574 2131 3745 4688 6588 7916 9676
0576 2207 3910 4808 6598 7982 9790
0749 2261 4219 4820 6681 7999 9838
0840 2305 4220 4956 6751 8079 9854
0932 2634 4260 5059 6763 8150
0967 2690 4265 5102 7034 8255
1151 2950 4324 5405 7209 8371
1159 3212 4330 5635 7281 8517
1171 3373 4349 5689 7396 8785

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:24/08/23

DAY - KUMARAN SERIES Dr No:201
1st Prize Rs.50000/- 627167
2nd Prize Rs.7000/- 52748
3rd Prize Rs.3500/-
03315 06898 12049 13751 33251
38990 39694 42587 80033 90644
4th Prize Rs.200/-
1893 2955 3482 4664 5372 6976 7394
8290 8880 9051
5th Prize Rs.100/-
0289 1675 3204 4473 4933 6391 8968
9001 9596 9853
6th Prize Rs.50/-
0118 1698 3375 5073 6326 7502 8964
0139 1741 3621 5177 6398 7551 9074
0224 1806 3649 5213 6446 7555 9279
0341 2138 3867 5247 6526 7557 9663
0438 2295 3896 5262 6590 7572 9669
0477 2378 4170 5393 6627 7618 9706
0547 2517 4189 5457 6738 8028 9712
0569 2740 4298 5565 6988 8105 9835
0891 2818 4373 5883 7045 8171 9871
0944 2878 4505 6000 7125 8363 9887
1335 2905 4655 6033 7202 8420
1445 2928 4671 6034 7206 8717
1508 3106 4757 6083 7321 8724
1575 3155 4871 6204 7400 8800
1598 3361 4963 6286 7437 8942

DAY - VISHNU SERIES Dr No:201
1st Prize Rs.50000/- 134440
2nd Prize Rs.7000/- 48506
3rd Prize Rs.3500/-
07664 09734 10889 20348 22689
35568 42311 57341 71494 96454
4th Prize Rs.200/-
1134 3657 5601 6228 7151 7297 7523
7731 7826 8175
5th Prize Rs.100/-
0246 1128 1181 4152 5260 5732 8529
8899 9224 9840
6th Prize Rs.50/-
0103 1722 3017 4945 6369 7391 9144
0172 1756 3084 5075 6396 7412 9245
0515 1799 3257 5160 6467 7537 9301
0560 1951 3279 5232 6481 7762 9550
0732 2102 3318 5520 6562 8178 9575
0970 2198 3633 5654 6582 8296 9626
0979 2222 3714 5662 6660 8377 9716
1098 2224 3807 5680 6781 8436 9851
1123 2256 3941 5780 6893 8449 9863
1312 2257 4046 5986 7023 8789 9895
1328 2454 4104 6286 7072 8900
1449 2467 4265 6308 7183 8980
1450 2523 4361 6333 7184 8999
1653 2634 4458 6344 7299 9000
1708 2825 4692 6361 7364 9084

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:24/08/23

SWARNALAXMI SERIES Dr No:201
1st Prize Rs.50000/- 241531
2nd Prize Rs.7000/- 52904
3rd Prize Rs.3500/-
17602 17946 28348 39447 41227
52194 63700 74809 85936 96414
4th Prize Rs.200/-
1673 2844 2980 3293 4954 5548 6781
8127 9907 9957
5th Prize Rs.100/-
0146 0514 2168 3307 3813 4656 5935
7725 8007 9273
6th Prize Rs.50/-
0015 1763 3215 4932 6772 8535 9430
0190 1765 3489 4993 6793 8678 9510
0433 1977 3820 5165 7077 8691 9513
0477 2033 3928 5314 7080 8725 9526
0649 2127 3988 5335 7183 8730 9580
1082 2146 4145 5674 7239 8774 9591
1145 2203 4317 6252 7324 8899 9781
1151 2301 4337 6275 7462 8917 9880
1187 2315 4390 6310 7525 9096 9890
1317 2442 4448 6507 7595 9190 9919
1434 2699 4557 6544 7786 9206
1487 2736 4574 6553 7814 9210
1498 2905 4660 6619 8248 9222
1533 3013 4697 6643 8336 9277
1727 3027 4748 6696 8514 9287

DAY - LION SERIES Dr No:60
1st Prize Rs.50000/- 527318
2nd Prize Rs.7000/- 62431
3rd Prize Rs.3500/-
16244 27736 38554 49454 49779
51628 62955 73373 84376 95244
4th Prize Rs.200/-
1730 2482 3532 3668 4135 5938 6008
6169 6409 9479
5th Prize Rs.100/-
0661 4089 4512 4605 5269 5709 6440
7084 7343 9674
6th Prize Rs.50/-
0050 0917 2414 3881 6095 7813 8998
0167 1022 2467 4105 6137 7831 9135
0302 1056 2478 4391 6272 8136 9200
0393 1343 2641 4459 6540 8163 9270
0481 1364 3040 4656 6550 8172 9271
0483 1402 3197 4685 6585 8436 9303
0540 1420 3334 4872 6948 8489 9516
0579 1503 3377 4907 6960 8500 9544
0598 1653 3393 5078 7211 8502 9610
0608 1795 3522 5257 7226 8519 9976
0639 1824 3551 5301 7257 8573
0746 1844 3554 5331 7373 8779
0759 2075 3578 5747 7549 8810
0872 2099 3728 5755 7599 8901
0896 2288 3782 5841 7703 8988

సాహితీ
గత వారంలోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
25-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 206, పేజీలు : 12 వెల : 6.50

## బ్రిక్స్ కూటమిలోకి మరో ఆరు దేశాలు
9లో

## 46 ఆసియా దేశాల్లో పెరిగిన పేదరికం




## జాతీయ ఉత్తమ నటుడు అర్జున్

తెరలో

### 6 జాతీయ అవార్డులతో ఆర్ఆర్ఆర్ టాప్
### మొత్తం 10 'బెస్ట్ అవార్డు'లందుకున్న టాలీవుడ్
### 'పుష్ప'కు 2, ఉప్పెన, కొండపొలంకు ఒక్కొక్క అవార్డులు



జాతీయ ఉత్తమ నటి- అలియాభట్, కృతిసనన్
ఉత్తమ జాతీయ సమగ్రతా చిత్రం: కాశ్మీర్ ఫైల్స్
ఉత్తమ నేపథ్య గాయకుడు: కాలభైరవ
**యాక్షన్ డైరెక్టర్: సాల్మన్.. కొరియోగ్రాఫర్: ప్రేమ్‌రక్షిత్**
**బ్యాగ్రౌండ్ మ్యూజిక్: కీరవాణి.. స్పెషల్ ఎఫెక్ట్: శ్రీనివాస మోహన్**
**బెస్ట్ పాపులర్ ఫిల్మ్: ఆర్ఆర్ఆర్.. ఉత్తమ తెలుగు చిత్రం: ఉప్పెన**
**ఉత్తమ గీత రచయిత: చంద్రబోస్ (కొండపొలం)**
**ఉత్తమ సంగీత దర్శకుడు: దేవిశ్రీప్రసాద్ (పుష్ప)**


గురువారం మీడియాతో ఎంపి విజయసాయి

## వైఎస్సార్సీకి 151 సీట్లు పైనే
### -ఎంపి విజయసాయి అంచనా

**నరసరావుపేట (పల్నాడుజిల్లా), ఆగస్టు 24 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 151కి పైగా అసెంబ్లీ స్థానాలను వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ 2024 ఎన్నికల్లో సాధించడం ఖాయమని జాతీయ మీడియా సంస్థలు టైమ్స్‌నౌ, ఇండియా టుడే సర్వేలలో 25 ఎం.పి.స్థానాలలో 24 వైఎస్సా ర్‌కి లభిస్తాయని స్పష్టమైందని రీజనల్ కోఆర్డి నేటర్, ఎం.పి.విజయసాయిరెడ్డి అన్నారు. గురు వారం పట్టణంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి పతనాన్ని జీర్ణించు కోలేకపోతున్న బిజెపిలో ఉన్న ఆ పార్టీ నాయ కులు తమ ఇష్టానుసారంగా ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారన్నారు. చంద్రబాబుకు వయస్సు రీత్యా మతిమరుపు పెరిగిందని, ఆయ నకు పిచ్చి సైతం ముదిరిందన్నారు. హత్య రాజకీయాలకు ఆ పార్టీ పెట్టింది పేర న్నారు. చంద్రయాన్ విజయాన్ని ≫2

# 'సంక్షేమం'లో అగ్రస్థానం


గురువారం లబ్దిదారులకు నిధులను విడుదల చేస్తున్న సిఎం జగన్

### పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం
### లబ్ధిపొందని 2.62 లక్షల మందికి రూ. 216.34 కోట్లు మంజూరు
### అన్ని వర్గాలకు సమానంగా లబ్ధి: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అర్హతఉన్న ఏఒక్క లబ్దిదా రుడు తనకు సంక్షేమం అందలేదన్న మాట రాకూడదని సిఎం జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.ప్రతి పేద కుటుంబం చిరునవ్వులతో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రతి పేదకుటుంబానికి కచ్చితంగా సొంతిల్లు, జీవించడానికి ఎటు వంటి ఇబ్బంది లేని పరిస్థితి కల్పించాలన్నదే తమ దృక్పథం అన్నారు. అధికార మంటే ఆజమాయిషీ కాదు, ప్రజలు పట్ల మమకారం చూపడం అన్నారు. గతంలో ఉన్నవికాక కొత్తగా పెన్షన్, బియ్యం కార్డులు, ఆరోగ్యకార్డులు అందజేస్తు న్నామన్నారు. ఆ దిశలోనూ సంక్షేమ పథకాల అమలును ప్రభుత్వం చిత్తశుద్దితో నిర్వహిస్తోందని అన్నారు.అయినప్పటికి పథకాల అమలుపై విమర్శలు వస్తే సీరియస్‌గా తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశాలను జారీ చేసారు.
ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో ఆరోపణలను పాజిటీవ్‌గా తీసుకుంటేనే మరింత సమర్ధవంతంగా వాటిని అమలు చేయగలమన్నారు.మనపై వచ్చే ఆరో పణల ఏమాత్రం నిజంఉన్న సరి చేసుకునేదిశలో మనం అడుగులు వేయాల న్నారు. వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారికి సిఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయం నుంచి గురువారం కంప్యూటర్ బటన్ నొక్కి లబ్దిదారులకు డబ్బు జమ చేసారు.డిసెంబరు 2022 నుంచి జూలై ≫2

# తొలగించిన ఓట్లపై పునఃపరిశీలన

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా


ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ.ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తొలిగించిన అన్ని ఓట్లపైన దృష్టి పెట్టామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలి పారు. తొలిగించిన అన్ని ఓట్లపైన పునఃపరిశీలన జరుగుతుందన్నారు.2022 జనవరి 6వ తేది నుంచి ఇప్పటి వరకు తొలిగించిన ప్రతి ఓటును క్షేత్రస్థాయికి వెళ్ళి పరిశీలిస్తామన్నారు.వాటి పత్రాలు, డాక్యుమెంట్లుతో క్రాస్ వెరిఫికేషన్ చేయాలని బూత్ స్థాయి అధికారులకు (బీఎల్‌వో) ఆదేశాలిచ్చినట్లు తెలిపారు.మీడియాకు విడుదల చేసిన సమాచార పత్రంలో ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ప్రతి నియోజకవర్గం నుంచి తొలిగించిన ఓట్లలో కనీసం 1000 ఓట్లుకు సంబంధించి ర్యాండమ్‌గా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులతో(ఈఆర్‌వో) పునః పరిశీలన చేయిస్తున్నామని తెలిపారు.
ప్రతి నియోజకవర్గం నుంచి తొలిగించిన ఓట్లలో 500 ఓట్లుకు సంబంధించి ర్యాండమ్ పరిశీలన జరిపేందుకు ఆయా జిల్లాల సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించామన్నారు. ఆ తరువాత ≫2



### అక్టోబరు2నుంచి రెండో విడత
## భారత్ జోడోయాత్ర
9లో
### గుజరాత్‌నుంచి ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో పర్యటన

# ఆరోగ్యశ్రీ సేవలు మరింత విస్తృతం

### వచ్చే నెల నుంచి విజయనగరం, మచిలీపట్టణం, రాజమహేంద్రవరం, ఏలూరు, నంద్యాలలోని మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలు
### వచ్చే యేడాది నుంచి పులివెందుల,పాడేరు,ఆదోని, మార్కాపురం, మదనపల్లెల్లో వైద్యకళాశాలలు ప్రారంభం: సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు24, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు విస్తృతం కావాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఆరోగ్యశ్రీ సేవలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు.ఇందు కోసం రాష్ట్రమంతటా క్షేత్ర స్థాయి నుంచి ముమ్మరంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. సెప్టెంబరు 15 నుంచి ఈ కార్యక్రమం నిర్వహించేం దుకు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసుకో వాలన్నారు. గురువారం తన వ్యక్తిగత కార్యాల యంలో సిఎం జగన్ వైద్య,ఆరోగ్యశాఖ,నూతనంగా ప్రారంభం కానున్న వైద్య కళాశాలలపై ఉన్నతాధి కారులతో సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలో క్యాన్సర్‌కు అపరిమిత సేవలు,బోన్ మ్యారో వంటి శస్త్ర చికిత్సలు అందుబాటులోకి తీసుకుని వచ్చామ న్నారు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు పూర్తి అభయం ఇచ్చే నెట్‌వర్కు ఆస్పత్రిల్లో వారికి అవసరమైన అన్ని సేవలు అందే విధంగా ఏర్పాటు చేసామ న్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో అర్హులైన ప్రతి కుటుం బానికి ఆరోగ్యశ్రీకార్డులను క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నామని సిఎం జగన్ తెలిపారు,అందులో ఆ వ్యక్తికి సంబంధించిన అన్నిరిపోర్టులు ఉంటాయ న్నారు.కాబట్టి ఆస్పత్రులు వారి రిపోర్టులను ప్రత్యేకంగా తీసుకోవాల్సిన పనిలేదన్నారు. రాష్ట్రంలో 1.42కోట్లు కుటుంబాలకు ఈ కార్డులు ఇస్తున్నామన్నారు. జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు,దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన పథకంగా వైఎస్సాఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున్న రోగికి,వైద్యులు సూచించినంత కాలం రోజుకు రూ.225చొప్పున, నెలకు అయిదు వేలు గరిష్టంగా ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారు. తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేలు ఆర్థిక చేయూతను అందిస్తు న్నట్లు తెలిపారు.కుష్టురోగులకు నెలకు రూ.మూడు వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. బోదకాలు, పక్షవాతం, గుండె ఆపరేషన్, కిడ్ని మార్పిడి, తలసేమియా,డయాలసిస్ రోగులు, హీమోఫీలియా బాధితులకు నెలకు రూ.అయిదు వేలనుంచి రూ.10వేలు ఫించను వాలంటీర్ల ద్వారా పంపిస్తున్నామన్నామని తెలిపారు. ప్రభుత్వ రంగంలోని మెడికల్ కాలేజీలు, ఆస్పత్రుల నిర్వ హణ అత్యంత సమర్ధవంతంగా ఉండాల న్నారు. నిర్వహణకు నిధుల సమస్య రాకుండా చూసుకు నేందుకు ఒక విధానం తీసుకుని రావాలన్నారు. ఈ ఏడాది విజయనగరం, మచిలీపట్టణం, రాజమండ్రి, ఏలూరు,నంద్యాలల్లోని అయిదు మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలు జరుగనున్నాయన్నారు.
వచ్చే ఏడాది మరో అయిదు కాలేజీల్లో ప్రవేశాలకు సిద్ధమవుతున్నామన్నారు.పులివెందుల,పాడేరు,ఆదో ని, మార్కాపురం, మదనపల్లెల్లో వచ్చేఏడాది నుంచి ప్రవేశాలకు సిద్ధమవుతున్నాయని అధికారులు సమా వేశంలో సిఎం జగన్‌కు తెలిపారు.ఆ పనులు వేగ వంతంగా చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జిఎంపి,డబ్ల్యూహెచ్ఓ ప్రమా ణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పు లను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టు కున్నామని, అందుకే విద్య,వైద్య సహా కీలక రంగా లను సీరియస్‌గా తీసుకుంటున్నారన్నారు.


గురువారం మల్లవల్లి రచ్చబండలో మాట్లాడుతున్న లోకేష్

### మూతపడిన పరిశ్రమలు
## మేం రాగానే తెరిపిస్తాం
### 'యువగళం' పాదయాత్రలో లోకేష్
### కృష్ణా జిల్లాలో ముగిసిన పర్యటన

**గన్నవరం(కృష్ణా), ఆగస్టు 24, ప్రభాతవార్త :** వై.కాంగ్రెస్ వేధింపుల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా మూతపడిన పరిశ్రమలు అన్నింటినీ తెరిపించి నిరుద్యోగయువతీ యువకులకు ఉద్యోగ వసతి కల్పిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ హామీఇచ్చారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల పరిశ్ర మలు తీసుకువచ్చామని, వై.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సైకో జగన్ పరిశ్రమల యాజమాన్యాలను లంచాలకోసం వేధింపులకు గురిచేయటంతో రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలు మూతపడ్డాయని లోకేష్ ఆరోపిం చారు. వాటిని తెరిపించి 70వేల మందికి ఉద్యోగాలు ఇప్పిస్తామని పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర 193వరోజు కృష్ణాజిల్లా బాపులపాడు మండలం అంపాపురంలో ప్రారంభమై కోడూరుపాడు, వీరవల్లి, రంగన్నగూడెం, సింగన్నగూడెం మీదుగా మల్లవల్లి చేరుకుంది. ఈసందర్భంగా రంగన్నగూడెం గ్రామంలోని పోలవరం కాలువ వద్ద సెల్ఫీ తీసుకున్న లోకేష్ పట్టిసీమ దండగ అన్న జగన్ ఇప్పుడు పట్టిసీమ నీటినే వాడుతున్నాడని, ఈనాలుగేళ్ళ పాలనలో సాగునీటిరంగాన్ని నిర్వీర్యం చేసారంటూ మండిపడ్డారు. అనంతరం మల్లవల్లి గ్రామంలో రచ్చబండ నిర్వహించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మల్లవల్లి పారిశ్రామికవాడలో పరిశ్రమలు మూతపడటంతో ఉపాధి కోల్పోయామని, ఇళ్ళస్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, గ్రామంలో సిసిరోడ్లు, డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు లోకేష్‌కు సమస్యలను విన్నవించారు. వీటిపై సానుకూలంగా స్పందించిన లోకేష్ సమస్యలు పరిష్కరించాలని ఓట్లు వేసి ఎన్నుకున్న ఎమ్మెల్యేని చొక్కాపట్టుకుని ప్రశ్నించాలని సూచించారు. తాము అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఈసమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### అంగళ్లు అల్లర్లపై చంద్రబాబుకు
## బెయిల్ ఇవ్వకండి
### హైకోర్టు అడ్వకేట్ జనరల్ సుధాకర్‌రెడ్డి

**మదనపల్లె, ఆగస్టు 24 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా కురబలకోట మండలంలో ఈనెల 4న అంగళ్ళులో చోటు చేసుకొన్న అల్లర్లు, పుంగనూరు విధ్వంస ఘటనలకు కారకులైన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పాటు ఈ రెండు ఘటనలకు సంబంధించి కేసుల్లో ఉన్నవారికి బెయిల్ ఇవ్వదంటూ హైకోర్టు అడిషనల్ అడ్వకేట్ జనరల్ పి.సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం మదనపల్లె రెండవ అదనపు జిల్లా జడ్జి కోర్టు నందు బెయిల్ రద్దుకు ఆయన వాదనలు వినిపించారు. అనంతరం సాయంత్రం మదనపల్లె డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో పర్యటించినపుడు యుద్ధభేరి పేరుతో యాత్ర చేశారన్నారు. ఈ యాత్ర పూర్తిగా డిజిపి ఇచ్చిన అనుమతులను ఉల్లంఘించారన్నారు. విధ్వంశాన్ని సృష్టించాలన్న నెపంతోనే యాత్ర కొనసాగిందన్నారు. అంగళ్ళులో ప్రతిపక్షనేత యాత్రసాగించే మునుపు ముదివేడు రిజర్వాయర్‌కు సంబం ధించి అక్కడి రైతులు నల్లబ్యాడ్జిలు వేసుకొని ఎన్‌జిటి స్టే ఎత్తివేయాలని శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే వారిని చంపండి, కొట్టండి అంటూ ఆయన ప్రోత్సహించడం వల్లే వారిపై టిడిపి నాయకులు, కార్యకర్తలు దాడులు చేశారన్నారు. ఇదే ఆక్రోశంతో 30కిలోమీటర్ల వరకు యాత్ర జరిపి 5వేల మందితో పుంగనూరులోకి ప్రవేశించేందుకు యత్నించడంతో అక్కడ పోలీసులు అడ్డుకోవడంతో అక్కడే ఏర్పాటు చేసిన బారికేడ్లు, పోలీస్ వ్యానులను ధ్వంసం చేసి 47మంది పోలీసులను తీవ్రంగా గాయపరిచారన్నారు. ముందస్తుగా విధ్వంసం వ్యూహరచనతోనే ఆ నియోజకవర్గ నాయకులు చల్లా రామచంద్రారెడ్డి అలియాస్ చల్లాబాబు పోలీసులపై మారుణాయుదాలతో దాడులు చేయించారన్నారు. పోలీసులను రెచ్చగొట్టి గాయాలకు గురిచేస్తే వారు కాల్పులు జరిపితే చనిపోయిన వారి శవాలతో రాష్ట్రమంతా శవయాత్ర చేసి ప్రజల మన్ననలను పొందేందుకు చంద్రబాబు కుట్ర పన్నారన్నారు.

## హిమాచల్‌లో వరద బీభత్సం
### కుప్పకూలిన భవనాలు, పలువురు మృతి



**డెహ్రాడూన్, ఆగస్టు 24:** కొండచరియలు మరోసారి హిమాచల్ ప్రదేశ్‌ను వణికించాయి. గురువారం కులు జిల్లాలో భారీగా కొండచరియలు విరిగి పడడంతో పలు ఎత్తైన భవనాలు, ఇళ్లు కూలిపోయాయి. శిథిలాల కింద పలువురు చిక్కుకొని ఉంటారని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని కాపాడేందుకు జాతీయ విపత్తు నిర్వహణ దళం రంగంలో దిగింది.
స్థానిక సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపడుతోంది. అలాగే భారత వాతావరణ శాఖ హిమాచల్‌కు రెడ్ అలర్ట్ జారీచేసింది. గురువారం నుంచి రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఇదిలా ఉండగా, గురువారం కొండచరియల కారణంగా భారీస్థాయిలో వాణిజ్య సముదాయాలు ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాదాన్ని ముందే గుర్తించిన స్థానిక యంత్రాంగం అక్కడి నుంచి ప్రజలను తరలించింది' అని వెల్లడించారు. గత కొద్ది కాలంగా హిమాచల్ ప్రదేశ్ ప్రకృతి విపత్తులతో అల్లాడిపోతోంది. భారీ వర్షాల కారణంగా కులు-మండీని ప్రాంతాలను కలిపే రహదారి దెబ్బతినడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రుతుపవనాలు ఆ రాష్ట్రంలోకి ప్రవేశించిన నాటి నుంచి భారీ వర్షాలకు చాలాచోట్ల మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయి. ఇప్పటి వరకు రూ.8,014 కోట్ల మేర నష్టం వాటిల్లిందని అంచనా. 300 మందికిపైగా మరణించినట్లు గణాంకాలను బట్టి తెలుస్తోంది.

## గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్టు

**తిరుపతి క్రైం, ఆగస్టు 24, ప్రభాతవార్త :** నలుగురు గంజాయి స్మగ్లింగ్ ముఠా సభ్యులు అరెస్టు చేసి ఒడిశాలో గంజాయిని కొనుగోలు చేసి ముంబైకి తరలిస్తుండగా పట్టుకుని, సుమారు 486000 రూపాయిలు విలువ గల 54 కేజీల గంజాయి, 27 ప్యాకెట్లు, 3సెల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ గురువారం ఉదయం 9 గంటలకు తిరుపతి జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో నోడల్ అధికారి ఎ. రాజేంద్రకి వచ్చిన ఖచ్చితమైన ముందస్తు సమాచారం మేరకు ఆయన పర్యవేక్షణలో, తిరుపతి రూరల్ ఎస్ఈబి ఇన్స్పెక్టర్ ఫణీంద్ర, ఎస్ఐ భాస్కర్, తిరుపతి రూరల్ సెబ్ స్టేషన్ సిబ్బంది రేణిగుంట రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫామ్ నెంబర్ 1కు పడమటి దిక్కున తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా కదలికలు ఉన్న లేపాక్షి బాబా ఫక్రుద్దీన్, అలిమిశెట్టి రాధిక, ఎస్. షారిభా, లేపాక్షి మహమ్మద్ ఆరిఫ్ అనే నలుగురుని గుర్తించి వారిని శోదా చేసి వస్తువులను సీజ్ చేసుకున్నట్లు తెలిపారు.
పై కేసులో గమనించింది ప్రధానంగా గంజాయి సరఫరా ఒడిశా రాష్ట్రం నుండి ప్రారంభమై మన రాష్ట్రం మీదుగా ఇతర రాష్ట్రాలకు రవాణా అవుతున్నట్లు విచారణలో తెలిసిందన్నారు. ఈ కేసును చేధించడంలో ప్రతిభ కనబరిచిన తిరుపతి రూరల్ సెబ్ ఇన్స్పెక్టర్ కెవిఎస్ ఫణీంద్ర, ఎస్ఐ భాస్కర్, తిరుపతి రూరల్ సెబ్ స్టేషన్ సిబ్బంది రవి, చిరంజీవి, అశోక్ కుమార్, మహేష్, సురేష్, రాధ, దీప వారిని జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి అభినందించి, రివార్డులను ప్రకటించారు.

వార్త

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.

-లాస్కీ

# నిరాశానిస్పృహల్లో యువజనం!

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి వంటపట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉంది యువత విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. దేశం లో కోట్లాది మంది యువతీయువకులు నిరాశా నిస్పృహల తో నీరసించిపోతున్నారనేది పెద్దలకు తెలియంది కాదు. వారిలో నూతనోత్సహాన్ని నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి కూడా పెద్దలకు క్షుణ్ణంగా తెలుసు. కానీ ఆవైపు త్రికరణశుద్ధిగా అడుగులు వేయడం లేదు. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికల గూర్చే ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్ గురించి మథనపడతారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించినవేగంతో శాస్త్ర,సాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు, ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాలంపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తి పాత్ర అత్యంత కీలకమైందని నేతలు ఒకపక్క వక్కాణిస్తూనే ఉన్నారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేయాల్సిన పవిత్ర బాధ్యత యువజన భుజస్కంధాలపై ఉంది. కాగితాలపై కలాల విన్యాసాలతో సిద్ధించేవికావని, పల్లెపల్లెల్లో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా, సామాజికంగా, సంస్కృతికంగా యువజనులందరూ కృషిచేస్తేనే ఉజ్వల భవిష్యత్ సుసాధ్యమవుతుందనే విషయం కూడా తెలియంది కాదు. ఇందుకోసం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారు. అయినా ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. మరొకపక్క మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో మాటలు చెప్తున్నారే తప్ప చేతల్లో చూపలేకపోతున్నారు. దేశంలో అధికశాతం మంది చదివే చదువుకు జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎందరో హోంగార్డు, పోలీసు ఉద్యోగాలకు వెళ్తున్నారు. ఒకరిద్దరు కాదు వందల సంఖ్యలో ఈ నియామక పరీక్షలకు హాజరయ్యేందుకు శిక్షణ పొందుతున్నారు. ఇప్పటికీ కొందరు ఇంజినీరింగ్ పట్టభద్రులు పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు కూడా తమ చదువులకు సంబంధంలేని ఉద్యోగాలకు ఎగబడుతున్నారు. దళారుల చేతుల్లో మోసపోయినవారు ఎందరో ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికే ఆరోగ్య, ఆర్థిక సెక్యూరిటీ లభిస్తుందనే ఆశలు పెరిగిపోయాయి. అందుకే ప్రభుత్వ ఉద్యోగాలు వందల సంఖ్యలో ఉంటే లక్షల సంఖ్యలో పోటీపడుతున్నారు.

దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కోచింగ్ సెంటర్లు తమ శక్తికొలది ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా దళారుల ప్రమేయం లేకుండా ఈ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వం శతవిధాల ప్రయత్నిస్తున్నా కొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు బయటకు వెళ్లిపోతున్నాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలకు సంబంధించి కొన్ని ప్రశ్నాపత్రాలు బయటకు వెళ్లడం, కోట్లాది రూపాయల వ్యాపారం జరగడం తెలిసిందే. ఇందులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలోని కొందరు ఉద్యోగులే ఈ దారుణానికి ఒడిగట్టడం దురదృష్టకరం. పోలీసు అధికారుల దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. దాదాపు వంద మందిని ఇప్పటివరకు పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. శతకోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దళారులు ఏదో ఒకరూపంలో ఎక్కడో ఒకచోట చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అయితే లక్షలాది మంది ఉపాధి దొరక్క రోడ్లమీదనే ఉంటే ఒక లక్ష ఉద్యోగాలు భర్తీ చేసినంత మాత్రాన సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకవు. ఒక్క తెలంగాణలోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు జీవనోపాధి కోసం కళ్లుకాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. వీరందరికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం అనేది సాధ్యమయ్యే పనికాదు. అలా కోరుకోవడం కూడా ఏమాత్రం సమంజసంకాదు. యువత భవిష్యత్ గూర్చి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చే నేతలు ఆచరణలో మొండిచెయ్యి చూపుతున్నారు. దేశవ్యాప్తంగా వేలాదికోట్ల రూపాయలు యువజన సంక్షేమం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా మరెన్నో పథకాలు ప్రవేశపెడుతున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో నిరుత్సాహం రోజురోజుకు పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన యువతీయువకులు కూడా నిరాశానిస్పృహల్లో మునిగి తేలుతున్నారు. దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతంలోఉన్న యువతపరిస్థితి మరింత దారుణంగా ఉంది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధిదొరక్కపోయినా కనీసం జీవించేందుకు అవసరమైన కనీససంపాదనకు సైతం నోచుకొని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. కేంద్ర,రాష్ట్రాల పాలకులు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. ఇందుకు ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలి. కనీసం యువతీయువకుల సంక్షేమ కార్యక్రమాలు, స్వయం ఉపాధి పథకాలు, ఉద్యోగాల నియామకాల్లో త్రికరణశుద్ధిగా అవినీతికి,అవకతవకలకు అవకాశంలేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని వ్యవహరించగలిగితే కొంతమేరకైనా లక్ష్యం సాధించే అవకాశాలున్నాయి.

జరిగిన దానికై వెనక్కి చూడక, జరగబోయే దానికై ముందుకు నడువు.



మాసినా

ప్రమాదాన్ని ముందుగా ఊహిస్తే దానిని సగం అధిగమించినట్లే.



థామస్ పుల్లర్

## ప్రజావాక్కు



### చంద్రయాన్-3 విజయం

చంద్రయాన్-3 విజయవంతం కావడం భారతీయుల అందరికీ గర్వకారణం. ప్రపంచ దేశాల్లో చంద్రుని దక్షిణ భాగంలో కాలు మోపిన మొదటి దేశంగా భారత్ చరిత్రలో నిలిచిపోతుంది. విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై సాఫీగా చేరిన క్షణాలు మరపురానివి. ఎంతో క్లిష్టమైన ఈ ప్రక్రియను, తక్కువ ఖర్చుతో సమర్థవంతంగా సాధించిన ఇస్రోశాస్త్రవేత్తలకు అభినందనలు. వైజ్ఞానిక రంగంలో అగ్రగామిగా నిరూపించిన చంద్రయాన్-3 భారత్‌శక్తివంతమైన దేశంగా బలపడడానికి ముందడుగు. ఈ మధ్యనే రష్యా ఇలాంటి ఆపరేషన్‌లో వైఫల్యం చెందడం ఇదెంత క్లిష్టమైన విజయమో తెలియచెప్పే సందర్భం. ఇది భారత్‌కు పండుగ రోజు.

-డా.డి.వి.జి.శంకరావు, పార్వతీపురం

### శుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడిపరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నోచర్యలుతీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రిలోని కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరిమూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు,పాములకు విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్య నిమిత్తమై వస్తున్నరోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరకకూపంగా మారుతుండటం కడు శోచనీయం. బీద,బిక్కి నిరుపేదలు తప్పనిసరి పరిస్థితు ల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వందలాది మంది రోగులకు సరైనవైద్యం అందించి, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగుచర్యలు తీసుకోవాలి.

-బి. మాధు, నంద్యాలజిల్లా

### రీడర్ అలవెన్స్

అంధులైన ఉపాధ్యాయులు మోడల్ స్కూల్, గురుకులాలలో, జూనియర్ కళాశాలలో బోధించే వారికి తప్పనిసరిగా వారికి ఇచ్చే నెలసరి వేతనంతోపాటుగా రీడర్ అలవెన్స్ కూడా ప్రతి నెల మంజూరు చేయాలి. వారు చదవడానికి, రాయ డానికి, బోధించడానికి డ్రాయింగ్స్, పటాలు బోర్డుపై గీయడానికి కంప్యూటర్ చూడడానికి, చిన్న అక్షరాలను చదవడానికి చాలా ఇబ్బందులు పడుతుంటారు. వారికి సహాయం చేసే విధంగా రీడర్ అలవెన్స్ తప్పనిసరిగా మంజూరు చేయాలి..

-రాపాక రవీందర్, జనగాం

### సమస్యను పరిష్కరించండి

డబుల్ ఇంజన్‌సర్కార్ అని చెప్పుకుంటున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మణిపూర్‌లో నాలుగు నెలలుగా కొనసాగుతున్న హింసాకాండను నివారించడంలో పూర్తిగా వైఫల్యం చెందింది. రాష్ట్రంలో వివిధ తెగల మధ్య విపరీత వైషమ్యాలు ఏర్పడి ఒకరినొకరు హింసకు ప్రేరేపించుకోవడం వలన దీర్ఘకాలంగా ఆ రాష్ట్రంలో రావణకాష్టం రగులుతోంది. అధిక సంఖ్యాకుల తెగ మైతీకు చెందిన ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ ప్రభుత్వం సమస్య పరిష్కారంలో చేతులెత్తేసింది. కేంద్ర ప్రభుత్వం మణిపూర్ హింసకు కారణాలు కనుగొనడానికి, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యానికి కారణాలు చెప్పడానికి అజయ్‌లాంబ నేతృత్వంలో కమిషన్ వేసి కాలయాపన చేస్తోంది. దీంతో మణిపూర్‌లో అల్లర్లు, ఆందోళనలు జరిగి మరెంత మంది అమాయకులు చనిపోతారో తెలియని పరిస్థితి నెలకొంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మణిపూర్ సంక్షోభ నివారణ కోసం రాష్ట్రాన్ని కొద్ది నెలలు రాష్ట్రపతిపాలనలో ఉంచాలి.

-జి.అశోక్, గోదూరు, జగిత్యాలజిల్లా

### ఎంతటి వారినైనా

వేగంగా పరిగెత్తడంలో తనని మించిన వారెవరు లేరనే గర్వంతో కుందేలు మెల్లిగా నడిచే తాబేలు వద్దకి వెళ్లి ఇక్కడి నుంచి ఆ చెరువు ఒడ్డుదాకా నడుద్దామని ఎవరు ముందు ఆ ఒడ్డు వద్దకు చేరుకుంటారో వారే విజేతలని తాబేలుని పందేనికి పిలుస్తుంది. పందేంలో తాబేలే గెలుస్తుంది. వేటగాడి వలలో చిక్కుకున్న పావురాలన్నీ ఉపాయంపన్ని కూడబలుక్కుని ఒక్కసారిగా వలతో సహా పైకెగరతాయి. అన్ని ఒక్కటై ఆలోచించుకుని వేటగాని బారినుంచి తప్పించుకుంటాయి. బుద్ధిబలం ఉపయోగిస్తే బలమైన శత్రువుని సైతం బోల్తా కొట్టించవచ్చు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చు. విజేతలు కావచ్చు. అలాగే ఐకమత్యంతో కూడా పైవన్ని సాధించవచ్చు.

-మిథునం, హైదరాబాద్

### పరిశోధనలు అభివృద్ధి చేయాలి

భారతదేశం శాస్త్రసాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతుంది. అదే తరహాలో ఆర్థికరంగంలో సామాజిక రంగంలో కూడా పరిశోధనలు జరగవలసిన అవసరం ఉంది. భారతదేశ సమగ్ర అభివృద్ధికి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాల్సి ఉంటుంది. దేశంలోని యూనివర్సిటీల్లో వివిధ విభాగాల్లో పరిశోధనల్లోనూ అభివృద్ధి చెందడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పాత క్రిమినల్ చట్టాలు, కొత్త ముస్తాబులు!

**నేరాలను శాస్త్రీయపరిశోధన ద్వారానే డిటెక్ట్ చేస్తున్న సమయం ఇది. అందుకే పోలీసులు ఇమేజిని చట్టంలోని మార్పు ద్వారా పెంచే సందర్భాన్ని పోగొట్టుకోకూడదేమో. ఎప్పుడో బ్రిటిష్ కాలం నాటి ఐపిసి, సిఆర్ పిసి, ఎవిడెన్స్ యాక్ట్‌లను దేశకాల పరిస్థితులను బట్టి సవరించుకోవడం, మార్పులు చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కేంద్ర ప్రభుత్వ చొరవను అభినందించక తప్పదు. అయితే క్షేత్రస్థాయిలోని మార్పులను పరిగణనలోకి తీసుకొని చట్టాల మార్పులు, కూర్పులు, చేర్పులు చేయాల్సిన ఆవశ్యకతను పార్లమెంటరీ కమిటీ గుర్తించి తగు సూచనలు ఇస్తే మరింత బాగుంటుంది.**



రావులపాటి సీతారాంరావు

దేశ సమగ్రత చెక్కుచెదరని రీతిలో ఉండేందుకు విజ్ఞులు కొన్ని విషయాలను పూర్తిగా ఆకళింపుచేసుకొని ప్రభుత్వ దృష్టికి ప్రజాభిప్రాయాన్ని అవసరమనిపిస్తే తీసుకొని రావాల్సిన అవశ్యకత ఉంది. అనేక కారణాల వల్ల ప్రభుత్వాలు కేవలం రాజకీయ పరిణామాలనే దృష్టిలో పెట్టుకొని, తాము చేస్తున్న పనులు అన్నీ సవ్యంగానే ఉన్నాయన్న ధీమాతో ఉండే అవకాశం ఉంది. ఈ మధ్య మీడియా కూడా కొన్ని కారణాల వల్ల సున్నితమైన విషయాలను ప్రభుత్వాల దృష్టికి తేవటం లేదు. విపక్షాలు కూడా రాజకీయ కోణంలోనే ప్రభుత్వాలు చేసే పనులన్నీ తప్పు అనే విధంగా విమర్శలు గుప్పించటమే తన కర్తవ్యంగా భావిస్తున్నారు. అందుకనే ప్రభుత్వ చర్యలు, పనితీరు ప్రజల శ్రేయస్సును, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబిస్తున్నవా లేవా, అవసరమైతే దిద్దుబాటు చర్యలు తీసుకోవడానికి సూచనలు ఇవ్వతగునా లేదా అన్నది మేధావులు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ మధ్యనే క్రిమినల్ చట్టాల్లో (ఐ.పి.సి, సిఆర్‌పిసి, ఎవిడెన్సు యాక్ట్) కొన్ని సవరణలు ప్రభుత్వం తలపెట్టి, పార్లమెంటులో ప్రవేశపెట్టిన తరువాత పార్లమెంటరీ కమిటీకి పంపటం జరిగింది. ఇది సరైన సమయం. కమిటీ దృష్టికి ప్రజాభిప్రాయాన్ని మీడియా ద్వారానో, మరో సరైన మార్గంలోనో తీసుకొని వెళ్లగలిగితే సవరణలు అవసరమైతే, ప్రతిపాదించే అవకాశం కమిటీ తీసుకోగలుగుతుంది. క్రిమినల్ చట్టాల పేర్లు మార్చడం అనవసరం అని చాలా మంది భావన. హిందీ పేర్లు కూడా అలవాటు కావాలంటే చాలా సమయం పడుతుంది. చట్టాలను కుదించటమో, పేర్లు మార్చటమో చేస్తే ఏ ఉపయోగం ప్రజలకు కలుగుతుందని ఆలోచిస్తే జవాబు చెప్పటం కష్టం. రాజ్యాంగ నిర్మాతలు ఏ భాషను రాజ్యాంగ నిర్మాణంలోనూ, చట్టాలకూ వాడాలని అప్పుడే విస్తృతంగా చర్చించారు. ఇంగ్లీషు అధికార భాష అవటం వల్ల ఆ భాషే సముచితం అని భావించారు. ఇంగ్లీషు అన్ని రాష్ట్రాల్లో అధికార భాషగా ఉన్నంత కాలం చట్టాలు ఇంగ్లీషు భాషలోనే ఉండాలనుకున్నారు. అనుభవం వల్ల అదే సమంజసమనుకోక తప్పదు. అనవసరంగా సౌత్ ఇండియా, నార్త్ ఇండియా, భౌగోళిక సరిహద్దులు ఎవరి ఆలోచనల్లోకి రావు. ఇలాంటివి తలపెట్టేనే భాషోద్యమాలు బయటకు వచ్చే ప్రమాదం ఉంది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ప్రాణం పోసుకోవడం, హిందీని జాతీయ భాషగా కొన్ని రాష్ట్రాలు అంగీకరించకపోవడం వల్లనే అన్న సంగతి మర్చిపోకూడదు. కోర్టులలో వాడే భాషఇంగ్లీషు. హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జీలు తరచుగా ఇతర రాష్ట్రాల్లోకి ట్రాంసవర్ అవటం చూస్తూనే ఉన్నాం. సమస్య పరిష్కారానికి భాష చాలా ముఖ్యం. ఈ విషయంతోపాటు లాయర్లు, లిటిగెంట్లు, న్యాయమూర్తులూ ఈ మార్పులతో కొన్నేళ్లు తికమకపడక తప్పదు. న్యాయపాలన కోసం శ్రమించేవారూ, న్యాయ పోరాటం చేసేవారు, న్యాయం విడమర్చేవారు, పాలకులూ, ప్రజలూ ఈ మార్పును సమగ్రంగా తెలుసుకొని ఉంటే మంచిది. అన్ని






సెక్షన్లలో మార్పులు, కుదింపులు చేయడం జరిగింది. ఐపిసి 302 అంటే అందరికీ హత్యకు సంబంధించిన నేరం అని తెలుసు. బి.యన్.యస్ ( భారతీయ న్యాయ సంహిత) 99 అంటే 302 బదులు ఇ99 వచ్చింది అని గుర్తుంచుకోవడానికి సమయం పడుతుంది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్- చట్టంగా వచ్చినప్పుడు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బి.యన్.యస్.యస్)గా మార్పు చెందుతుంది. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (భారతీయ సాక్ష్య) బి.యస్‌గా పిలవబడుతుంది. దేశద్రోహ చట్టం రద్దు అయిందని కొంత మంది సంబరపడవచ్చు కానీ 150 సెక్షన్‌గా మార్పుచెంది మరింత కఠినతరం చేయబడిందని విశ్లేషకులు సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. ఇప్పుడే సమగ్రంగా ఈ క్రిమినల్ యాక్ట్ మార్పులను గురించి విశ్లేషణ చేయడం సమంజసం కాదు. చట్టాలు అయిన తర్వాతనే మనకు మార్పులు, సవరణలు, కుదింపులు తెలుస్తాయి. కొండను తవ్వి ఎలుకను పట్టారు అని కొందరు విమర్శించడం కూడా తగదు. సమగ్రంగా తెలిసీ తెలియనప్పుడు మార్పుల సమీక్ష చేయడం తొందరపాటు చర్యే అవుతుంది. పోలీసుల పనికి సంబంధించి ఈ బిల్లులో మార్పులు చాలా వచ్చాయని అంటున్నారు. సెర్చెస్, వీడియోలు తీయడం (నేర స్థలాలలో) మంచి మార్పుగా భావించాలి. అదేవిధంగా దేశంలో ఎక్కడి నుంచైనా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం కూడా హర్షించదగ్గ పరిణామం. నేర స్థలాల్లో ఫోరెన్సిక్ బృందాలను విస్తృతంగా వాటం, సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్‌కు సహాయపడుతుంది. ఆ మార్పు కూడా స్వాగతించాలి. సామాజిక శిక్షలు (జైళ్లకు పంపటం, పెనాల్టీలు విధించడం బదులుగా) చిన్న చిన్న నేరాలు చేసేవారిలో పరివర్తనకు దోహదం చేస్తుంది. ఆ విధమైన మార్పు శిక్షాస్మృతిలో వచ్చిందని ఈ కొత్త మార్పులను అధ్యయనం చేసేవారు చెబుతున్నారు. ఉగ్రవాదాన్ని మూకహత్యలను ఈ కొత్త చట్టంలో నిర్వచించటం జరిగింది. అదే విధంగా ఎఫ్.ఐ.ఆర్ నుంచి కేసు డైరీలు, చార్జిషీట్లు, న్యాయ నిర్ణయాలు అన్ని కేసులలో డిజిటలైజ్ చేయడం కూడా మంచి పరిణామం. నేర పరిశోధనకు ఈ రికార్డులు పనికి వస్తాయి. పోలీసు శిక్షణతోపాటు వారిని ప్రజలకు మరింత దగ్గరగా చేర్చే మార్పులు ఈ బిల్లులలో సంభవిస్తే శుభపరిణామంగా భావించాలి.ఇతరదేశాలలో ప్రజలు పోలీసులను నమ్ముతారు. మన దేశంలో పోలీసుల ముందు నిందితులు, నేరాలను ఒప్పుకుంటే కోర్టులలో ఆ ఒప్పుదలను ఎడ్మిట్ చేయరు. నేరాలను ఆసాంతం పరిశోధించే పోలీసులను అందుకే ప్రజలు నమ్మటం రోజురోజుకూ తక్కువ అవుతున్నది. బ్రిటిష్ వారు అప్పటి పోలీసులను అనేక కారణాల వల్ల నమ్మలేదు. ఇప్పుడు మన పోలీసులను మనం చట్టపరిధిలో నమ్మగలిగితే నైతికంగా వారు పెరిగేఅవకాశం ఉంది. నేరస్తులను రిఫార్మ్ చేయాలని మనం అనుకుంటున్నప్పుడుపోలీసు వ్యవస్థను కూడా రిఫార్మ్ చేయాలనుకుంటే వారిపట్ల వారికి సద్భావన కలిగే విధంగా చట్టాల్లో మార్పుతెస్తే బాగుంటుందేమో! 'నా ముందు నిందితుడు ఇచ్చే సాక్ష్యం కోర్టులలో పనికిరాదు అనుకున్నప్పుడు నాకున్న విలువ ఏపాటిది? అన్న తక్కువ భావన నుంచి పోలీసును విముక్తుడిని చేయగలిగితే సమాజానికి మరింత ప్రయోజనకారిగా పోలీసు మారే అవకాశం ఉంది. నేరాలను శాస్త్రీయపరిశోధన ద్వారానే డిటెక్ట్ చేస్తున్న సమయం ఇది. అందుకే పోలీసులు ఇమేజిని చట్టంలోని మార్పు ద్వారా పెంచే సందర్భాన్ని పోగొట్టుకోకూడదేమో. ఎప్పుడో బ్రిటిష్ కాలం నాటి ఐపిసి, సిఆర్ పిసి, ఎవిడెన్స్ యాక్ట్‌లను దేశకాల పరిస్థితులను బట్టి సవరించుకోవడం, మార్పులు చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కేంద్ర ప్రభుత్వ చొరవను అభినందించక తప్పదు. అయితే క్షేత్రస్థాయిలోని మార్పులను పరిగణనలోకి తీసుకొని చట్టాల మార్పులు, కూర్పులు, చేర్పులు చేయాల్సిన అవశ్యకతను పార్లమెంటరీ కమిటీ గుర్తించి తగు సూచనలు ఇస్తే మరింత బాగుంటుంది. ●

# చట్టసభల్లో బిసిలకు న్యాయం జరిగేనా?

బూర్గుపల్లి కృష్ణ యాదవ్

రాష్ట్రంలో ఎన్నికల వేడితోపాటు బిసిలకు అధిక శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ కూడా మొదలైంది. అధికార బిఆర్‌ఎస్ పార్టీలో చాపకింద నీరులా వాదం బుసకొడుతున్నా తమ ప్రతిపాదనను కెసిఆర్ ముందర పెట్టడానికి సాహసం చేయలేకపోతున్నారు. 115 నియోజకవర్గాల్లో మొదటి లిస్టు ప్రకటించిన బిఆర్‌ఎస్ పార్టీ, బిసిలకు గతంలోని 22 స్థానాలకు పరిమితం చేశారు. కొత్తగా బిసిలకు అవకాశాలు కల్పించిందిఏమీ లేదు. ప్రజాకర్షక పథకాలతో బిసిల ఓట్లు దండుకొని తెలంగాణ రాష్ట్రంలో హ్యాట్రిక్ సిఎంగా రికార్డు సృష్టించాలని తహతహలాడుతున్నారు. కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కమిటీకి బిసి నినాదం గునపముల గుచ్చుకుంటుంది. అందుకే కాబోలు కాంగ్రెస్ పార్టీరాష్ట్ర కమిటీ బిసిలకు 34 స్థానాలు కేటాయిస్తామని హామీ ఇస్తున్నది. మరోపక్క బిసి సామాజిక వర్గానికి చెందిన నాయకులు మాకు 50 స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా బిసిల ఓట్లే లక్ష్యంగా దేశ జనగణనలో బిసి కులాల గణనకు మేము అనుకూలమని, అధికారంలోకి వస్తే హామీని అమలుపరుస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రకటించే అవకాశం కనిపిస్తోందని కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా చర్చ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ గత చరిత్రను తవ్వి చూస్తే బిసిలకు న్యాయం చేస్తారని నమ్మే పరిస్థితి అయితే సంపూర్ణంగా లేదు. నిరంతరం బహుజనవాదం వినిపిస్తున్న బిఎస్పీ, పార్టీ బిసిలకు 70 స్థానాలు కేటాయిస్తామని సంవత్సర కాలంగా ఆ పార్టీ





నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలో ప్రకటిస్తున్నా ఆ పార్టీ రాష్ట్ర అధిష్ఠానం రాజకీయంగా బలంగా లేకపోవడంతో రాజకీయ అభద్రతాభావంలో బిసిలు ఆ పార్టీవైపు కన్నెత్తి చూడడం లేదు. రోజురోజుకు రాష్ట్రంలో బిసి ఉద్యమం తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో తప్పని పరిస్థితుల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసి జపం చేస్తున్నాయి. బిసి వ్యతిరేకతను నింపుకున్న బిజెపి పార్టీ మాత్రం బిసిల ఓట్లకోసం ఆరాటపడుతున్నది తప్పవచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిసిలకు ఎన్నిసీట్లు కేటాయిస్తారో ప్రకటించడంలేదు. బిసిలు పోటీచేసే దగ్గర అన్ని రాజకీయ పార్టీలు ప్రత్యర్థులుగా బిసిలకు అవకాశం కల్పించాలని పెట్టుబడిదారులను, అగ్రకుల నాయకులను పోటీగా బరిలోకి దింపితే తగిన గుణపాఠం చెబుతామని బిసి ఉద్యమనాయకులు అన్ని రాజకీయ పార్టీల నాయకులను హెచ్చరిస్తున్నారు. వచ్చే శాసనసభ సాధారణ ఎన్నికలలో అన్నిరాజకీయ పార్టీలు సామాజిక న్యాయస్ఫూర్తితో జనాభా నిష్పత్తిన అసెంబ్లీ స్థానాలు కేటాయించి నామినేటెడ్ పదవులలో కూడా సమాన అవకాశాలు కల్పించిన రాజకీయ పార్టీకే మద్దతు ఉంటుందని బిసిలు స్పష్టం చేస్తున్నారు.అగ్రకుల రాజకీయ పార్టీల జెండాలు మోసిమోసి అలసిపోయిన బిసి సామాజిక వర్గానికి చెందిన నాయకులలో ఈ మధ్యకాలంలో మార్పుస్పష్టంగా కనిపిస్తున్నది. ఎవరికి వారేయమునా తీరే అన్న చందంగా కాకుండా అందరూ ఒక రాజకీయ వేదికను ఏర్పాటు చేసుకొని పట్టుదలతో ఏకతాటిపై నడుస్తే 2028లో అధికారం చేపట్టం ఖాయం. వివిధ రాజకీయ పార్టీలలో కార్యకర్తలుగా, ఓటర్లుగా విడివిడిగా ఉన్న వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలందరూ ఏకం అవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. ●

# యుజిసి నూతన విధానాలు ఉన్నత విద్యకు ఎంతో మేలు!

డాక్టర్ కందగట్ల శ్రవణ్‌కుమార్

విశ్వవిద్యాలయ నిధుల సంఘం (యూజిసి) న్యూఢిల్లీ, దేశంలోని యూనివర్సిటీలు, కాలేజీలని నియంత్రణ, నిధులు, పర్యవేక్షణ చేసే అత్యున్నత జాతీయ సంస్థ. నూతన విద్యావిధానం 2020 ప్రకారం దేశంలో నూతన విద్యా సంస్కరణలకు అనుగుణంగా నేడు విశ్వవిద్యాలయ నిధుల సంఘం పలు విప్లవాత్మక నిర్ణయాలను తీసుకుని దేశంలో పలు జాతీయ సంస్థలు, యూనివర్సిటీలకు మార్గదర్శిగా పనిచేస్తుంది.ఇటీవలయూజిసి పలు నిర్ణయాలు తీసుకొని అమలు చేయమని విద్యాసంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. యూజిసి ప్రవేశపెట్టిన పలు విధానాలు ఉత్సవ్, ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్, ఈ-సమాధాన్ లాంటి ఈ-గవర్నెన్స్ నూతన పద్ధతులు కాకుండా ఇతర సంస్కరణలు అధ్యాపకులకు, పరిశోధక విద్యార్థులకు, విద్యార్థులకు సులభంగా, సరళంగా,సౌకర్యంగా ఉన్నాయి. ఉన్నత విద్యలో పరివర్తన వ్యూహాలు పలు చర్యలను చేపట్టడం కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఉత్సవ్ అనే పోర్టల్‌ను అభివృద్ధి చేసింది. ఈ పోర్టల్ జాతీయ విద్యావిధానం 2020 ప్రకారం దేశంలోని ఉన్నత విద్యాసంస్థలు అంతటా దాని వ్యూహాత్మక కార్యక్రమాల అమలును సమర్థవంతంగా ట్రాక్ చేస్తుంది. వాటికి మద్దతు ఇస్తుంది. ఈ పోర్టల్ ఉన్నత విద్యలో గుణాత్మక సంస్కరణల కోసం యూజిసి కార్యక్రమాల గురించి వివరణాత్మక సమాచారాన్ని అందిస్తుంది. జాతీయ విద్యావిధానం 2020,పరిశ్రమల,ఆర్థిక వ్యవస్థ అవసరాలను తీర్చడానికి నైపుణ్యం- ఆధారిత విద్యపై దృష్టి సారించడం ద్వారా ఉన్నత విద్యను మార్చడానికి ప్రయత్నిస్తుంది. జాతీయ విద్యావిధానం సాధారణ విద్యతో వృత్తి విద్యను సమగ్రపరచాలని, ఉన్నత విద్యాసంస్థల్లో పరిశ్రమ- అకాడెమియా సహకారాన్ని బలోపేతం చేయాలని కూడా సిఫార్సు చేస్తుంది. ఈ దిశగా 'ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్' అనే కొత్త కేటగిరీ పొజిషన్ల ద్వారా పరిశ్రమల, ఇతర వృత్తిపరమైన నైపుణ్యాన్ని విద్యాసంస్థల్లోకి తీసుకురావడానికి, నేడు కొత్త చొరవ తీసుకుంది. ఇది వాస్తవ ప్రపంచ అభ్యాసాలను, అనుభవాలను తరగతి గదుల్లోకి తీసుకువెళ్లడానికి, ఉన్నత విద్యాసంస్థలలో అధ్యాపక వనరులను పెంపొందించడానికి సహాయపడుతుంది. ప్రతిగా సంబంధిత నైపుణ్యాలతో కూడిన శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్ల నుండి పరిశ్రమలు, సమాజం రెండు ప్రయోజనం పొందుతాయి. నిర్ణీత కాలవ్యవధిలో పలు రంగాలలో కృషి చేసిన వారి సేవలు వినియోగించుకోవడం వల్ల విద్యార్థులు, పరిశ్రమలు ఇతర వృత్తులలో ప్రావీణ్యం సాధిస్తారు. దీనివల్ల ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరుగుతుంది. కానీ యూనివర్సిటీలో ఆయా రంగాల్లో నిపుణులను జాగ్రత్తగా ఎంపిక చేయాలి. అప్పుడే సత్ఫలితాలు వస్తాయి. నేడు దేశంలో కొన్ని వివిధ జాతీయ సంస్థలు, విశ్వవిద్యాలయాలు ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయి. మన రాష్ట్రంలో ఉదాహరణకు ఉస్మానియా యూనివర్సిటీలో ఇటీవల మైనింగ్ విభాగంలో ఇద్దరు సింగరేణి ఉద్యోగులు ప్రొఫెసర్లుగా నియమించబడ్డారు. వివిధ వాటాదారుల (విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది) సమస్యలు, ఆందోళనలను పరిష్కరించడానికి యూజిసి వివిధయంత్రాంగాలను తీసుకొని వచ్చింది. సింగిల్ విండో సిస్టమ్ అందుబాటులో లేనందున వాటాదారులు వివిధ చోట్ల అనేక ఫిర్యాదులు చేస్తున్నారు. దాని కారణంగా పరిష్కార యంత్రాంగాలు నెమ్మదిగా ఉన్నాయి. ఇది వాటాదారులకు మరింత ఆందోళన కలిస్తుంది. ఇన్‌స్టిట్యూషనల్ ఎంటిటీ గ్రీవెన్స్‌ల పరిష్కారం ఎల్లప్పుడూ యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ అత్యంత ప్రాధాన్యతా అంశంగా ఉంది. కాబట్టి 'ఇ-సమాధాన్ ఆన్‌లైన్ గ్రీవెన్స్ రిజిస్టరింగ్, మానిటరింగ్ సిస్టమ్'తో ముందుకు వచ్చింది. ఇది ఫిర్యాదులు, ఫీడ్‌బ్యాక్, ప్రశ్నలను





గుర్తించి దరఖాస్తు చేసుకోవడానికి వాటాదారులకు ఉండే ఒక డిజిటల్ ప్లాట్‌ఫారమ్. ఈ ప్లాట్‌ఫారమ్ ఫిర్యాదుల పరిష్కారానికి కాలపరిమితి గల యంత్రాంగాన్ని నిర్ధారిస్తుంది. దీనివల్ల దేశంలోని పలు విశ్వవిద్యాలయాల్లో, కళాశాలల్లో విద్యార్థులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలను వాటి పరిష్కారానికి మార్గాలను పరిష్కరించే విధంగా ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.ఇటువంటి జాతీయ పోర్టల్‌ద్వారా దేశంలోని విద్యాసంస్థల్లో ఉన్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడానికి ఈ పోర్టల్ ఉపయోగపడుతుందని యుజిసి పేర్కొంది. దేశంలోని పలు జాతీయ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన అధ్యాపక నియామకాలకు సంబంధించి ఒక ప్రత్యేకమైన ఆన్‌లైన్‌పోర్టల్ 'సి.యుచయన్'ని ఇటీవల యూజిసి ప్రారంభించింది. ఈ కామన్ ఆన్‌లైన్ పోర్టల్‌ద్వారా దేశంలోని అన్ని కేంద్ర,విశ్వవిద్యాలయాలకు సంబంధించిన ఖాళీలకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ విధానంలో త్వరగా నియామకాలకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడంలో, పారదర్శకతకు సంబంధించిన అంశాలలో ఆశావాహులకు మరింత సులభంగా ఉండడానికి ఈపోర్టల్ దోహదపడుతుంది. జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఎబిసి) దేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లో ఒక ప్రోగ్రామ్ నుండి తగిన 'క్రెడిట్ ట్రాన్స్‌ఫర్' మెకానిజంతో చదువుకునే స్వేచ్ఛతో విద్యార్థుల అకడమిక్ మొబిలిటీని సులభతరం చేయడానికి ఉద్దేశించబడింది. ఇది డిగ్రీ /డిప్లొమా/పి.జి-డిప్లొమా మొదలైన డిగ్రీలు సాధించడానికిదారితీస్తుంది. 'ఎబిసి' రిజిస్టర్డ్ సంస్థలు అందించే క్రెడిట్‌లను విద్యార్థుల ఖాతాల్లో జమచేస్తుంది. అకడమిక్ బ్యాంక్ క్రెడిట్‌లు విద్యార్థి నుండి నేరుగా కాకుండా సంస్థల నుండి మాత్రమే భాగస్వామ్యం చేయబడతాయి. ఎబిసి ద్వారా నిల్వ,ధ్రువీకరణ కోసం అధీకృత సంస్థ సమర్పించిన క్రెడిట్‌లు మాత్రమే ఆమోదించబడతాయి. ఈ విధానంలో క్రెడిట్‌ల సమగ్రతను ఉంచడానికి, వాటిని నిర్వహించడానికి విద్యాసంస్థలను అనుమతిస్తుంది.అలాగే విద్యార్థి క్రెడిట్‌ల ప్రామాణికత, గోప్యతను కాపాడుతుంది. ఎబిసి విద్యార్థులకు బహుళ ప్రవేశం, బహుళ నిష్క్రమణలను అనుమతిస్తుంది. అంటే వివిధ దశల్లో ఒక కోర్సు నుండి ఎగ్జిట్‌కావొచ్చు.నచ్చినప్పుడు దానిని పూర్తి చేయవచ్చు. పాఠ్యప్రణాళిక రూపకల్పన, అభివృద్ధికి మరింత సౌకర్యవంతమైన విధానాన్ని రూపొందించడంలో సహాయపడుతుంది. భారతదేశంలో విదేశీ విశ్వవిద్యాలయాల ఏర్పాటు చేసేలా పలు మార్గదర్శకాలు యూజిసి విడుదల చేసింది.విదేశీ యూనివర్సిటీల ఏర్పాటువల్ల విదేశీ విద్యార్థులతో సహకార పరిశోధన లేదావిద్యా కార్యకలాపాలను అభివృద్ధిచేయడానికి మనదేశ విద్యార్థులకు సహాయపడుతుంది. విదేశీ విశ్వవిద్యాలయాల్లో భారతీయ విద్యావేత్తలు అనేక మంది ఉన్నారు. వారు తమ సొంత విశ్వవిద్యాయాలలో బోధించడానికి భారతదేశానికి రావొచ్చు. ఇది దేశంలో ఉన్నతవిద్యాస్థాయిని మెరుగుపరుస్తుంది.ఇది చర్చల దశలో ఉంది. ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు భారతదేశంలో పనిచేయడానికి సులభతరం చేయబడతాయని నూతన విద్యావిధానం పేర్కొంది.విదేశీ విశ్వవిద్యాలయాల ఏర్పాటు ఇందుకోసం ఉపయోగపడుతుందని విద్యావేత్తల అభిప్రాయం. ఈ నిర్ణయంవల్ల భారతీయ విద్యార్థులు సరసమైన ఖర్చుతో విదేశీఅర్హతలను పొందేలాచేస్తుంది. ఈ నిబంధనలు భారత దేశంలోకి విదేశీ ఉన్నత విద్యాసంస్థల ప్రవేశాన్ని సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయని యూజిసి ముసాయిదాపేర్కొంది. ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ (ఐ.కె.ఎస్)అనేది న్యూఢిల్లీలో విద్యామంత్రిత్వశాఖ కిందపనిచేస్తున్న ఒక వినూత్న సెల్. కళలు, సాహిత్యం, వ్యవసాయం, ప్రాథమిక శాస్త్రాలు, ఇంజినీరింగ్, టెక్నాలజీ, ఆర్కిటెక్చర్, మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్, మొదలైన వాటిలో మనదేశం గొప్పవారసత్వాన్ని, సాంప్రదాయజ్ఞానాన్ని వ్యాప్తి చేయడం కోసం ఇదిపనిచేస్తుంది. భారతదేశ విజ్ఞానాన్ని సంరక్షించడానికి దేశంలోని ఉన్నతవిద్యాసంస్థలకు అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ పలు కోర్సుల్లో ఇండియన్ నాలెడ్జ్ సిస్టం సంబంధించిన అంశాలను సిలబస్‌గా జతచేర్చాలని, దీనివల్ల భారతదేశం విజ్ఞాన గొప్పతనాన్ని నేటి విద్యార్థులు తెలుసుకుంటారని యూజిసి ఉన్నత విద్యాసంస్థలకు ఆదేశాలను జారీ చేయడం జరిగింది. ●



నగదు మంజూరు చెక్కును అందజేస్తున్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

గుంటూరు వార్త

## కామర్స్ విభాగంలో వెంకటేశ్వరరావుకు పిహెచ్‌డి ప్రధానం




**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 24, ప్రభాతవార్త :** వర్సిటీలోని కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగంలో పరిశోధన చేసినందుకు గాను నాగోతు వెంకటేశ్వరరావుకు పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు రీసెర్చ్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు.వెంకటేశ్వరరావు ఏ స్టడీ ఆన్ అగ్రికల్చరల్ ప్రొడక్షన్ అండ్ మార్కెటింగ్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు ఈస్ట్ గోదావరి అనే అంశంపై పరిశోధన గ్రంధాన్ని ఆచార్య ఆర్ శివరామ్ ప్రసాద్ పర్యవేక్షణలో సమర్పించారు.వెంకటేశ్వరరావు విజయవాడలోని పాత బస్తికి చెందిన రాజేష్ విద్యాసంస్థల అధినేత రుత్విక్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్,కరస్పాండెంట్.

# 'క్రమం తప్పకుండా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు'

**గుంటూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్షేమ క్యాలెండర్‌ను రూపొందించి క్రమం తప్పకుండా వివిధ సంక్షేమ పథకాలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేస్తున్నారని కలెక్టర్ ఎం.,వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోనిసిఎం క్యాంపు కార్యాలయం నుంచి వీడియె కాన్ఫరెన్స్ ద్వారా డిసెంబర్, 2022 నుంచి జూలై 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతైనా లబ్ధిపొందని 2,62,169 మంది అర్హులకు రూ.216.34 కోట్లను బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయటం జరిగిదంది.. ఈ కార్యక్రమంలో గుంటూరు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, శాసన మండలి సభ్యులు లేళ్ల అప్పిరెడ్డి, నగరపాలక సంస్థ మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యేలు మద్దాలి గిరి, కిలారి వెంకట రోశయ, రాష్ట్ర కృష్ణబలిజ, పూసల కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కోలా భవానీ మణికంఠ, విభిన్న ప్రతిభావంతులు సీనియర్ సిటిజన్ సహాయ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, తాడికొండ వైకాపా ఇన్‌చార్జి, కత్తెర సురేష్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం 10,548 మంది లబ్ధిదారులకు సంబంధించిన రూ.11,50,26,896 చెక్కును అందించారు. డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి సున్నా వెంకటేశ్వర్లు, జిల్లా చేనేత, జౌళిశాఖ ఏడీ వనజా, బిసి కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి,పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రతిఒక్కరికీ మంచి చేస్తున్న ప్రభుత్వమిది: సిఎం జగన్

'అధికార మంటే అజమాయిషీ కాదు చేయటం కాదని, ప్రజల పట్ల మమకారం చూపడమని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఇంటింటా ప్రతి ఒక్కరికీ మంచి చేస్తున్న ప్రభుత్వం మనదని, ప్రజలకు మంచి చేయటానికి నాలుగు అడుగులు ముందుకు వేసే బాధ్యత తీసుకున్నానని, దాన్ని నిలబెట్టుకునేందుకు వివిధ కారణాల వల్ల పథకాలు అందక మిగిలిపోయిన వారికి మరోసారి అవకాశం కల్పిస్తూ కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా పథకాలు అందజేస్తున్నామన్నారు. 2022 డిసెంబర్ నుంచి 2023 జూలై వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా లబ్ధిపొందని 2,62,169 మంది అర్హులకు రూ.216.34 కోట్లను బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తున్నామని సిఎం జగన్ అన్నారు.



## రాష్ట్రంలో 151 స్థానాలకు పైగా వైకాపా కైవసం చేసుకుంటుంది

- హత్యా రాజకీయాలకు తెదేపా పెట్టింది పేరు
- ఎం.పి.విజయసాయిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా రీజనల్ కోఆర్డినేటర్, ఎం.పి.విజయసాయిరెడ్డి,

**నరసరావుపేట (పల్నాడుజిల్లా), ఆగస్టు 24 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 151కి పైగా అసెంబ్లీ స్థానాలను వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ 2024 ఎన్నికల్లో సాధించడం ఖాయమని జాతీయ మీడియా సంస్థలు టైమ్స్‌నౌ, ఇండియా టుడే సర్వేలలో 25 ఎం.పి.స్థానాలలో 24 వైకాపాకు లభిస్తాయని స్పష్టమైందని రీజనల్ కోఆర్డినేటర్, ఎం.పి.విజయ సాయిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి పతనాన్ని జీర్ణించుకోలేకపోతున్న బిజెపిలో ఉన్న ఆ పార్టీ నాయకులు తమ ఇష్టానుసారంగా ప్రభుత్వంపై నింధలు వేస్తున్నారన్నారు.

- వివరాలు మెయిన్‌లో -

## పల్నాడు జిల్లా నియోజకవర్గాల సమీక్ష సమావేశం

**నరసరావుపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో నియోజకవర్గాల వారీగా సమీక్షా సమావేశాలను రాజ్యసభసభ్యులు, పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి గురువారం నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఒక్కొక్క నియోజకవర్గం నుండి హాజరైన పార్టీ ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తలతో ఆయన నేరుగా మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, ప్రజలకు సంబంధించి నిర్వహిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అదే విధంగా స్థానిక శాసనసభ్యులు ఆయా నియోజకవర్గాలలో పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారా లేదా అనే విషయాలను సూటిగా అడిగారు. కార్యకర్తలకు అవసరమైన కార్యక్రమాలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పార్టీకి కష్టపడి పని చేసే వారికి ఖచ్చితంగా అండగా నిలుస్తామన్నారు. వారికి ఆర్థికంగానూ పార్టీ చేదోడుగా ఉంటుందన్నారు. కాంట్రాక్టర్లకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం తగిన చర్యలను తీసుకుంటుందన్నారు. అదే విధంగా సామాజిక వర్గాల వారీగా ఆయా నియోజకవర్గాలలో ఉంటున్నవారికి రాష్ట్రస్థాయి పదవులను కేటాయించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. పార్టీకి సంబంధించిన ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు అసంతృప్తికి గురి కావద్దన్నారు. తప్పకుండా వారికి న్యాయం జరుగుతుందని తెలిపారు. సమస్యలు ఏవైనా స్థానికంగా తెలియజేయడానికి ఇబ్బందులు ఉంటే నేరుగా కేంద్ర కార్యాలయంలో సమాచారం ఇవ్వాలన్నారు. 2024లో పార్టీని గెలిపించుకోవాలని, చిన్నచిన్న విభేదాలను పక్కన పెట్టాలన్నారు. పార్టీ అధికారంలో ఉంటేనే ఏదైనా చేసుకునే వీలుంటుందని, పార్టీ చెట్టు వంటిదని దాని నీడలో ఉండాలని ఈ సందర్భంగా ఎం.పి.విజయసాయిరెడ్డి సూచించారు. అదే విధంగా ఉదయం నరసరావుపేటకు సంబంధించి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వినుకొండ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, గురజాల నుండి కాసు మహేష్‌రెడ్డి, సత్తెనపల్లి నుండి మంత్రి అంబటి రాంబాబు, చిలకలూరిపేట నుండి మంత్రి విడుదల రజిని, పెదకూరపాడు నుండి నంబూరు శంకరరావులకు సంబంధించి విడివిడిగా సమీక్షా సమావేశాలను నిర్వహించారు. ఆయా సమావేశాలలో మండల చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, కోఆర్డినేటర్లు, ద్వితీయశ్రేణి నాయకులు పాల్గొన్నారు.



నియోజకవర్గ సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎం.పి.విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే గోపిరెడ్డి తదితరులు

## 'యోగాతో సంపూర్ణ ఆరోగ్యం'

**గుంటూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త ప్రతినిధి:** యోగా సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎం. మంగాదేవి అన్నారు. ఆంధ్రప్రదేశ్ యోగాస్పోర్ట్స్ అసోసియేషన్‌కు అనుసంధానం చేయబడిన



గుంటూరు జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేసన్ జిల్లాస్థాయిలో నిర్వహించిన యోగా పోటీల్లో శ్రీవెంకటేశ్వర బాలకుటీర్, చేతన, చౌడవరం విద్యార్థులకు విజయకేతనం ఎగురవేశారు. అండర్ 16విభాగంలో జి.వినయ్‌సాయిరామ్,టి.కాశీ యశ్వంత్ ప్రథమ, ద్వితీయస్థానాలను, కె.హర్షవర్ధన్, ఎం.లాలా దుర్గాప్రసాద్ నాలుగు, ఐదు స్థానాలు సాధించారు. అండర్ -10 విభాగంలో ఎస్.ప్రవల్లిక సలోమి, ద్వితీయస్థానాన్ని సంపాదించింది.. వీరంతా రాష్ట్రస్థాయిలో జరిగే యోగా పోటీలకు ఎంపికయ్యారని నిర్వాహకులు తెలిపారు.విజేతలకు మంగాదేవి అభినందనలు తెలిపారు. బాలకుటీర్ సిఇఒ దుర్గారఘురామ్, చేతన కార్యనిర్వాహకురాలు మరుద్వతి, ప్రిన్సిపాల్స్ మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు, ఎండి నస్రీన్, లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయులు విజేతలను అభినందించారు.

## నగరపాలక సంస్థ కార్మికుల శ్రేయస్సే ప్రధాన లక్ష్యం

: కమిషనర్ కీర్తి చేకూరి

**గుంటూరు నగరపాలక సంస్థ, ఆగస్టు 24, ప్రభాతవార్త :** నగరపాలక సంస్థలో విధులు నిర్వహించే ఔట్ సోర్సింగ్ కార్మికులు సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతతో కృషి చేస్తున్నామని,ఈఎస్ఐ కార్డ్సు అప్‌డేషన్ క్యాంప్ అవసరమైతే మరో రెండు రోజులు పొడిగించేలా చర్యలు తీసుకుంటామని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.ఈఎస్ఐ



నూతన నిబంధనల మేరకు కార్మికులందరూ తప్పనిసరిగా తమ ఈఎస్ఐ కార్డులను కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డులతో అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు.జీఎమ్‌సీ కార్యాలయంలో బుధవారం నుండి శుక్రవారం వరకు అప్కాస్ అధికారులు,సిబ్బంది సహకారంతో ప్రత్యేక క్యాంప్ ఏర్పాటు చేశామని,అవసరమైతే మరో రెండు రోజులు క్యాంప్ ఉండేలా చూస్తామన్నారు.కార్మికులు తమ ఆధార్‌తో పాటుగా కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డులు,ఫ్యామిలీ ఫోటో తదితర వివరాలతో అప్‌డేట్ చేసుకోవాలని కోరారు.క్యాంప్‌కి హాజరయ్యే కార్మికుల సంఖ్యకు తగిన విధంగా కంప్యూటర్ ఆపరేటర్లు,త్రాగునీరు వంటి కనీస వసతులు కల్పించామన్నారు.ఉద్యోగులతోపాటు కార్మికుల సమస్యల పరిష్కారానికి నగరపాలక సంస్థ అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎక్కడాలేని విధంగా ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఇన్స్యూరెన్స్ వార్షిక ప్రీమియం పూర్తిగా నగరపాలక సంస్థే చెల్లిస్తుందన్నారు.కొందరు కార్మికులు పిఎఫ్ ఖాతాలకు సంబంధించి ఫిర్యాదులు చేశారని,అటువంటి వారు కూడా ఈ క్యాంప్‌లోనే ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో అర్జీలు ఇస్తే త్వరలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో అదనపు కమీషనర్ పెద్ది రోజా,డిప్యూటీ కమీషనర్లు బి.శ్రీనివాసరావు,సిహెచ్ శ్రీనివాస్, డి.రవీంద్ర,ఎస్ఈ భాస్కర్,ఎంహెచ్ఒ డాక్టర్ భానుప్రకాష్,మేనేజర్ శివన్నారాయణ,ఎస్ఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం విజయవంతం

: మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, ఆగస్టు24, ప్రభాతవార్త:** లోకేష్ యువగళం పాదయాత్ర బ్లాక్‌బస్టర్ అయిందని, ఓడినా లోకేష్ ధైర్యంగా మంగళగిరిలోనే పోటీ చేస్తున్నారని, జగన్‌కు పులివెందుల దాటి పోటీచేసే పరిస్థితి ఉందా అని మాజీమంత్రి ప్రత్తిపాటి ప్రశ్నించారు. పాదయాత్ర అంటే కోర్టు వాయిదాల పేరు చెప్పి వారానికి రెండు రోజులు సెలవు తీసుకోవడం కాదని, జగన్ పాదయాత్ర గురించి జనాలకు తెలియంది ఏమీలేదని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. గతంలో జగన్ రిలే పాదయాత్ర చేశారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. గురువారం చిలకలూరిపేట క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు ప్రజలనుంచి విశేష స్పందన వస్తుందన్నారు. అలుపెరగకుండా నిర్విరామంగా నడుస్తూ ప్రజలతో లోకేష్ మమేకం అవుతున్నారన్నారు. లోకేష్ పాదయాత్రపై మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదన్నారు. కుటుంబంలో ఫంక్షన్లు ఉన్నా వెళ్లకుండా లోకేష్ చిత్తశుద్ధితో పాదయాత్ర చేస్తున్నారన్నారు. పాదయాత్ర అంటే జగన్‌లాగా తూతూమంత్రంగా గంటసేపు నడిచి లోటస్‌ఫాండ్ లో పడుకోవటం కాదని, ఈ విషయం నిజంకాదా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. జగన్ పాదయాత్ర చేసినప్పుడు కనీసం జనాలను దగ్గరకి కూడా రానివ్వలేదని ప్రత్తిపాటి తెలిపారు. లోకేష్ పాదయాత్రలో ప్రతిరోజు వేలాదిమందిని నేరుగా కలుస్తూ ఉన్నారన్నారు. ప్రజలు ఆయనతో కలిసి సెల్ఫీ దిగుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఈ విషయం లోకేష్ పాదయాత్రను దొంగచాటుగా గమనిస్తున్న ప్రశాంత్ కిషోర్ బృందాన్ని అడిగి తెలుసుకోవాలన్నారు. ఇంకా ఏమైన సందేహాలు ఉంటే లోకేష్ ప్రతిరోజు ఏదో ఒక సామాజిక వర్గం ప్రజలతో సమావేశాన్ని నిర్వహించి వారి సమస్యలను వింటున్నారని, వైసిపినాయకులు దొంగచాటుగా పరదాల చాటునుంచి వినాలని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. లోకేష్‌ను విమర్శించటానికి వైసిపి ప్రభుత్వం కొంతమందిని నియమించిందని ప్రత్తిపాటి ఆరోపించారు. లోకేష్, కొనకళ్ల నారాయణకు గన్నవరం పోలీసులు నోటీలసుల ఇవ్వడం ఏమిటి అని, ఇది అధికార దుర్వినియోగం కాదా అని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన సిఎం జగన్ నిలదీస్తే పోలీసులకు అది తప్పుగా ఎలా కనిపించిందని ప్రత్తిపాటి ప్రశ్నించారు. రాజకీయ పార్టీ సభలో ప్రభుత్వ తప్పిదాలు ప్రశ్నించి, హామీల విస్మరణను విమర్శిస్తే పోలీసులకు ఏం సంభందం ఉందని ప్రత్తిపాటి మండిపడ్డారు. గతంలో కొడాలి నాని, వల్లభనేని వంశీ, అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇష్టానుసారం దుర్భాషలాడినప్పుడు ఇవ్వని నోటీసులను ఇప్పుడు పోలీసులు ఎందుకు ఇచ్చారో పోలీసులు సమాధానం చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. యువగళం పాదయాత్రకు ఏదోఒక విధంగా అడ్డంకులు సృష్టించడానికే నోటీసులు ఇచ్చారని ప్రత్తిపాటి మండిపడ్డారు. ఓడినా లోకేష్ ధైర్యంగా మంగళగిరిలోనే పోటీ చేస్తున్నారని, జగన్ పులివెందుల దాటి పోటీచేసే పరిస్థితి ఉందా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి లేని అధికారాలతో జగన్ మార్గదర్శిపై దాడులు చేస్తున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు. వైకాపా ప్రభుత్వం తప్పిదాలు, వైఫల్యాలు, ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో ఈనాడు పత్రిక ద్వారా వేలెత్తి చూపిస్తున్నందుకే మార్గదర్శిపై దాడులు చేస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు ప్రజలంతా రామోజీరావుకు అండగా ఉన్నారని ప్రత్తిపాటి తెలిపారు. చందాదారులపై ఒత్తిడి తీసుకొచ్చి సిఐడి అధికారులు పిర్యాదులు నమోదు చేస్తున్నారన్నారు. మార్గదర్శిని ఎన్నిరకాలుగా ఇబ్బందులు పెట్టినా సిఐడిని ఉపయోగించినా దుష్ప్రచారం చేసినా రామోజీరావు విశ్వసనీయతను మార్గదర్శిపై ప్రజలలో ఉన్న నమ్మకాన్ని దెబ్బతీయలేరని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు.

## నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా

**గుంటూరు నగరపాలక సంస్థ, ఆగస్టు 24, ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ది గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్,ది గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ సంయుక్తంగా ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఆంధ్ర యూనియన్ అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు,ది గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సోము శంకర్రావులు మాట్లాడతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాదయాత్రలో,అసెంబ్లీ సాక్షిగా ఔట్‌సోర్సింగ



కార్మికులందర్ని పర్మినెంట్ చేస్తానని అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం ఇస్తానని హామీ ఇచ్చారని ఆ హామినీ 4సంవత్సరాలు గడిచినప్పటికీ కూడా ఇప్పటివరకు ఆ హామీలు నెరవేర్చకుండా మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను నయవంచనకు గురిచేశారని ఇప్పటికైన ప్రభుత్వం మరియు సీఎం స్పందించి మున్సిపల్ కార్మికులందర్ని పర్మినెంట్ చేయాలని అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం ఇచ్చి మున్సిపల్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈనెల 11వ తేదిన మేయర్ కమిషనర్ లకు ఆ వినతిపత్రాన్ని పంపిస్తే ఇంతవరకు కమీషనర్ ఆ వినతిపత్రం మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.నగర ప్రధమ పౌరుడైన మేయర్ సిఫార్సును కూడా లెక్కచేయకుండా కమిషనర్ ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని ఈ విషయాన్ని ఖండిస్తున్నానని మధుబాబు తెలిపారు.కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని గ్రీవెన్స్‌ని కూడా ప్రతినెలా ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేస్తూ ఈ సమస్యలన్నీ కమీషనర్ చాంబర్‌లోనికి కార్మికులను కార్మిక నాయకులను రానివ్వకపోవడంతో అడిషనల్ కమీషనర్ పెద్ది రోజాకి విన్నవించుకోవడం జరిగిందన్నారు.కార్య క్రమంలో ఏపి రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ జనరల్ బాడీ సభ్యులు మేకతోటి రామదాసు నాగిపోగు సుమన్,యాకోబు ,ఏసుబాబు,సుధీర్,గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సభ్యులు స్వామి ఉదయ్‌కుమార్,వినోద్ మరియు కార్యక్రమానికి మద్దతు తెలిపిన జనసేన నాయకులు గాదె వెంకటేశ్వరరావు,ఆళ్ళ హరి,నేరెళ్ళ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మైదాన ప్రాంతంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సామాజిక,రాజకీయ వివక్షతను అరికట్టేందుకు నియోజకవర్గాల వారీగా శాసనసభ పార్లమెంట్ టిక్కెట్లను కేటాయించి వారి హక్కులకు రక్షణ కల్పించాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషనర్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ డిమాండ్ చేశారు.జాతీయ ఎస్సీ,ఎస్టీ కమీషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ అల్కా తివారితో పాటు పలువురు లోక్‌సభ,రాజ్యసభ సభ్యులను గిరిజనుల ప్రతినిధి వర్గంతో కలసి డాక్టర్ నరహరి వరప్రసాద్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు జస్టిస్ పున్నయ్య అధ్యక్షతన ఎస్సీ,ఎస్టీ కమిషన్ వేసి ప్రత్యేకంగా రూ.5000వేల కోట్లు సబ్‌ప్లాన్ నిధులు కేటాయించడంతోపాటు భూమి కొనుగోలు చట్టం ద్వారా వ్యవసాయ కూలీల నుండి రైతులుగా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గిరిజన విద్యార్థుల కోసం విదేశీ విద్యకు రూ.15లక్షలు ఆర్థిక సహాయంతో పాటు విమాన చార్జీలు కూడా అందజేసిన చంద్రబాబు గిరిజనుల అభివృద్ధికి ఇతోధికంగా చేయూత నందించారన్నారు.గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న 25లక్షల మంది ఎరుకల,లంబాడి తదితర గిరిజన జనాభా వారికి కేటాయించిన ఏడు నియోజకవర్గాల్లో తప్ప మైదాన ప్రాంతాల్లో ఉన్న 10లక్షల మంది ఎటువంటి రిజర్వేషన్లకు నోచుకోలేదన్నారు.గత నాలుగేళ్ళుగా రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి పూర్తిగా మరుగున పడిందని విమర్శించారు.రాబోయే శాసనసభ,పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా త్వరలో గ్రామ,మండల,జిల్లాస్థాయి గిరిజన కమీటీలను బలోపేతం చేసి ఎరుకల ఇతర గిరిజనుల హక్కుల సాధనకోసం ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలియజేశారు.కార్యక్రమంలో తోకల నాగభూషణం,జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎస్టీసెల్ నాయకులు బండి రాజేష్,కుంభా రేణుక,మేడా రామకృష్ణ,కుంభా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నెదారి రామకోటయ్య కి ఘన నివాళులు

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** నాయీబ్రాహ్మణ జేఏసి ఏపి కన్నెదారి రామకోటయ్య మార్కెట్‌యార్డు సెక్రటరీగా నాయీబ్రాహ్మణ ఉద్యోగ సంఘం వ్యవస్థాపకులుగా ప్రజా కార్యక్రమంలో తనదైన శైలిలో ఎనలేని కృషిచేశారని ఆయన ఆశయాలను కొనసాగించవలసిన అవసరం ఆవశ్యకత ఎంతో ఉందని ఏపి నాయీబ్రాహ్మణ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు తెలియజేస్తూ ఘన నివాళులర్పించారు.కన్నెదారి ప్రథమ సంస్మరణ సభను స్థానిక ఎస్వీఎన్ కాలనీలో నిర్వహించారు.రామకోటయ్య చిత్రపటానికి పూలమాలలో వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ కన్నెదారి రామకోటయ్య ప్రభుత్వ ఉద్యోగ భాద్యతలు నిజాయితీగా నిర్వహించి రిటైర్డ్ అనంతరం కూడా సమాజం కోసం విద్యార్థిని విద్యార్థుల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పివి రమణయ్య చెరుకూరి వెంకటేశ్వరదాసు,కన్నెదారి రాజు,ఐ వెంకటేశ్వరరెడ్డి,బి.రామబ్రహ్మం,భాస్కరరెడ్డి,నాయీబ్రాహ్మణ సంఘం నేతలు కొమ్మూరి దేవప్రసాద్ అద్దంకి రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన..లో జయహో చంద్రయాన్-3

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడంపై అవగాహన సంస్థ సభ్యులు హర్షం ప్రకటించారు.ఇస్రో శాస్త్రవేత్తలను అవగాహన సంస్థ సభ్యులు అభినందించారు.ఇది 140కోట్ల భారతీయుల విజయం అంటూ సెల్యూట్ ఇస్రో అంటూ సభ్యులు హర్షం వెలిబుచ్చారు.కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఇది మాసత్తా అని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రపంచానికి తెలియజేయడం భారతీయులందరికీ గర్వకారణమన్నారు.విశ్రాంత అధికారి మల్లేశ్వరరావు మాట్లాడుతూ అంతరిక్ష అధ్యాయంలో కొత్త చరిత్రను లిఖించారని ఇక చందమామపై కొత్త కథలు చెప్పవచ్చని చంద్రయాన్ టీమ్‌కి దేశం మొత్తం ధన్యవాదాలు తెలియజేస్తుందన్నారు.కార్యక్రమంలో జయహో చంద్రయాన్ అంటూ సంస్థ సభ్యులు నినదించారు.మురళీకృష్ణ,జమదగ్ని తదితరులు ప్రసంగించారు.

# బిఎల్వోలు మీ ఇంటికొచ్చారా అమ్మా!!

- నియోజకవర్గ ఓటు నమోదు అధికారి హరిహరనాథ్

**పొన్నూరు, ఆగస్టు 24,ప్రభాతవార్త:** ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నెల రోజులపాటు అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో బిఎల్వోలు, సూపర్‌వైజర్లు, ఎఈఆర్వోలు, ఈఆర్వోలు డోర్ టు డోర్ సర్వే నిర్వహించారు. ఈ సర్వే ఈ నెల 21వ తేదీతో ముగిసింది. అయితే ఈ సర్వే పక్కాగా జరిగిందా..?లేదా..? బిఎల్వోలు ఇంటింటికి తిరిగారా? లేదా?, ఒకేచోట కూర్చుకొని సర్వే చేశారనే విమర్శల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ నియోజకవర్గంలోని పలు రూరల్ గ్రామాలు, పట్టణంలోని పలు పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో విచారణ చేపట్టారు. ఓటర్ల ఇంటికి వెళ్ళి బిఎల్వోలు ఇంటింటికి తిరిగారా..? మీ వద్ద వివరాలు తీసుకొన్నారా..? మీ ఇంట్లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు...? వంద సంవత్సరాలు పైబడిన ఓటర్లు ఎంత మంది ఉన్నారు...? నూతనంగా ఓటర్లుగా నమోదు చేయించుకొన్నటువంటివారు ఉన్నారా..? తదితర వివరాలను అడిగి తెలుసుకొన్నారు. బిఎల్వోల పనితీరుపై పూర్తిస్థాయిలో ఆరా తీశారు. ఓటర్ల జాబితా పక్కాగా ఉండాలన్నదే ఎన్నికల కమిషన్ యొక్క ముఖ్య లక్ష్యమన్నారు. లక్ష్యం కోసమే అధికారులంతా శక్తివంచన లేకుండా చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు చెప్పారు. హరిహరనాథ్ వెంట తహాశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, మునిసిపల్ కమిషనర్ నయీం అహ్మద్, పట్టణ ప్రణాళికాధికారి సాంబయ్య, ఎన్నికల డిప్యూటీ తహాశీల్దార్ సివిఎల్ ఫణికుమార్ తదితరులున్నారు.



# విజ్ఞాన్స్‌లో పీజీ డిప్లమో-బయోటెక్నాలజీ కోర్సు ప్రారంభం

**పొన్నూరు, ఆగస్టు 24,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో పీజీ డిప్లమో ఇన్ బయోటెక్నాలజీ కోర్సును ప్రారంభిస్తున్నామని వర్సిటీ వీసీ, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీజీ డిప్లమో ఇన్ బయోటెక్నాలజీ కోర్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. బీఎస్సీ లైఫ్ సైన్సెస్(బోటనీ, జువాలజీ, మైక్రో బయోలజీ, బయోటెక్నాలజీ, బయోకెమిస్ట్రీ) పూర్తి చేసిన విద్యార్థులు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చని పిలుపునిచ్చారు. మారుతున్న ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా బిఎస్సీ పూర్తి చేసిన విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఈ కోర్సును డిసెంబర్ నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. పీజీ డిప్లమో ఇన్ బయోటెక్నాలజీ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులు బీటెక్ బయోటెక్నాలజీ కోర్సుతో సమానమవుతారన్నారు. దీని ద్వారా బయోటెక్నాలజీలో ఎంటెక్ లేదా ఎంఎస్ ప్రోగ్రామ్స్ చేయడానికి అర్హత సాధిస్తారని తెలిపారు. చివరి సెమిస్టర్‌లోని ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ద్వారా ప్రముఖ బయోటెక్నాలజీ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని వెల్లడించారు ఆసక్తిగల అభ్యర్థులు వివరాలకు 9000390204,8019963972 సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మాతృభాషపై పట్టు సాధించాలి

- మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్

**పొన్నూరు, ఆగస్టు 24,ప్రభాతవార్త:** విద్యార్థులు మాతృభాషపై పట్టు సాధిస్తే ఇతర భాషలు నేర్చుకోవడం సులభమవుతుందని మండల విద్యాశాఖాధికారి-1 రుద్రపాటి శోభాచంద్ అన్నారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలస్థాయిలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రుద్రపాటి శోభాచంద్ మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని తెలియజెప్పేందుకే ప్రభుత్వం తెలుగు భాషా వారోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. మండల విద్యాశాఖాధికారి-2 శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొదట పాఠశాల స్థాయిలో పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాల స్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు బుధవారం మండలస్థాయిలో పోటీలు నిర్వహించామన్నారు. మండలస్థాయిలో విజేతలను జిల్లా స్థాయికి పంపిస్తామన్నారు. జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులు గురువారం ఉదయం 10గంటలకు గుంటూరులోని పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న విద్యా భవన్‌కు చేరుకోవాలన్నారు. మండల స్థాయిలో వ్యాసరచన పోటీలో మాజేటి మనోజ్ఞ(ఎన్ఎన్‌టి పబ్లిక్ స్కూల్, పొన్నూరు), వక్తృత్వంలో వై.టీనా శ్రీనిధి(జడ్పీహెచ్ఎస్, వెల్లలూరు), పద్యధారణ పోటీలో చిన్మయి మధురిమ భార్గవి(జడ్పీహెచ్ఎస్, వెల్లలూరు), జానపద గేయాలలో జె.శ్యామ్ శ్రీ వెంకటేష్(జడ్పీహెచ్ఎస్, నిడుబ్రోలు) ప్రథమస్థానంలో నిలిచారన్నారు. వీరు గుంటూరులోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే పోటీలకు హాజరవుతారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివలక్ష్మి పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా కాత్యాయని, ఎన్.శ్రీనివాసరావు, ఉదయభాస్కర్, కె.యోగబాల, ఎస్తేరురాణి, బి.పద్మలత, అజయ్ ఘోష్‌కుమారి, భారతీదేవి వ్యవహరించారు.



# రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఇక నుండి తెనాలిలో రక్తనిల్వల కేంద్రం

**తెనాలి, ఆగస్టు 24, ప్రభాత వార్త :** అత్యవసర పరిస్థితిలో అవసరమైన గ్రూపు రక్తం కోసం విజయవాడ, గుంటూరు ప్రాంతాలకు తిరగకుండా తెనాలి పాత గవర్నమెంట్ హాస్పటల్‌లోనే రక్త నిల్వల కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ అన్నారు. గురువారం స్థానిక కొత్తపేటలోని పాత గవర్నమెంట్ హాస్పటల్ ప్రాంగణంలో తెనాలి రెడ్‌క్రాస్ సబ్ బ్రాంచ్ ఛైర్‌పర్సన్ భానుమతి ఆధ్వర్యంలో రూ.72లక్షల వ్యయంతో రక్తనిల్వల కేంద్రం ఏర్పాటుకు శంఖుస్థాపన కార్యక్రమాన్ని ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెనాలి ప్రాంతంలో అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరమైన వారికి రక్తం సరఫరా చేసేందుకు రక్తనిల్వల కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం ముదావహమన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ మాట్లాడుతూ రక్తం అవసరమైన రోగికి సంబంధిత వైద్యుడు సూచించిన గ్రూపు రక్తం అందించే విధంగా రక్త నిల్వల కేంద్రంలో తగు ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. రక్త కేంద్రం నిల్వల ఏర్పాటుకు ఎమ్మెల్యే శివకుమార్ అందిస్తున్న సహకారం పట్ల హరిప్రసాద్ హర్షం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు డాక్టర్ పావని ప్రియాంక, డాక్టర్ బి.బి.జాన్, 13వ వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత, కుర్రా శ్రీను, జవ్వాజి శ్రీను, చుండూరు సాయి, లక్ష్మణరావు, నాళం శ్రీమన్నారాయణమూర్తి పాల్గొన్నారు.



# పలు సంస్థల ఆధ్వర్యంలో చంద్రయాన్ 3విజయోత్సవ ర్యాలీ

**తెనాలి, ఆగస్టు 24, ప్రభాత వార్త :** ప్రపంచ దేశాల్లో భారతదేశ ఖ్యాతిని ఇనుమడింప చేసిన ఇస్రో శాస్త్రవేత్తల మేధో సంపత్తిని ప్రశంశిస్తూ చంద్రయాన్ 3 ప్రయోగం విజయ వంతం కావడం పట్ల గురువారం పట్టణంలో పలు విద్యా సంస్థల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నెహ్రూనికేతన్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు నారాయణం వేణుగోపాల్, కార్యదర్శి కరేటి పుల్లారావు, భాస్కర్, సాయిగణేష్, కోటేశ్వరరావు, మాజీ సైనికోద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు ఎన్.కమల కుమార్, అధ్యక్షుడు ఎం.రాజు, పసుపులేటి మోహనరావు, ఎల్ఐసి అసోసియేషన్ నాయకులు బి.పీటర్‌పాల్, కార్యదర్శి రాజశేఖర్, కల్లం శ్రీనివాసరెడ్డి, వేమూరి విజయభాస్కర్ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు. నెహ్రూనికేతన్ బాలబాలికలు పెద్ద సంఖ్యలో ర్యాలీగా పాల్గొని జాతీయ పతాకాన్ని చేబూని మేరా భారత్ మహాన్ భారత్ మాతాకి జై, జయహో ఇస్రో అంటూ నినాదాలు చేశారు. చినరావూరు పార్కు సమీపాన గల నెహ్రూనికేతనన పాఠశాలలో బయలుదేరిన ర్యాలీ గాంధీచౌక్, శివాజీచౌక్ సెంటర్లలో మానవహారాలు ఏర్పడి ఇస్రోవేత్తలను కొనియాడుతూ నినాదాలు చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని చంద్రయాన్ 3 విజయ వంతం కావడం పట్ల యువతలో స్ఫూర్తిని నింపిన ఇస్రో శాస్త్రవేత్తలను విజయాలను అభినందిస్తూ సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మకు అభినందన పత్రాన్ని అందజేశారు.



## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# సుపరిపాలనే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, ఆగస్టు 24,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజానీకానికి సుపరిపాలన అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని మాచవరం గ్రామంలో గురువారం జరిగిన గడప గడపకు



మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ఇంటింటికి తిరిగి ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. అందుకు సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్రంలో అత్యధికశాతం వున్న పేదలను సంపన్నులుగా చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నవరత్నాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. పథకాల పంపిణీలో కుల, మతాలు, పార్టీలు చూడకుండా అర్హతే ప్రమాణికంగా అందరికీ సంక్షేమ ఫలాలను అందించారన్నారు. ఇచ్చిన మాట ప్రకారంహామీలను నెరవేర్చి మాట తప్పని నేతగా చరిత్రపుటల్లో నిలిచారన్నారు. చదువు ద్వారానే అసమానతలను రూపుమాపవచ్చని నమ్మిన సీఎం జగన్ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మాధ్యమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. పేద ప్రజలకు ఇబ్బంది కలుగ కుండా ఉండేందుకే పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు ధీటుగా రూపుదిద్దిన ఎకైక సీఎం జగన్ మాత్రమేనన్నారు. రానున్న 2024ఎన్నికల్లో మళ్ళీ జగన్మోహనరెడ్డికి ప్రజలు ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంపిపి భవనం పద్మలీల, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, దేవరకొండ గోపి, కొల్లేరు శ్రీనివాసరావు, అమిరినేని సాంబిశివరావు, తాళ్ళపాలెం సర్పంచి చుండూరు వీరయ్య, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మొక్క జొన్న పంట అవకతవకలపై విచారణ

**రేపల్లె, ఆగస్టు 24, ప్రభాతవార్త :** మొక్కజొన్న పంట నష్టం నమోదులో అవకతవకలు జరిగాయని అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు జిల్లా డిప్యూటి అగ్రికల్చర్ డైరెక్టర్ యం.విజయనిర్మల తెలిపారు. గురువారం మండలంలోని బేతపూడి గ్రామ సచివాలయంలో రైతులను, అధికారులను విచారణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2023 ఏప్రిల్, మే నెలలో కురిసిన అకాల వర్షాలకు ఈ ప్రాంతంలో వేసిన మొక్కజొన్నకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలియచేశారు. పంటనష్టం జరిగిన రైతులను నమోదు చేసేందుకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను జారీ చేసిందని తెలియచేశారు. ఈ క్రాఫ్‌బుకింగ్ నమోదు చేసిన రైతు పంటలకు నష్టం జరిగితే నమోదు చేయాలని పంటనష్టం జరిగిన పొలంలో సంబంధిత రైతుతో ఫోటో తీసి నష్టం పరిహారం నమోదు చేయాలనే నిబంధన ఉందన్నారు. వ్యవసాయశాధికారులు నిబంధనలు పాటించకుండా అనర్హులైన వారితో పొలం లేకున్న ఈక్రాప్‌బుకింగ్ నమోదు లేకున్న నమోదు చేశారని నిజమైన పంటనష్టం జరిగిన రైతుల పేర్లు నమోదు చేయలేదని ఫిర్యాదులు అందటంతో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మండల వ్యవసాయశాఖాధికారులు రైతుల వద్ద నుండి లిఖితపూర్వక ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. విచారణ పూర్తయిన తర్వాత జిల్లా వ్యవసాయశాఖాధికారికి నివేదిస్తామనా న్నరు. ఈ కార్యక్రమంలో చీరాల వ్యవసాయ సహాయ సంచాలకులు ఎఫ్రాఈవో, రైతులు పాల్గొన్నారు.



# అహంకారంతో ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే కిలారి

- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ ఆరోపణ

**పొన్నూరు, ఆగస్టు 24,ప్రభాతవార్త:** అధికారాన్ని అడ్డుపెట్టుకొని అహంకారంతో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సామాన్య ప్రజలను మోసం చేశారని, అబద్దానికి మారుపేరు కిలారు వెంకట రోశయ్య అని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. రోడ్ల విస్తరణలో భవనాలు కోల్పోయిన గృహ యజమానులకు నష్టపరిహారం ఇవ్వడంలో జాప్యం చేస్తున్న నేపథ్యంలో గురువారం మునిసిపల్ కార్యాలయం ఎదుట నరేంద్రకుమార్ ధర్నా నిర్వహించారు. ఏ జీవో ప్రకారం రోడ్ల విస్తరణ చేపట్టారు. ఏ జీవో ప్రకారం నష్టపరిహారం, బాండ్లు ఇస్తున్నారని, అధికారులను నరేంద్రకుమార్ ప్రశ్నించారు. అధికారుల వద్ద సరైన సమాధానం లేక నరేంద్ర సంధించిన ప్రశ్నలకు అధికారులు నీళ్ళు నమిలారు. రోడ్ల విస్తరణ అధికారం, అహంకారంతో జరిగిందన్నారు. రాత్రికి రాత్రే మైకుల్లో ఎనౌన్స్‌మెంట్ ఇచ్చి వేకువజామునే పెద్ద పెద్ద క్రెయిన్లను తీసుకొచ్చి భయభ్రాంతులకు గురిచేసి భవనాలను ఎందుకు తొలగించాల్సి వచ్చిందో అధికారులు చెప్పాలన్నారు. రోడ్ల విస్తరణ పేరుతో జరిగిన విధ్వంసంలో భాగస్వాములైన అధికారులు జైలుకు పోక తప్పదన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య రోడ్డు విస్తరణ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వికృత ఆనందం పొందుతున్నారన్నారు. కొందరు అధికారులు తమ పరిధి దాటి వ్యవహరించారని, ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకొనే అధికారులకు చట్టం పరిధికి లోబడి పనిచేయాల్సిన బాధ్యత లేదా? అని ప్రశ్నించారు. రోడ్డు విస్తరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు, పురపాలక సంఘం కౌన్సిల్ తీర్మానాలు తదితర అంశాలకు సంబంధించిన వివరాలను తెలుసుకోవాలని గత రెండున్నర గంటలుగా ప్రయత్నిస్తున్నా సరైన సమాధానం చెప్పే పరిస్థితి మునిసిపాలిటీలో లేదన్నారు. భవనాలను కూల్చేసి 15రోజులు అవుతున్నా పూర్తిస్థాయిలో బాధితులకు నష్టపరిహారం అందించలేదన్నారు. విడదల వారీగా నష్టపరిహారాన్ని చెల్లిస్తూ బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆక్షేపించారు. టిడిపి హయాంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి తెచ్చిన నిదులు రూ.25కోట్లు తప్ప కొత్తగా ఒక్కరూపాయి నిధులు తేకుండా భవనాలను కూల్చారన్నారు. గతంలో తమ హయాంలో తెచ్చిన నిధులతోనే రోడ్డు, డ్రైనేజి పనులు చేయాలని ప్రభుత్వ అనుమతి కోసం ఎదురుచూస్తున్నామని అధికారులు చెప్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి నిధులు తేవడం చేతకాని ఎమ్మెల్యే కిలారికి భవనాలు కూల్చి ప్రజలను ఇబ్బందులు పాలు చేసే అర్హత ఎక్కడుందని ప్రశ్నించారు. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభానికి ముందు ఇంటింటికి తిరిగి నన్ను నమ్మండి, నేను న్యాయం చేస్తానని చెప్పిన ఎమ్మెల్యే కిలారి ఇప్పటి వరకు పరిహారం అందించలేకపోయారన్నారు. ఎమ్మెల్యే కిలారి పొన్నూరు పట్టణంలో రోడ్డు పక్కన ఉన్న భవన యజమానులపై కక్ష తీర్చుకున్నారన్న అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. భూములు, భవనాలు కోల్పోతున్న బాధితుల కన్నీళ్ళు మీద ఎంత పెద్ద రోడ్డు వేస్తే ప్రయోజనం ఏంటని నరేంద్ర ప్రశ్నించారు. బాధితులకు అండగా ఉండి వారికి జరుగుతున్న అన్యాయంపై టిడిపి పోరాడుతుందని చెప్పారు. సమావేశంలో ఆకుల సాంబశివరావు, లక్ష్మీనారాయణచౌదరి, బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, బండారు వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# చంద్రన్న మినీ మ్యానిపెస్టోలో ఆరు అంశాలపై ప్రచారం

**తెనాలి, ఆగస్టు 24, ప్రభాత వార్త :** భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని గుడివాడ గ్రామంలో గురువారం భవిష్యత్ గ్యారెంటీ ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. సూపర్6 అంశాలైన మహిళల ప్రయోజనాలు చేకూర్చే విధంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లు, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం, చదువుకునే పిల్లలు ఎంత మంది ఉంటే అంత మందికి ఆర్థిక భరోసా, రక్షిత మంచినీరు కార్యక్రమాలపై ప్రతి ఇంటికి వెళ్ళి కరపత్రాలు పంచుతూ తెలుగుదేశం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు కావూరి చంద్రమోహన్, గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి ఆత్మీయ స్వాగతం

**తెనాలి, ఆగస్టు 24, ప్రభాత వార్త :** పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు ఎమ్మెల్యే కొటారు అబ్బయ్యచౌదరి గురువారం తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ నివాసానికి వేంచేశారు. రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జునతో కలసి వచ్చిన అబ్బయ్యచౌదరికి ఎమ్మెల్యే శివకుమార్ సాదర స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి అంశాలను ఈ సందర్భంగా నాయకులు ముచ్చటించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అబ్బయ్యచౌదరిని ఘనంగా సత్కరించారు.



# భగవాన్ వెంకయ్య సూక్తులు సమాజానికి తోడ్పాటునిచ్చే అంశాలు

ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, ఆగస్టు 24, ప్రభాత వార్త :** ఆకలిగొన్న వారికి అన్నం పెట్టయ్యా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవయ్యా అంటూ భగవాన్ వెంకయ్య భక్తులకు ప్రబోదించిన సూక్తులు సమాజంలో సేవా దృక్పదానికి తోడ్పాటునిచ్చే అంశాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మండలంలోని జాగర్లమూడి గ్రామంలో భగవాన్ వెంకయ్యస్వామి మందిరంలో ఆయన ఆరాధన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వెంకయ్యస్వామి భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అవాంతరాలను అధిగమించుకుంటూ అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్నాం

ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, ఆగస్టు 24, ప్రభాత వార్త :** కరోనా వంటి విఫత్తుకర పరిస్దితులను అధిగమించుకుంటూ ప్రజలకు అవసరమైన సంక్షేమ సేవలతో పాటు అభివృద్ధికి తగు ప్రాధాన్యం కల్పిస్తూ ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మండలంలోని కొలకలూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం 4వ రోజుగా గ్రామంలోని రథం సెంటర్ నుంచి ఎమ్మెల్యే శివకుమార్ ప్రారంభించారు. ఆయన వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, మండల వైఎస్ ఎంపిపి కోడూరి స్వప్నరమేష్, గ్రామ ఎంపిటిసి 1 దోసపాటి నాగదేవిక, ఎంపిటిసి 2 కాళిశెట్టి ఫణికుమార్, ఎంపిటిసి 4 చక్కా సీతమ్మ తదితర పార్టీ శ్రేణులు వెంట రాగా ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం ద్వారా ఆ కుటుంబాలకు అందుతున్న సంక్షేమ వివరాలు తెలుసుకుంటూ గడప గడపకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# ఎస్‌వి రంగారావు జీవిత కాల పురస్కారానికి ఎంపికైన ఆళ్ళ

**తెనాలి, ఆగస్టు 24, ప్రభాత వార్త :** హైదరాబాద్‌కు చెందిన అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ప్రతిష్టాత్మకంగా అందించే ఎస్.వి.రంగారావు జీవితకాల సాఫల్య పురస్కారంలో 2023కు పట్టణానికి చెందిన కవి, రచయిత, ఆర్టీసి కండెక్టర్ ఆళ్ళ నాగేశ్వరరావును ఎంపిక చేసినట్లుగా ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్.సరోజనమ్మ పంపిన ధృవీకరణ పత్రాన్ని గురువారం ఆళ్ళ నాగేశ్వరరావుకు అందుకున్నారు. గత నాలుగు దశాబ్దాలుగా ఆళ్ళ నాగేశ్వరరావు సాహితీ రంగానికి చేస్తున్న సేవలను గుర్తించి పురస్కారాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. గుంటూరు 2 డిపోలో వృత్తిపరంగా ఆర్టీసి కండెక్టర్‌గా గత 25సంవత్సరాలుగా పని చేస్తున్న ఆళ్ళ నాగేశ్వరరావు ప్రవృత్తి పరంగా సాహితీ రంగంలో విశేష కృషి చేస్తూ అనేక అవార్డులను సొంతం చేసుకున్నారు. కాగా ఈనెల 27న హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఆళ్ళ నాగేశ్వరరావుకు ఎస్.వి.ఆర్.జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందించనున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. కాగా ఆళ్ళకు లభించిన ప్రతిభా పురస్కారం పట్ల పట్టణంలోని పలువురు సాహితీ వేత్తలు, విద్యా సాహితీ సంస్థల నిర్వాహకులు తమ హర్షం వెలిబుచ్చారు.




# యూనిమేటర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

**కొల్లిపర,అగష్టు 23 ప్రభాతవార్త:** యానిమేటర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని యానిమేటర్ల ఉద్యోగుల సంఘం సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు దండా లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.కొల్లిపర యానిమేటర్స్ మండల సమావేశం సామ్రాజ్యం అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యానిమేటర్లకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలని,యానిమేటర్లకు పెట్టిన మూడు సంవత్సరాల కాల పరిమితి 45 సంవత్సరాల వయో పరిమితి తక్షణమే రద్దు చేయాలని కోరారు.స్వయం సహాయక గ్రూపులలో జరిగిన అవకతవకలకు ప్రతిదానికి యానియేటర్లను బాధ్యులుగా చేయటం సరికాదన్నారు.రాజకీయ వేదింపులు ఆపాలని కోరారు,యానిమేటర్లజీతాన్ని వారి పర్సనల్ ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేసారు.రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్ ఇవ్వాలని..ప్రమాద భీమా అమలు చేయాలని కోరారు.ఈ నెల 3 నుంచి 30 వరకు జరిగే జీవుజాత కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యానిమేటర్లకు విజ్ఞప్తి చేసారు.యానిమేటర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి వి.విజయలక్ష్మీ మాట్లాడుతూ క్వాలిఫికేషన్ బట్టి సిసిలుగా పదోన్నతి కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యానిమేటర్ల నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగింది.నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా సామ్రాజ్యం,స్వాతి,కోశాధికారిగా శియోను,ఉపాధ్యక్షులుగా సువార్త,సహాయ కార్యదర్శిగా నాగదుర్గా,దాసు,సంఘం గౌరవ అధ్యక్షులుగా కోటా చంద్రశేఖర్‌లను ఏకగ్రీవంగా ఉన్నుకోవటం జరిగింది.అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపిడిఓ చంద్రమోహన్,ఎపిఎం ప్రియదర్శినికి ఇవ్వటం జరిగింది.



# చంద్రయాన్..3 సఫలీకృతం కావటంతో మిఠాయిలు పంపిణీ చేసిన విద్యార్థులు

**కొల్లిపర,అగష్టు 23 ప్రభాతవార్త:** చంద్రయాన్..3 సఫలీకృతం కావటంతో మండబల పరిధిలోని మున్నంగి ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు గురువారం శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతూ ర్యాలీ నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేసారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాము,ఉపాధ్యాయులు సోమరౌతు లక్ష్మీకమల,లక్ష్మీభార్గవి తదితరులు పాల్గొన్నారు.



# బినామీలకు ఎన్ఎస్పీ కాలనీలోని క్వార్టర్స్

**- నామమాత్రపు అద్దెలు - ప్రభుత్వ ఆదాయానికి గండి**

**కారంపూడి, ఆగస్టు 24 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని ఎన్ఎస్పీ కాలనీలో ఉన్న క్వార్టర్స్‌ను బినామీలకే అధికారులు కేటాయిస్తున్నారు. ఎన్ఎస్పీ కుడి కాలువ పనుల సమయంలో సిబ్బంది నివాసముండేందుకు జల వనరుల శాఖాధికారులు క్వార్టర్స్‌ను నిర్మించారు. పనులు పూర్తయిన తరువాత క్వార్టర్స్ అధికారులు ఆధీనంలోకి వచ్చాయి. క్వార్టర్స్‌ను ఏ, బీ, సీ బ్లాకులుగా కేటాయించి సిబ్బందికి మాత్రమే తక్కువ అద్దెకు ఇవ్వాలని ఆదేశాలున్నా అధికారులు మాత్రం ఇష్టానుసారంగా బయట వ్యక్తులకు అద్దెలకు ఇస్తున్నారు. పట్టణంలో నివాస గృహాలున్నా కాలనీలో తక్కువ అద్దెకు వస్తున్నాయని తీసుకోవడం జరుగుతోంది. తక్కువ అద్దెలకు తీసుకొని ఎక్కువ అద్దెలకు బినామీలకు అంటగడుతున్నారు. ఎన్ఎస్పీ అధికారులకు మాత్రం నామమాత్రపు అద్దెలు చెల్లిస్తున్నారు. దీనిపై అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడం కారణంగా అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాలనీలో బినామీలే ఎక్కువగా నివాసాలు ఉంటున్నారని పలువురు తెలుపుతున్నారు. అద్దెలు వస్తున్నప్పటికీ ఎన్ఎస్పీ కాలనీలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడం లేదు. వచ్చిన కాడికి వచ్చినట్టు దండుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. కాలనీ అభివృద్ధి గురించి ఏనాడూ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ఎన్ఎస్పీ అధికారులు కాలనీలోని క్వార్టర్స్‌ను పరిశీలించి బినామీలను తొలగించి చిరు ఉద్యోగులకు అందుబాటులో ఉండేలా క్వార్టర్స్‌ను కేటాయించాలని పలువురు కోరుతున్నారు.



**పట్టపగలే వీధిలైట్లు.....**విద్యుత్ చౌర్యం నేరం.. విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని విద్యుత్ అధికారులు చెబుతున్నప్పటికీ ఎన్ఎస్పీ కాలనీలో మాత్రం పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. దీనిపై అధికారుల పర్యవేక్షణ కొరవడినట్లు స్పష్టంగా తెలుస్తోంది. కాలనీలో మొత్తంలో ఉన్న వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. వీటిని ఆపాలనే ఆలోచన ఎన్ఎస్పీ అధికారులకు కూడా కలగకపోవడం శోచనీయం.

# సచివాలయాల్లో సిబ్బంది కొరత

**- వైఎస్ఆర్ చేయూత పథకానికి తూట్లు- ఇబ్బందులు పడుతున్న మహిళలు**

**కారంపూడి, ఆగస్టు 24 ప్రభాతవార్త:** గ్రామ సచివాలయాలకు సిబ్బంది కొరత ఏర్పడింది. మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉండగా 12 సచివాలయాల ద్వారా సిబ్బంది సేవలందించే వారు. ఐదుగురు గ్రేడ్-1 ఉద్యోగులు సచివాలయాలకు కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్నారు. సచివాలయానికి 11 మంది సిబ్బందిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇటీవల జరిగిన బదిలీలలో సిబ్బంది వెళ్లడంతో సచివాలయాలు బోసిపోయినట్లు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం మహిళల కోసం చేయూత పథకాన్ని ప్రవేశపెట్టడంతో సచివాలయాల్లో డిజిటల్ వెల్ఫేర్ అసిస్టెంట్లు లేకపోవడంతో మహిళలు సచివాలయాల చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారు. గతంలో కులం, ఆదాయం ధృవ పత్రాలను రెవెన్యూ శాఖాధికారులు అందించేవారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశాక కులం, ఆదాయం ధృవీకరణ పత్రాలు సచివాలయాల ద్వారానే తీసుకోవాలని చెప్పడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 12 సచివాలయాలకు ఐదుగురు మాత్రమే డిజిటల్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రమైన కారంపూడిలో 500 మంది మహిళలు వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా లబ్ధి పొందనున్నారు. సిబ్బంది లేకపోవడంతో చేయూత పథకం అందుతుందో లేదోనన్న ఆందోళనలో పడ్డారు. చేయూత పథకానికి మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉండడంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో లబ్ధిదారులు ఉన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సచివాలయాలకు డిజిటల్ వెల్ఫేర్ అసిస్టెంట్లను నియమించాలని మహిళలు కోరుతున్నారు.




# ముస్లింలు ఆందోళన

**మాచర్ల, ఆగస్టు 24 ప్రభాతవార్త:** తాము ఏర్పాటు చేసుకున్న మసీదు గేటును తొలగించారంటూ పట్టణంలోని నెహ్రూనగర్‌లో గల మసీదు పెద్దలు గురువారం ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న సీఐ సమీవుల్లా అక్కడకు చేరుకున్నారు. మసీదుకు చెందిన గేటును అక్రమంగా తొలగించారని, తమకు న్యాయం చేయాలని ముస్లింలు కోరారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని సీఐ హామీ ఇవ్వడంతో ముస్లింలు ఆందోళన విరమించారు.



# ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు

**మాచర్ల, ఆగస్టు 24 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనల పర్వం కొనసాగుతూనే ఉంది. గురువారం పట్టణంలోని అబ్దుల్ కలాం సేవా సమితి కార్యాలయంలో పలువురు ప్రముఖులు చంద్రయాన్-3 విజయవంతంపై ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. చంద్రుడు దక్షిణ ధృవంపై చంద్రయాన్ ల్యాండ్ చేసి చరిత్ర సృష్టించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు పాషావలి, రిటైర్డ్ డిప్యూటి డీఈవో గాదె రామకృష్ణారావు, ప్రతిభ, పలనాడు కళాశాల డైరెక్టర్ పఠాన్ నాగూర్‌వలి, రఘువర్ధన్, ఎస్‌కే జాకీర్‌హుస్సేన్, ఉప్పుతోళ్ల అంజిబాబు, ప్రమోద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలు

**గురజాల, ఆగస్టు 24 ప్రభాతవార్త:** పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో గురువారం న్యాయవాదులు చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలు జరిపారు. జై భారత్.. జై ఇస్రో అంటూ నినాదాలు చేశారు. స్వీట్లు పంచిపెట్టి ఇస్రో శాస్త్రవేత్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జానీబాషా, న్యాయవాదులు చల్లా రామిరెడ్డి, కెవి నాగార్జున, కలివెల ప్రభుదాసు, హరిసత్యనారాయణ, శ్రీనివాసరావు, పూర్ణారెడ్డి, శ్యామలాదేవి, హుస్సేన్‌ఖాన్, కోటేశ్వరరావు, లింగరాజు, సురేష్, తిరుమలేశ్వరరావు, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# అదాలత్‌పై సమీక్షా సమావేశం

**గురజాల, ఆగస్టు 24 ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా కోర్టు హాలులో గురువారం వచ్చే నెలలో జరగనున్న లోక్ అదాలత్‌పై న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, స్థానిక పదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న, రాజీపడదగిన కేసులపై చర్చించారు. సెప్టెంబరు 9వ తేదీన కోర్టు హాలులో లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని న్యాయవాదులను, పోలీసు అధికారులను కోరారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు వెంకటశేషాద్రి, షర్మిళ, సబ్‌కోర్టు ఏపీపీ వీరభద్రుడు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జానీబాషా, న్యాయవాదులు చెన్నకేశవరావు, ప్రభుదాసు, కోటేశ్వరరావు, జ్ఞానసుందరి, ప్రసాదరావు, శ్రీనివాసరెడ్డి, పోలీసు అధికారులు, అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

# బస్సుయాత్రను జయప్రదం చేయండి

**క్రోసూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ కార్యవర్గ సభ్యులు బైరాపట్నం రామకృష్ణ కోరారు. ఆగస్టు 27న నరసరావుపేటలోకి సిపిఐ బస్సు యాత్ర చేరుతుందన్నారు. గురువారం మండల కేంద్రమైన క్రోసూరులో సిపిఐ బస్సు యాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆధ్వర్యంలో బస్సు యాత్ర విశాఖపట్నంలో ఆగస్టు 17న ప్రారంభమైందన్నారు. సెప్టెంబర్ 8న తిరుపతిలో జరిగే బహిరంగ సభతో యాత్ర ముగుస్తుందన్నారు. అన్ని ప్రాంతాలలో బస్సు యాత్ర విస్తృతంగా పర్యటిస్తుందన్నారు. పల్నాడులోని ఏడు నియోజకవర్గాల పార్టీ శ్రేణులు, ప్రజలు, కార్మికులు బస్సు యాత్ర బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా టిడిపి కార్యకర్తకు రూ 10వేలు ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట, ఆగస్టు24, ప్రభాతవార్త:** నమ్ముకున్న వారికి అండగా ప్రత్తిపాటి ఫౌండేషన్ పనిచేస్తుందని టిడిపి నాయకులు అన్నారు. ఇటీవల కాలంలో 17వ వార్డుకు చెందిన టిడిపి నాయకుడు మచ్చా వెంకటేశ్వర్లు ప్రమాదానికి గురిఅయ్యారు. ప్రమాదంలో ఆయన కాలుకి గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా రూ 10వేలు ఆయనకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండా వీరయ్య, యూనిట్ ఇంచార్జ్ మద్దుమాల రవి, యూనిట్ ఇంచార్జి పిల్లి లెనిన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు శానం శ్రీనివాసరావు, 17వ వార్డు ప్రెసిడెంట్ వడ్డాని సుబ్బారావు, బూత్ కన్వీనర్ వాసిమళ్ల రాజేష్, మరియు వార్డు నాయకులు పాల్గొన్నారు.



## ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటిన్లకు విశేష స్పందన

**చిలకలూరిపేట, ఆగస్టు24, ప్రభాతవార్త:**

పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు అన్నక్యాంటిన్లకు పేదలనుంచి, కార్మికులనుంచి విశేష స్పందన లభిస్తుంది. పేదలకోసం , కార్మికులకోసం మాజీమంత్రి ప్రత్తిపాటి తన స్వంత ఖర్చుతో గత 2నెలలుగా పట్టణంలోని గడియారస్థంభం సెంటర్, నరస రావుపేట సెంటర్ వద్ద మొబైల్ అన్నక్యాంటిన్ల ద్వారా నిరుపేదలకు, యాచకులకు, కార్మికులకు ఆకలి తీరుస్తున్నారు.

ఎక్కడా రాజీపడకుండా అన్న క్యాంటిన్లలో నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నారు. కాగా గురువారం ఈ రెండు అన్నక్యాంటిన్ల ద్వారా 952మందికి భోజన సదుపాయం కల్పించారు. ఈ క్యాంటిన్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తమ సేవలు అందిస్తున్నారు.



## జాతీయస్థాయి కుంగ్‌ఫూ,కరాటే పోటీలలో ఆర్‌విఎస్‌సివిఎస్ విద్యార్థికి పతకాలు

**చిలకలూరిపేట, ఆగస్టు24, ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని మలప్పురం జిల్లా కుట్టిపురం చిల్డ్రన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో జరిగిన జాతీయ స్థాయి కుంగ్‌ఫూ, కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో స్థానిక ఆర్‌విఎస్‌సివిఎస్ ఇంగ్లీష్‌మీడియం విద్యార్థి నామా షణ్ముఖేష్ స్పారింగ్ విభాగంలో బంగారుపతకం, కటా విభాగంలో రజిత పతకం సాధించాడు. కాగా గురువారం స్కూల్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల సెక్రటరిఅండ్ కరస్పాండెంట్ మైలవరపు శివానందకుమార్, మరియు ప్రిన్సిపల్ షేక్ గౌస్, అధ్యాపక బృందం పాల్గొని షణ్ముఖేష్‌ను అభినందించారు.



## ఇస్రో విజయానికి మద్దతుగా హగన్‌పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ర్యాలీ

**చిలకలూరిపేటటౌన్, ఆగస్టు24, ప్రభాతవార్త:** మండలంలోని మిట్టపాలెం గ్రామంలో చంద్రయాన్3 విజయవంతం సందర్భంగా హగన్ హైస్కూల్ విద్యార్థులు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హగన్ హైస్కూల్ కరస్పాండెంట్ ఎన్ సాల్మన్‌రాజు మాట్లాడుతూ చంద్రయాన్3 విజయవంతం కావడం మన దేశానికే గర్వకారణమని, ఇది చంద్రునిపై అనేక గొప్ప ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని అన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ విద్యార్థులతో పురవీధులలో భారీ ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులతో పాటు వారి తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు పాల్గొని శుభాకాంక్షలు తెలియచేశారు.




## పట్టణంలో పలుచోట్ల రోడ్లను, కల్వర్టర్ల పరిశీలన

**చిలకలూరిపేట, ఆగస్టు24, ప్రభాతవార్త:**

పట్టణంలో పలుచోట్ల మెయిన్‌రోడ్లలోని ప్యాచ్‌వర్క్‌లను అదేవిధంగా 28వ వార్డులో డ్రైనేజీలను, కళామందిర్ సెంటర్, అడ్డరోడ్ సెంటర్, గడియారస్థంభం సెంటర్, శారదా హైస్కూల్ రోడ్డు, కళ్యాణి సెంటర్ నందు రవాణాకు ఇబ్బందికరంగా ఉన్నటువంటి మెయిన్‌రోడ్లలోని ప్యాచ్‌లను గురువారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, స్టేట్ మైనారిటి సెల్ డైరెక్టర్ దరియావలి, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణలు, ఎఈ జ్యోతిలు పరిశీలించారు.



## ప్రభుత్వ వైద్యశాలలో రక్తదానం

**సత్తెనపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** నేషనల్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఛైర్మన్ షేక్.సమీర్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో రక్తదానం చేశారు. హాస్పటల్ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కొత్త రామకృష్ణ సమీర్‌కు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ సత్తెనపల్లిలో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. 20 మంది యువకులు ఈ సందర్భంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు, చందులూరి నరసింహారావు, సమీర్, వెంకటేష్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు డాక్టర్ అరవింద్‌బాబు పరామర్శ

**నరసరావుపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో మృతిచెందిన వాకి కుటుంబాలను నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు గురువారం పరామర్శించారు. అయ్యప్ప కాటన్ అధినేత పొట్టి నరసింహారావు ఆకస్మికంగా మృతిచెందారు. సమాచారం తెలుసుకొని పట్టణంలో నివాసం ఉంటున్న వారి ఇంటికి వెళ్ళి డాక్టర్ అరవింద్‌బాబు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. వారి కుటుంబాన్ని ఈ సందర్భంగా ఓదార్చారు. అదే విధంగా పార్టీ నాయకులు అబ్బూరి వెంకటరావు కుమారుడు అబ్బూరి శ్రీకాంత్ అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పెదరెడ్డిపాలెం గ్రామ నాయకుల కుటుంబంలో ఇటువంటి విషాదం కలగడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# చంద్రయాన్ 3 విజయోత్సవ సంబరాలు

**వినుకొండ, ఆగస్టు24, ప్రభాతవార్త:** మండలంలోని విఠంరాజుపల్లి గ్రామంలోని శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో చంద్రయాన్ 3 విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హిమాలయ గురూజీ పాల్గొని కేక్ కట్ చేసి భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురూజీ లఘు సందేశాన్ని అందించారు. భారతదేశం ప్రపంచంలోనే శాస్త్ర సాంకేతిక రంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. ఇస్రో శాస్త్రవేత్తల కృషిని అభినందించారు. మరింత పురోభివృద్ధి దిశగా పయనించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పెండ్యాల రమేష్, తాతా రమేష్, దాల్ మిల్లర్స్ ఏ. ప్రవీణ్, అశోక్‌రెడ్డి, మునిరెడ్డి, ఆశ్రమ మహిళా బృందం తదితరులు పాల్గొన్నారు.



**విద్యార్థులు ర్యాలీ....**పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. జయహో భారత్, సాహో ఇ స్రో అంటూ హర్షధ్వానాలు పలికుతూ ప్రధాన కూడళ్ళ వద్ద ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. నాగలక్ష్మి, ఉపాధ్యాయులు సిద్దిక్, చంద్రశేఖర్, పట్టాభి రామారావు, ధన కోటేశ్వరరావు, ఎం. రమాదేవి, ఆర్. నాసరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా కరపత్రాలు పంపిణీ

**వినుకొండ, ఆగస్టు24, ప్రభాతవార్త:** రాష్ట్రం అభివృద్ధి చెంది అగ్రగామిగా నిలవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఆ పార్టీ మహిళా నాయకులు అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని 31వ వార్డు రెడ్డినగర్ నందు ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేశారు. మహాశక్తి పథకం ద్వారా 18 ఏళ్ళు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద రూ. 1500, తల్లివందనం పథకం ద్వారా ఎంత మంది ఉంటే అంతమంది పిల్లలకు ఏడాదికి రూ. 15000 చొప్పున అలాగే దీపం పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు తెదేపా అమలు చేయనుందని ప్రజలకు వివరించారు. సైకో పాలనలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని సైకిల్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పలు విమర్శలు చేశారు. కార్యక్రమంలో సొదాగర్‌జానీ, కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, మన్యం ఆదిలక్ష్మి, సుబ్బులు, చౌడమ్మ, లక్ష్మి, ఈశ్వరమ్మ, శివకుమారి, రమణమ్మ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యమిత్ర కాకాని అప్పారావుకు ఘన సన్మానం

**వినుకొండ, ఆగస్టు24, ప్రభాతవార్త:**

స్థానిక తిరుమల నర్సింగ్ హోమ్ నందు ఆరోగ్యమిత్ర కాకాని అప్పారావు అందిస్తున్న అత్యుత్తమ సేవలను గుర్తించి ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సేవా ఆరోగ్య మిత్ర, ప్రశంసాపత్రం, ప్రోత్సహక బహుమతి రూ. 5వేలు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా తిరుమల నర్సింగ్ హోమ్ మేనేజింగ్ పార్ట్‌నర్ కూరపాటి అప్పిరెడ్డి, సిబ్బంది ఆయన్ను శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అప్పారావుకు అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నతి పథకం ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి శిక్షణ

**వినుకొండ, ఆగస్టు24, ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 100 రోజులు పని పూర్తి చేసుకొని 10 తరగతి, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ పాస్/ఫెయిల్ అయిన యువతకు ఉన్నతి పథకం కింద ఆటోమేటిక్ ప్రొడక్ట్ డిసైన్ లీడ్ ఇంజనీర్, ఆటోమేటిక్ క్యాడ్ టెకి న్షియన్, సేల్స్ సూపర్ వైజర్, హోటల్ మేనేజ్‌మేంట్, ఇన్వెంటరీ క్లర్క్, కస్ట మర్ కేర్ ఎగ్జిక్యూటివ్, డేటా ఎంట్రీ లాంటి కోర్సుల్లో ఉచిత శిక్షణ, ఉపాధి కల్పించడం జరుగుతుందని పథక సంచాలకులు హరిహరనాద్ డిఆర్‌డిఏ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వివరాలకు 77318822570, 8886524997,8008933208 సంప్రదించాలని పేర్కొన్నారు.

# అస్తవ్యస్థంగా తహశీల్దార్ కార్యాలయం

**సత్తెనపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** తహశీల్దార్ కార్యాలయం అస్తవ్యస్థంగా మారింది. కార్యాలయానికి వచ్చే వారికి నిత్యం సమస్యలు ఎదురవుతున్నాయి. కార్యాలయం పూర్తి మురికికూపంగా మారినా పట్టించుకునేవారే లేకుండా పోయారు. కార్యాలయ ఆవరణలో పరిసరాలు శుభ్రంగా లేవు. గోతులు తీసి ఎక్కడివి అక్కడే వదిలివేశారు. ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలకు కనీసం మౌలిక వసతులు లేకుండా పోయాయని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా వసతులు కల్పించాలని వారు కోరుతున్నారు.

# సరస్వతీ శిశుమందిర్‌లో తెలుగుభాషా దినోత్సవం

**పెదకూరపాడు, ఆగస్టు 24 ప్రభాతవార్త :** తెలుగుబాషా దినోత్సవాన్ని సరస్వతీ శిశుమందిర్‌లో గురువారం నిర్వహించారు. పెదకూరపాడు నియోజకవర్గ స్థాయి ప్రతిభ పరీక్షలకు పెదకూరపాడు, అమరావతి, క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ మండలాల్లోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. తెలుగు ఉపాధ్యాయులు రాగిపాటి మార్బుల్ జిల్లా కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి ఎ.ప్రసాదరావు హాజరై విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా తెలుగుబాష గొప్పతనాన్ని వివరించారు. జిల్లా కోఆర్డినేటర్ రాగిపాటి మార్బుల్ మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి తెలుగుబాష కొరకు చేసిని కృషిని తెలియజేశారు. ఈ నెల 26న నరసరావుపేటలో జరిగే జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో విద్యార్థులు పాల్గొనాలని వారు కోరారు.

# చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలు

**పెదకూరపాడు, ఆగస్టు 24 ప్రభాతవార్త :** పెదకూరపాడు జెడ్పీహైస్కూల్‌లో చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు జయహో భారత్ మేర భారత్ మహాన్ భారతీయుడైనందుకు గర్వించు అంటూ నినాదాలు చేశారు. హెచ్‌ఎం కె.వి.రమణ మాట్లాడుతూ చంద్రుని యొక్క దక్షణ ధృవంపై విక్రమ్ లాండర్ సురక్షితంగా దిగడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇది సాధించిన తొలి దేశం భారత్ అని అన్నారు. ఇస్రో ఛైర్మన్ సోమ్‌నాథ్ టీమ్‌కు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఇస్రో అంగారకుడు, శుక్ర గ్రహాలపై పరిశోధన కొనసాగించనున్నట్లు ఆయన తెలిపారు.

**సెయింట్‌ఆన్స్ పాఠశాలలో...**సెయింట్‌ఆన్స్ పాఠశాలలో విక్రమ లాండర్ విజయవంతంగా జాబిల్లిపై దిగిన విధానాన్ని విద్యార్థుల కళ్ళకు కట్టినట్లు వివరించారు. విజయ పతాకాలతో వారు జయహో ఇస్రో, జయహో చంద్రయాన్ అంటూ నినాదాలు చేశారు. ఇస్రో శాస్త్రవేత్త సోమ్‌నాథ్ చేసిన కృషిని వివరించారు. భారతచరిత్రలో జాబిల్లి యాత్ర ఏ దేశం చేరుకోని లక్ష్యాన్ని సాధించిందన్నారు.

R.V.R. & J.C. COLLEGE OF ENGINEERING [Autonomous]
Chandramoulipuram, Chowdavaram, Guntur Dt-522019, Approved by AICTE, Permitted by Govt. of AP
Affiliated to ANU :: Non-minority institution :: NAAC 'A+' Grade
B.Tech., Courses Accredited by NBA - CSE, INF, EEE, MEC & CHE from 2021-22 to 2023-24; CIV & ECE from 2022-23 to 2024-25
Website: rvrjcce.ac.in; Ph:0863-2288201

ADMISSION NOTIFICATION FOR FIRST YEAR B.TECH CATEGORY-B SEATS UNDER MANAGEMENT QUOTA

Applications are invited from eligible candidates for admission into First Year B.Tech., Category-B seats under Management Quota for the academic year 2023-24 for the following courses.

| B.Tech Course | Chemical | Civil | CSE | CSB | CSD | CSM | CSO | ECE | EEE | IT | ME |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Sanctioned intake | 60 | 120 | 180 | 60 | 180 | 180 | 60 | 180 | 120 | 120 | 120 |
| Category-B Seats under Management Quota | 18 | 36 | 54 | 18 | 54 | 54 | 18 | 54 | 36 | 36 | 36 |

Interested candidates are advised to login to the web-portal https://cets.apsche.ap.gov.in and register their names for admission into the above Category-B seats under Management Quota on or before 06-09-2023.

Chowdavaram,
24-08-2023.

Sd/-
SECRETARY & CORRESPONDENT

# ప్రతిభావంతులైన విఐటి విద్యార్థుల వైపే దేశంలోని ప్రముఖ కంపెనీల చూపు

-డాక్టర్ జి.విశ్వనాధన్

**మంగళగిరి, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ప్రతిభావంతులైన విఐటి విద్యార్థుల వైపే దేశంలోని ప్రముఖ కంపెనీల చూపు ఉందని చాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాధన్ అన్నారు.విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో గురువారం ప్లేస్‌మెంట్స్,ఉన్నత విద్యలో విద్యార్థులు సాధించిన విజయాలపై అభినందన కార్యక్రమాని ్ని నిర్వహించారు .కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విఐటి వ్యవస్థాపకులు చాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాధన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి కేరియర్ డెవలప్‌మెంట్ సెంటర్ దోహదపడుతుందన్నారు.ట్రైనింగ్ ్స,నైపుణ్యాభివృద్ధికి వివిధ రకాల కోర్సుల్లో శిక్షణ ఇప్పిండంలో



కేరియర్ డెవలప్‌మెంట్ సెంటర్ విద్యార్థులకు అండగా ఉంటూ దేశ, విదేశాల్లో అగ్రశ్రేణి కంపెనీల్లో ఉద్యోగం సంపాదించడానికి విద్యార్థులకు సహాయం చేస్తుందని తెలిపారు.అర్హులైన విద్యార్థిని విద్యార్థులకు 100శాతం అకడమిక్,హాస్టల్ ఫీజ్ లతోపాటు ప్రాధమిక వైద్య ఖర్చులను విఐటి యాజమాన్యమే భరిస్తుందని చెప్పారు.ఈఏడాది ఈ స్టార్ ్స కార్యక్రమం ద్వారా చదువుకున్న విఐటి విద్యార్థుల్లో 100మంది,విఐటి-ఏపి విశ్వవిద్యాలయ విద్యార్థుల్లో 90శాతం మంది జాతీయ,బహుళజాతి కంపెనీల్లో ఉద్యోగాలను సాధించారని తెలియజేశారు.విఐటి డైరెక్టర్ కెరిర్ డెవలప్‌మెంట్ డాక్టర్ శామ్యూల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్లేస్‌మెంట్ సెల్ విద్యార్థులకు వారి కోరు ్స ముగిసిన తర్వాత వారికి నచ్చిన కంపెనీల్లో ఉద్యోగం పొందేందుకు అనేక రకాల అవకాశాలను అందించడానికి కట్టుబడి ఉందన్నారు.ప్రతి సంవత్సరం రిక్రూటింగ్ కంపెనీలు కా ్యంపస్‌కు వచ్చి విస్తృత శ్రేణి ఉద్యోగ అవకాశాల కోసం ప్లేస్‌మెంట్ ప్రక్రియ ప్రారంభిస్తాయని,చాల మంది విద్యార్థులు సూపర్ డ్రీమ్ (సంవత్సరానికి 10లక్షలకు పైగా జీతం డ్రీమ్ ఆఫర్‌లతో ఉద్యోగాలను సాధిస్తారని తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సంస్థలు ప్రాంగణ ఎంపికల్లో విఐటి విద్యార్థులనే అధికంగా ఎంపిక చేస్తున్నాయని వివరించారు.2022-2023లో విఐటి ప్రాంగణ ఎంపికల్లో 900కంపెనీలు దాదాపు 14500ప్లేస్‌మెంట్ ఆఫర్‌లను అందించగా, అందులో దాదాపు 4500మంది విద్యార్థులు సూపర్ డ్రీమ్ (సంవత్సరానికి 10లక్షలకు పైగా జీతం,3500మంది విద్యార్థులు సంవత్సరానికి 6లక్షలకు పైగా జీతంతో,6500విద్యార్థులు రెగ్యులర్ ఆఫర్‌లతో ఉద్యోగాలను సాధించారని తెలిపారు.గరిష్టంగా 1.02కోట్ల ప్యాకేజిని మోటార్ కంపెనీ ఆఫర్‌చేసిందని వివరించారు.విఐటి-ఏపి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్ వి కోటారెడ్డి మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ కంపెనీలు,బహుళజాతి సంస్థలు విఐటి-ఏపి విశ్వవిద్యాలయ విద్యార్థులపై చూపుతున్న విశ్వాసం పట్ల హర్షం వ్యక్తంచేశారు.వరి ్స టీ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ దేశంలోని రిక్రూటర్లు అత్యధికంగా కొరుకునే క్యాంపస్‌లలో విఐటి-ఏపి విశ్వవిద్యాలయం ఒకటన్నారు.విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో ప్రతిబ్యాచ్‌లో మహిళా అభ్యర్థుల అగ్రశ్రేణి కంపెనీల నుండి గొప్ప ప్లేస్‌మెంట్ సాధిస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో ట్రస్టీ,విఐటి-భోపాల రమణి బాలసుందరం,డాక్టర్ ఎస్ఎ ంఎకె ఆజాద్,డాక్టర్ అనుప్రియ,డాక్టర్ శ్రీనివాసరెడ్డి,డాక్టర్ అనిల్ నేగి,విద్యార్థులు,డీన్స్,డైరెక్టర్లు,ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ఇసి కళాశాల విద్యార్థుల విజ్ఞాన యాత్ర

**నరసరావుపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

ఎన్ఇసి కళాశాల విద్యార్థులు రైల్వే వాగన్ వర్క్‌షాప్ లో భాగంగా విజ్ఞానయాత్రను నిర్వహించారు. మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు గుంటూరులోని కేంద్ర ప్రభుత్వ సంస్థ రైల్వే వాగన్ కార్యాలయాన్ని సందర్శించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునీల్, ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసకుమార్‌లు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైలు ప్రయాణానికి ముందు ఎటువంటి తనిఖీలు చేస్తారో, బ్రేకుల పనితీరు, రైలు చక్రాల అరుగుదల, స్ప్రింగ్‌లు పని చేసే విధానం, టాయిలెట్ల పరిశుభ్రత, నీటి సరఫరా, ఫ్యాన్స్ పనితీరు తదితర అంశాలను తెలుసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కళాశాల వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా రైళ్ళ నిర్వహణపై అవగాహన కల్పించినట్లు తెలియజేశారు.

# తిరుమల కళాశాలలో రెండు రోజుల వర్క్‌షాప్

**నరసరావుపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :** స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు వర్క్‌షాప్‌ను గురువారం నిర్వహించారు. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్



వై.వి.నారాయణ తెలియజేశారు. సౌర విద్యుత్ ఉత్పాదకం, సౌర విద్యుత్ పలకల పని విధానం గురించి విద్యార్థులకు వివరించారు. ప్రయోగాత్మక విధానంపై గ్రీన్ వీ ఆన్ ఎనర్జీ టెక్నాలజీస్ మేనేజర్ బి.పురుషోత్తమచారి విద్యార్థులకు అనేక వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణతో పాటు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, అధ్యాపకులు షేక్.అన్సార్, ఎం.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏషియన్ ఐవిఎఫ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం


**నరసరావుపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

ఏషియన్ ఐవిఎఫ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం వినుకొండలో ఈనెల 27వతేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఛైర్మన్ డాక్టర్ వంశీనాథ్‌రెడ్డి గురువారం తెలిపారు. స్థానిక వైద్యశాలలో జరిగిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ వంశీనాథ్‌రెడ్డితో పాటు డాక్టర్ త్రివేణిలు మాట్లాడుతూ వివరాలను తెలియజేశారు. వినుకొండలోని ఫైర్‌స్టేషన్ ప్రక్కన ఎంపిసి కళ్యాణ మండపంలో సంతాప సాఫల్యత క్యాంప్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. ఉచిత ఓపి, ఉచిత స్కానింగ్, ఉచిత వీర్య పరీక్ష జరుగుతుందన్నారు. ఐయుఐ, ఐవిఎఫ్ చికిత్సలపై 50 శాతం తగ్గింపు ఇస్తామని తెలిపారు. దీర్ఘకాలంగా సంతాపం పొందలేని వారు, 40 సంవత్సరాలు దాటిన వారు సరోగోసి కొరకు ప్రయత్నం చేసేవారు వైద్యులను సంప్రదించాలన్నారు. ఓపి నమోదు కొరకు 9110547745 సంప్రదించాలని ఛైర్మన్ డాక్టర్ వంశీనాథ్‌రెడ్డితో పాటు డాక్టర్ త్రివేణి తెలిపి సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బస్సుయాత్రను జయప్రదం చేయండి : సిపిఐ

**నరసరావుపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

ఆగస్టు 27న పల్నాడు జిల్లా నరసరావుపేటకు వచ్చే సిపిఐ బస్సు యాత్రను జయప్రదం చేయాలని జిల్లా సహాయక కార్యదర్శి ఎస్.కె.హుస్సేన్, కాసా రాంబాబు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, సైదులు, మోహన్‌రెడ్డి తదితరులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాన్ని రక్షించుకుందాం, దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సుయాత్ర జరుగుతుందన్నారు. పల్నాడు జిల్లాలో సాతులూరు వద్దకు 2



గంటలకు బస్సుయాత్ర చేరుకుంటుందన్నారు. నరసరావుపేటలో జరిగే రోడ్‌షోను విజయవంతం చేయాలన్నారు. వినుకొండలో 5 గంటలకు జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. అదే విధంగా జమిందార్ ఫంక్షన్‌హాల్లో విభిన్న ప్రతిభావంతులు, వితంతువులతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖాముఖి కార్యక్రమం జరుపుతారని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు బస్సుయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు.

# సుస్థిర వ్యవసాయ పద్ధతులతోనే రైతన్నకు రాబడి

**గుంటూరు విద్య, ఆగస్టు 24, ప్రభాతవార్త :**

సుస్థిర వ్యవసాయ పద్ధతులతోనే రైతన్నలు మరింతగా రాబడి పొందగలుగుతారని బెస్ట్ ఆగ్రో లైఫ్‌సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విమల్‌కుమార్ అలవాది పేర్కొన్నారు.స్థానిక కాకాని రోడ్డులోని ఎస్ కన్వెన్షన్ హాల్లో సంస్థకు సంబంధించిన ఉత్పత్తుల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో పంపిణీ




దారులు పాల్గొన్నారు.నూతన ఉత్పత్తులకు సంబంధించిన లోగోలను ముఖ్యఅతిధుల చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌బివిఆర్ ప్రసాద్,స్ట్రాటజిక్ అండ్ బిజినెస్ అలెన్స్ ఉపాధ్యక్షుడు సతీష్‌కుమార్ మల్‌హోత్రా,నేషనల్ మార్కెటింగ మేనేజర్ సారా నరసయ్య తదితర సంస్థ ఉన్నత అధికారులు కార్యక్రమంలోపాల్గొని పంపిణీ దారులను ఉద్దేశించి మాట్లాడారు.దేశానికి వ్యవసాయం ఎంతో కీలకమైందని,రైతన్నలకు మేలు చేసే విధంగా పంపిణీదారులు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలోని అగ్రగామిగా 15ఆగ్రో కెమికల్ కంపెనీల్లో బెస్ట్ ఆగ్రో లైఫ్ సంస్థ ర్యాంకు పొందిందని పేర్కొన్నారు.పరిశోదనల ఆధారిత సంస్థగా మా ప్రయత్నాలన్నీ సరసమైన పర్యావరణ అనుకూలమైన అత్యంత ప్రభావవంతమైన ఆధ్యాత్మిక పంట పరిష్కారాలను ఆవిష్కరించడం ద్వారా వ్యవసాయ కమ్యూనిటీని శక్తివంతం చేసే దిశగా కృషి చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా నూతన ఉత్పత్తులను ఆవిష్కరించారు.

# కృష్ణవేణి విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్

**నరసరావుపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్ లభించాయి. వివరాలను గురువారం నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. బిఎస్సీ, బికాం గ్రూపులలో అత్యధిక మార్కులు సాధించినందుకు తమ విద్యార్థులు గోల్డ్‌మెడల్స్‌కు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ నెల 29న జరగబోయే ఆచార్య నాగార్జున యూనివర్శిటీ వార్షికోత్సవంలో గోల్డ్‌మెడల్స్‌ను విద్యార్థులు తీసుకుంటారని తెలిపారు. బిఎస్సీ గ్రూపులో అత్యధిక మార్కులు సాధించిన జాగం రమ్యకృష్ణ, ఎం.అనురాధలతో పాటు బికాం గ్రూపులో అత్యధిక మార్కులు సాధించిన డి.సాయి, కళ్యాణి, వి.బాలయ్య, పోలిశెట్టి సీతారామాంజనేయులు గోల్డ్‌మెడల్స్‌ను స్వీకరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కె.నాసరయ్య, ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు గోల్డ్‌మెడల్‌కు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# ఉత్తమ లైబ్రేరియన్‌కు ఘన సన్మానం

**కంచికచర్ల, ఆగష్టు 24, ప్రభాత'వార్త' :**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఉమ్మడి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ జమల పూర్ణమ్మ చేతుల మీదుగా ఉత్తమ లైబ్రేరియన్ అవార్డు తీసుకున్న కంచికచర్ల గ్రంధాలయాధికారి అల్లూరు రామచంద్రుడు'ను కంచికచర్ల శాఖ గ్రంధాలయ అనుబంధ బిడిసి నిర్వాహకులు మరియు గ్రంధాలయ పాఠకులు గురువారం శాలువ కప్పి మెమెంటోను ఇచ్చి సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో



రిటైర్డ్ లైబ్రేరియన్ రంగిశెట్టి వెంకటేశ్వర్లు, బిడిసి నిర్వాహకులు ఎ.పేరయ్య, యు.శ్రీనివాసరావు, ఎన్ నాగరాణి, ఆర్ అంజలి, బి.వరలక్ష్మి, బి.శ్రీలక్ష్మి, బాలకోటయ్య, స్వీపర్ ఏలేశ్వరమ్మ, గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు. వీరికి గ్రంధాలయాధికారి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆజాది కా అమృత్ మహోత్సవాలు ముగింపు వేడుకలు

**కంచికచర్ల, ఆగష్టు 24, ప్రభాత'వార్త' :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశానుసారం ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా రాష్ట్ర జిల్లా యువజన సర్వీసెస్ మండల ప్రజా పరిషత్ కంచికచర్ల నెహ్రూ యువ కేంద్ర వారాల ఆధ్వర్యంలో కంచికచర్ల మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నా మట్టి నా దేశం రాష్ట్రస్థాయి ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ యువజన సర్వీసెస్ కమీషనర్ కె.శారదాదేవి పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ గావించారు. అనంతరం పాఠశాల



ఆవరణలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు రాష్ట్ర జిల్లా యువజన సర్వీసెస్ సిబ్బంది నెహ్రూ యువకేంద్ర సిబ్బంది, వివిధ శాఖల అధికారులు వారి సిబ్బంది సుమారు 500 మంది పాల్గొని పంచప్రాణ ప్రతిష్ట వీరులకు వందన సమర్పణ పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటడం జరిగింది. కంచికచర్ల మండల పరిధిలోని 16గ్రామ పంచాయతీల నుండి సేకరించిన మట్టితో మండల స్థాయి కలశములను ఏర్పాటు చేసి వివిధ మత పెద్దల ఆశీర్వచనములతో నెహ్రూ యువకేంద్ర వాలంటీర్స్ ద్వారా న్యూఢిల్లీలోని కర్తవ్యపద్‌కు అప్పగిస్తామని తెలియచేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమాధికారి యు.శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ సుంకర రాము, డిస్ట్రిక్ట్ చైల్డ్ అండ్ ఉమెన్ పిడి ఉమాదేవి, ఎంపిడివో బాలశంకర్, జడ్పీటిసి వేల్పుల ప్రశాంతి, కంచికచర్ల సర్పంచ్ వేల్పుల సునీత, ఎంఈవో బాలాజీ నాయక్, హెచ్‌ఎం సుబ్బారెడ్డి, ఎపిఎం భాస్కరరావు, ఎపి ఎన్ఆర్జీఎస్ రమాదేవి ఉపాధ్యాయులు విద్యార్థులు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువగళం'లో లోకేష్‌బాబుకు తెలుగు మహిళ నేతల సంఘీబావం

**ఎ కొండూరు, ఆగష్టు 24, ప్రభాత'వార్త' :**తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లాలో తిరువూరు నియోజక టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి, ఎ కొండూరు మాజీ సర్పంచ్ బలుమూరి నాగపద్మ, రమేష్ (దొరగారు) మాజీ ఉప సర్పంచ్ టిడిపి ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్‌రాజు మట్టా ఉషా తదితరులు ఎన్‌టిఆర్ జిల్లా



పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ ఆధ్వర్యంలో వీరు కలసి సంఘీభావదం తెలిపారు. లోకేష్‌బాబు యువగళంలో యువత మహిళలు నిరుద్యోగులు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం ద్వారా 2024లో జరిగే ఎన్నికల్లో టిడిపి అధినేత మాజీ సిఎం చంద్రబాబును సిఎంగా చేసి రాష్ట్రాభివృద్ధికి పేద ప్రజల సంక్షేమానికి దోహదపడే విధంగా ఉందని నాగపద్మ, ఉషా, రమేష్ దొరగారు, డేవిడ్‌రాజులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెదేపా సీనియర్ నాయకుడు రవీంద్ర అకాలమృతి పార్టీకి తీరని లోటు

మందకృష్ణ మాదిగ నివాళి

**ఎ కొండూరు, ఆగష్టు 24, ప్రభాత'వార్త' :**ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు డిఫీటెడ్ ఎమ్మెల్యే కొత్తపల్లి రవీంద్రనాద్ ఇటీవల తిరువూరు మండలం గానుగపాడు గ్రామంలోని స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందారు. రవీంద్ర అకాల మృతిపట్ల కొవ్వూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌ను ఎంఆర్‌పిఎస్ మరియు ఎంఎస్‌పి జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ, మాజీ మంత్రి శామ్యూల్ జవహర్‌ను పరామర్శించి ఓదార్చారు. రవీంద్ర టిడిపి ఆవిర్భావం నుండి పార్టీలో చురుకైన నాయకుడిగా పనిచేస్తూ తిరువూరు అసెంబ్లీ నుండి శాసనసభకు గతంలో మాజీ ఉప ముఖ్యమంత్రి కోనేరు రంగారావుపై పోటీచేసి స్వల్ప తేడాతో ఓటమి చవిచూశారని, అయినా అప్పటి నుండి తుది శ్వాస వరకు పార్టీలో నిబద్ధతగా ఉండి పార్టీ అభివృద్ధికి పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేశారని రవీంద్ర మరణం పార్టీకి తీరనిలోటని కృష్ణమాదిగ రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎ కొండూరు మాజీ ఎంపిపి వాసం మునియ్య, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మలమంటి ఏలియాబాబు పాల్గొన్నారు.

# నూరు శాతం అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ది

**మచిలీపట్నం, ఆగష్టు 24, ప్రభాత వార్త :**

నూరు శాతం అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ది చేకూర్చడమే ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమం యొక్క లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఆయన గురువారం జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్‌గా ప్రారంభించిన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి నవరత్నాలు - ద్వైవార్షిక మంజూరు కార్యక్రమంలో భాగంగా



వివిధ పథకాల కింద 4272 మంది లబ్దిదారులకు రూ.6.68 కోట్ల ఆర్థిక సహాయాన్ని పంపిణీ గావించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్‌తో మొబైల్ నెంబర్ మరియు బ్యాంక్ ఖాతా అనుసంధానం కాకపోవడం, ఏదేని సకాలంలో ధ్రువపత్రం సమర్పించకపోవడం, తదితర కారణాలతో ప్రభుత్వ పథకాల లబ్ది పొందని వారిని గుర్తించి, అర్హత మేరకు ఏడాదికి రెండుసార్లు లబ్ది చేకూర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ జె.రాఘవరావు, డిఎల్‌డిఓ సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి ప్రసాద్, డిఇఓ తాహెరా సుల్తానా, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, మత్స్య శాఖ జెడి శ్రీనివాసరావు, బిసి కార్పొరేషన్ ఈడి శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ధూమపానం, పొగాకు ఉత్పత్తులై కఠిన చర్యలు

**మచిలీపట్నం, ఆగష్టు 24, ప్రభాత వార్త :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజారోగ్య శాఖ వారి మార్గ నిర్దేశంలో జిల్లా ఎస్పీ పి.జాషువా గారి ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా పోలీసులు బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారిపై మరియు విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులు విక్రయించేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పి.జాషువా హెచ్చరించారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం మరియు రాష్ట్ర ప్రజారోగ్య శాఖ సంబంధ్ హెల్త్ ఫౌండేషన్ వారి సహకారంతో సిగిరెట్లు



మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టాలను విజయవంతంగా అమలు చేయాల్సిన విధానం గురించి గురువారం పట్టణం నందు ఏఆర్ అడిషనల్ ఎస్పీ ప్రసాద్, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్‌ల ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీసు అధికారులందరికీ సమగ్ర శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పొగాకు సంబంధిత వ్యాధుల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి ఏడాది సుమారు 48 వేల మరణాలు సంభవిస్తున్నాయని, ఇటువంటి ప్రమాదభరితమైన పొగాకుకు యువత వ్యసనపరులుగా మారకుండా చూసుకోవడం మన కర్తవ్యమని స్పష్టం చేశారు. అన్ని రకాల క్యాన్సర్లలో 40 శాతం పొగాకు వల్లనే వస్తున్నాయని, 90 శాతం నోటి మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్లకు పొగాకు వాడకమే కారణమని, రాష్ట్రంలో సగటున రోజుకి 250 పిల్లలు పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని ప్రారంభిస్తున్నారని, ఈ భయంకరమైన గణాంకాలు పొగాకు ఉత్పత్తులను సేవించకుండా పిల్లలను నిరోధించడంలో తీసుకోవాల్సిన తక్షణ చర్యల అవసరాన్ని తెలుపుతున్నాయని వివరించారు. జువైనల్ జస్టిస్ చట్టంలోని సెక్షన్ 77 ప్రకారం ఎవరైనా మత్తు కలిగించే పదార్థాలు లేదా సైకోట్రోపిక్ పదార్థాన్ని కలిగిన ఉత్పత్తులని తగిన అర్హత కలిగిన వైద్యుల ఆదేశానుసారం లేకుండా ఏ ఇతర సందర్భాల్లోనైనా పిల్లలకు ఇచ్చినా లేదా ఇవ్వడానికి కారణమైన అటువంటి వారికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.1 లక్ష వరకు జరిమానా విధించడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వాయిస్ ఆఫ్ టొబాకో విక్టిమ్స్ పాట్రన్, రాష్ట్ర నోడల్ అధికారి ప్రశాంత్, జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల అధికారులు, రాష్ట్ర మరియు జిల్లాస్థాయి వైద్య శాఖ అధికారులు, సంబంధ్ హెల్త్ ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఇక అన్నీ సిమెంట్ రోడ్ల నిర్మాణం..

ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి వెల్లడి

**ఎ కొండూరు, ఆగష్టు 24, ప్రభాత'వార్త' :**రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఇటీవల ఎమ్మెల్యే రక్షణనిధి పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటిక తిరిగి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడం సమస్యల అర్జీలు స్వీకరించడం ద్వారా గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామానికి రూ.40లక్షలు నిధులు మంజూరు చేసి కంభంపాడులో 3సిసి రోడ్లు శివారు అట్ల ప్రగడ గ్రామంలో 1సిసి రోడ్డు కలిపి మొత్తం 4 సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రక్షణనిధి గురువారం పార్టీ శ్రేణులతో కలసి సిసి రోడ్లను పరిశీలించారు. కంభంపాడు గ్రామంలో మిగతా రహదారులను మొత్తం సిసి రోడ్లుగా నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే రక్షణనిధి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ కొండూరు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, వైసిపి మండల యూత్ అధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్), ఎంపిటిసి మెంబర్ మాజీ సర్పంచ్ కోట పుల్లారావు, సర్పంచ్ కోట పుల్లమ్మ, మాజీ సర్పంచ్ దాసరి సతీష్ ఆర్యవైశ్య ప్రముఖుడు వైసిపి సీనియర్ నాయకులు దూపగుంట్ల పుల్లారావు, చిమట రామకృష్ణ (రేజా), జాలా ముత్తు, మంచికంటి రాజశేఖర్, కొచ్చెర్ల ప్రకాష్, కొచ్చెర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళాకు విశేష స్పందన

**నందిగామ, ఆగష్టు 24, ప్రభాత'వార్త' :**

నిరుద్యోగ యువతీ యువకులకు ఈ జాబ్‌మేళ ఎంతగానో దోహదపడుతుందని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్ కుమార్ నందిగామ పట్టణంలోని కెవిఆర్ కళాశాల నందు గురువారం స్కిన్ ఎపి అండ్ ఎపి ఎస్, ఎస్ డి సి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగాజాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన పోలీసు ఉద్యోగాలు సైతం



ఎమ్మెల్యే సహకారంతో తమ సొంత నిధులు వెచ్చించి ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి 300 మందికి పైగా ఉచిత కోచింగ్ ఇప్పించినట్లు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ తెలియచేశారు. 20 ప్రముఖ కంపెనీలు పాల్గొన్న ఈ జాబ్ మేళాలో 941మంది జాబ్‌మేళా ఇంటర్వ్యూకు హాజరవ్వగా 172 మంది ఉద్యోగాలు పొందారన్నారు. మరిన్ని ఉపాధి అవకాశాలు పొందేందుకు కంపెనీలు సహకరించాలని, చిన్నదో పెద్దదో అవకాశాన్ని యువత అందిపుచ్చుకుని లక్ష్యాలకు అనుగుణంగా మార్చుకోవాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తెలిపారు. తొలుత చంద్రయాన్-3 విజయవంతం కావడంతో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ప్రత్యేకంగా కట్‌చేసి ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కెవిఆర్ కళాశాల అధ్యాపకులతో పాటు స్కిల్ ఏపి ప్రతినిధులు స్థానిక ప్రజా ప్రతినిధులు వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2023 స్కోడా ఎక్స్చేంజ్ కార్నివాల్

**విజయవాడ, ఆగష్టు 24, ప్రభాత'వార్త' :**మోడల్ అప్‌డేట్‌లు, కస్టమర్ సర్వీస్ కార్యక్రమాలను కొనసాగిస్తూ స్కోడా ఇండియా ఆగష్టు 2023 ఎక్స్చేంజ్ కార్నివాల్ ప్రారంభించింది. కొత్త స్కోడా కార్లను సొంతం చేసుకున్న వారి అనుభవాన్ని మరింత మెరుగుపరచడానికి కస్టమర్ స్నేహపూర్వక ఒప్పందలు, డిస్కౌంట్‌లు సర్వీస్ నిర్వాహణ వారంటీ ప్యాకేజీలను కలిగి కార్పొరేట్ ప్రయోజనాలను అందిస్తోంది.

# మెషిన్ లెర్నింగ్ పరిశ్రమలో ఉపాధి అవకాశాలు

**విజయవాడ, ఆగష్టు 24, ప్రభాత'వార్త' :**విద్యార్థులు అమెజాన్ శాస్త్రవేత్తల నుంచి కీలకమైన మెషిన్ లెర్నింగ్ సాంకేతికతలను నేర్చుకుని మెషిన్ లెర్నింగ్ పరిశ్రమలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే దిశలో ప్రత్యేకంగా స్కూల్ మూడవ ఎడిషన్‌ను ప్రారంభించింది. సెప్టెంబర్ నాలుగు వారాంతాల్లో ఉచిత ఎడు ్యకేషనల్ కోర్సుగా సూపర్‌వైజ్డ్ లెర్నింగ్, డీప్ న్యూరల్ నెట్‌వర్క్‌లు, ప్రాబబిలిస్టిక్ గ్రాఫికల్ మోడల్స్, డైమెన్షనాలిటీ రిడక్షన్, అన్‌పర్వైజ్ లెర్నింగ్ వంటి ఎనిమిది మాడ్యూళ్లతో నిర్వహించనున్నదని అమెజాన్ ఇంటర్నేషనల్ మెషీన్ లెర్నింగ్ ఉపాధ్యక్షుడు రాజీవ్ రస్తోగి పేర్కొన్నారు.

# చంద్రయాన్-3తో విశ్వంలో మార్మోగుతున్న షార్ పేరు

**విక్రమ్ సారాభాయ్ పేరుతోనే విక్రమ్ ల్యాండర్**

**చంద్రునికి గురిపెట్టిన నేల ఇదే**

**ప్రపంచ రికార్డుకు అడుగుపడింది ఇక్కడే**



షార్‌లోని రాకెట్ కేంద్రం ముఖద్వారం (ఇన్‌సెట్ : అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్)

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 24 ప్రభాతవార్త:** చంద్రయాన్-3తో ప్రపంచం మొత్తం శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం వైపు చూస్తోంది. ప్రపంచ రికార్డు సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలకు ఎంత పేరు వచ్చిందో చంద్రయాన్-3ని రోదశిలోకి మోసుకెళ్లిన ఎల్‌విఎం3 ఎం4 రాకెట్‌కు అంత పేరువచ్చింది. ఈ రాకెట్‌ను ప్రయోగించింది ఒకప్పటి ఉమ్మడి నెల్లూరు జిల్లా, ప్రస్తుతం తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం. ఇక్కడి నుంచి ఇప్పటికి ఎన్నో రాకెట్లు ప్రయోగించినప్పటికీ చంద్రయాన్3తో దశాబ్దాల భారతీయుల కల నెరవేరినట్లయింది. ఇంతకీ ఈ నేల ప్రాధాన్యత ఏమిటంటే ఒకప్పుడు అంతరిక్ష ప్రయోగ కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలు స్థల అన్వేషణ చేస్తుంటే వారికి కనిపించిన నేల ఈ శ్రీహరికోట దీవి. అప్పటికే అంతరిక్ష శాస్త్రవేత్తగా అగ్రగణ్యునిగా ఉన్న విక్రమ్ సారాభాయ్ అనే ఒక మహానుభావుడు ఈ నేలను గుర్తించారు. ఇక్కడ రాకెట్ ప్రయోగాలకు ఎంతో అనుకూలంగా ఉందని ఆయన తలపోశారు. సమీపంలోని సూళ్లూరుపేటకు చెందిన కొందరు ఇప్పటికీ సారాభాయ్‌ను గుర్తు చేసుకుంటూ ఉంటారు. ఈ స్థల అన్వేషణ తర్వాత ఇంతకన్నా మంచి స్థలం తమకు లభించదేమో అని ఆయన ఎగిరి గంతేసినంత పనిచేశారట.

సారాభాయ్ తెచ్చిన ఈ శ్రీహరికోట క్రమంగా షార్ పేరుతో అభివృద్ధి చెంది నేడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. ఎన్నో రకాల రాకెట్ల ప్రయోగాలు, వంద ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చడమే కాకుండా గ్రహాల పరిశోధనలకు పంపించిన రాకెట్లు సైతం ఇక్కడి నుంచే ప్రయోగిస్తున్నారు. సూళ్లూరుపేట అనే చిన్న పట్టణానికి తూర్పు దిశగా పులికాట్ సరస్సులో శ్రీహరికోట దీవికి అప్పట్లోనే ఒక రోడ్డు వేశారు. ఆ రోడ్డుకు విక్రమ్ సారాభాయ్ పేరు పెట్టారు. ఈ మార్గం ప్రస్తుతం శ్రీహరికోటలోని రాకెట్ ప్రయోగ వేదికల వరకు ఉంటుంది. రాకెట్ విజ్ఞానానికి పురుడు పోసుకున్న కేరళలోని అంతరిక్ష కేంద్రానికి విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ అనే పేరు పెట్టారు. ఇవి కాకుండా పలు రాకెట్లలో ఉపయోగించిన కొన్ని ఉపకరణాలకు కూడా విక్రమ్ పేరు పెట్టి ఉన్నారు. ప్రస్తుతం చంద్రయాన్ ప్రయోగంలో విక్రమ్ ల్యాండర్ పేరుతో జాబిల్లిపై జెండా పాతారు. వాస్తవానికి నాలుగేళ్ల క్రితం చంద్రయాన్-2లో ఉపయోగించిన ల్యాండర్ పేరు కూడా విక్రమ్ ల్యాండర్‌గానే ఇస్రో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అది విఫలం చెందడంతో చంద్రయాన్-3లో ప్రవేశపెట్టిన విక్రమ్ ల్యాండర్ పేరు ఎక్కడా చాలారోజుల వరకు ప్రస్తావించలేదు. అఖరుకి జూలై 14న చంద్రయాన్-3ని శ్రీహరికోట నుంచి ప్రయోగించినప్పుడు కూడా ల్యాండర్, అందులో ఉన్న రోవర్ అంటూ పేర్కొన్నారు తప్ప విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ అని చెప్పలేదు.

ఎట్టకేలకు రెండు వారాల నుంచి విక్రమ్ ల్యాండర్ పేరు ప్రసార మాధ్యమాలలో మార్మోగుతోంది. చివరికి విక్రమ్ ల్యాండర్ జాబిల్లిపై సాఫ్ట్ ల్యాండింగ్ కావడంతో ఈ పేరుకు విశేష ప్రాధాన్యత వచ్చింది. ఇంతకీ విక్రమ్ అనే పేరు ఎలా వచ్చింది.. అంటూ ఎంతోమంది చర్చించుకున్నారు. అంతరిక్ష ప్రయోగాలకు ముందు అంతా మా వల్లే జరిగిందని చెప్పుకునే తమిళనాడుకు చెందిన కొందరు ఇటీవల అక్కడ బ్లాక్‌బస్టర్ హిట్ అయిన విక్రమ్ సినిమాను కూడా ఇందుకు జత చేశారు. అయితే ఇక్కడ తమిళనాడు వాసులు గుర్తుంచుకోవాల్సిన అంశం ఒకటి ఉంది.

విక్రమ్ సారాభాయ్ ఎంపిక చేసిన సువిశాల సురక్షితమైన శ్రీహరికోట దీవిలో ఎన్నో విజయవంతమైన ప్రయోగాలు జరుగుతుంటే తమిళ నాడుకు చెందిన కులశేఖరపట్టణం అనే ప్రాంతాన్ని ప్రత్యామ్నాయ రాకెట్ ప్రయోగ కేంద్రంగా ఎంపిక చేయాలని అక్కడి వారు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల తమిళ మీడియాలో కులశేఖర పట్టణం గురించి విపరీతమైన ప్రచారం చేస్తున్నారు. అయితే ఎప్పటికీ విక్రమ్ సారాభాయ్ భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో ఒక మరచిపోలేని తీపి సంతకం. మన శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం కూడా అంతే తీపి సంతకం.





గురువారం జోహన్నెస్‌బర్గ్‌లో బ్రిక్స్ సమావేశాల సందర్భంగా సెనెగల్ అధ్యక్షుడు మేకీసాల్‌తో ప్రధాని మోడీ

## 'బ్రిక్స్'లోకి మరో 6 దేశాలు

**కూటమి విస్తరణ ప్రకటించిన దక్షిణాఫ్రికా అధ్యక్షుడు**

**జోహెన్నెస్‌బర్గ్, ఆగస్టు 24:** ఇప్పటివరకు అయిదు దేశాల కూటమిగా ఉన్న బ్రిక్స్ మరింత విస్తరించనుంది. కొత్తగా ఈజిప్టు, ఇథియోపియో, ఇరాన్, అర్జెంటీనా, యూఎఇ, సౌదీ అరేబియాలు ఈ కూటమిలో శాశ్వత సభ్యులుగా చేరతాయని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోస ప్రకటించారు. భారత ప్రధాని మోడీలతో పాటు ఇతర సభ్య దేశాధినేతల సమక్షంలో ఈ ప్రకటన చేసిన సిరిల్ వచ్చే జనవరి 1 నుంచి ఆ దేశాల సభ్యత్వం అమల్లోకి వస్తుందన్నారు. ప్రస్తుతం బ్రిక్స్‌లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలు సభ్యదేశాలుగా ఉన్న విషయం తెలిసిందే. బ్రిక్స్ విస్తరణకు భారత్ ఎప్పుడో మద్దతు తెలిపిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. కూటమి విస్తరించాలనే నిర్ణయం భిన్న ధృవాల ప్రపంచంలో అనేక దేశాల విశ్వాసాలకు మరింత బలోపేతం చేస్తుందన్నారు. కాలానుగుణంగా మార్పులు అవసరమనే సందేశం ఈ కూటమి విస్తరణ ఇస్తోందన్నారు. కొత్తగా ఆరు దేశాలు చేరికకు సభ్య దేశాలు అంగీకరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మూడు రోజుల పాటు జరిగిన సదస్సులో అనేక సానుకూల ఫలితాలు వచ్చాయని భారత ప్రధాని మోడీ అభిప్రాయపడ్డారు. బ్రిక్స్ సదస్సులో భారత్, చైనా అధినేత మధ్య ప్రత్యేకభేటీ ఉంటుందా? అనే విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నప్పటికీ అటువంటి సమావేశంజరగలేదు. కానీ వేదికపై నడుచుకుంటూ వెళుతున్న సమయంలో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య సంభాషణ చోటు చేసుకుంది. మోడీ ఏదోచెబుతుండగా జిన్‌పింగ్ దాన్ని వింటూ ముందుకుసాగారు. సమావేశం అనంతరం ఇద్దరు నేతలు కరచాలనం చేసుకు న్నారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ ఆఫీసులకు ఆ మూడు రోజులు సెలవు

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** సెప్టెంబరులో రెండో వారంలో జి20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశాలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించింది. సెప్టెంబర్ 8 నుంచి 10వ తేదీ వరకు ఢిల్లీలోఉన్న అన్ని కేంద్ర ప్రభుత్వం కార్యాలయాలు మూసే ఉంటాయని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు సెప్టెంబరు 7 నుంచి 10వ తేదీ వరకు జి 20 సమావేశాలు కొనసాగనుండగా ఆయా సభ్య దేశాల అధినేత భేటీ మాత్రం 9,10 తేదీల్లో జరగనుంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన ఈ సదస్సు ఏర్పాట్లలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా అన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖలు, విభాగాలకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ఢిల్లీలోని అన్ని విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే.

## నగ్నంగా పెరేడ్‌చేయడం వల్లనే విద్యార్థి మృతి

**కోల్‌కత్తా, ఆగస్టు 24:** జాదవ్‌పూర్ యూనివర్సిటీలో 17 ఏళ్ల విద్యార్థిమరణానికి కారణం ఆతడిని పూర్తిగా నగ్నంగాచేసి ప్రతి రూమ్‌కు తిప్పడం వల్లనే అవమానభారంతో చనిపోయినట్లు పోలీసులు తేల్చారు. 17 ఏళ్ల మొదటిసంవత్సరం అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థి వర్సిటీ హస్టల్‌భవనం రెండో అంతస్తునుంచి కిందపడి చనిపోయాడు. అంతకు ముందు ఆతడిని ర్యాగింగ్ తీవ్రస్థాయిలోచేసారని, లైంగికంగా వేధించారనికూడా పోలీసులు ఆధారాలు సేకరించారు.

ఈ సంఘటనకు సంబంధించి ప్పటి వరకూ 13 మందిని అరెస్టుచేసిన పోలీసులు వీరందరిపైనా పోక్సోచట్టం ప్రయోగించారు. హాస్టల్‌లో ఇతర బోర్డర్లు, సిబ్బందినికూడా పోలీసులు ప్రశ్నించారు. ఈటీనేజర్‌ను దుస్తులు పూర్తిగా విప్పి నగ్నంగా పేరేడ్‌చేసారని, తప్పించుకునేందుకు ఒకరూంకాదని మరోరూంలో దాక్కోడానికి వెళ్లినా అన్ని రూమ్‌లను తిప్పి వేధించినట్లు తేలింది. అంతేకాకుండా ఈ విద్యార్థి హోమోసెక్సువల్‌అని సీనియర్లు ర్యాగింగ్‌చేయడంతో తీరని అవమాన భారంతో చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.

## అప్పుడు వారంతా భారత్‌కు నో చెప్పారు..

**చంద్రయాన్-3పై ఇస్రో మాజీ ఛైర్మన్**



**బెంగళూరు, ఆగస్టు 24:** చంద్రయాన్-3 విజయంతో అంతరిక్ష సాంకేతికతతో భారత్ అగ్రగామిగా నిలుస్తుందని ఇస్రో మాజీ ఛైర్మన్ కె కస్తూరిరంగన్ అన్నారు. ఇకపై అంతరిక్ష పరిశోధనలకు అవసరమైన సాంకేతికత కోసం భారత్ ఇతరులపై ఆధారపడాల్సిన అవసరంలేదని ధీమా వ్యక్తంచేశారు. గతంలో అనేక దేశాలు భారత్‌కు అణు, అంతరిక్ష రంగాల్లో సాంకేతికత అందించడానికి నిరాకరించాయని గుర్తుచేశారు. ఈ విజయంతో ఇకపై ఏ దేశమైనా భారత్‌కు అవసరమైన సాయం అందించేందుకు వెనుకాడదని చెప్పారు. 'చంద్రయాన్-3 మిషన్ విజయవంతం కావడంతో అంతర్జాతీయంగా అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన నిర్ణయాత్మక ప్రక్రియలలో భారత్ కీలక పాత్ర పోషించనుంది. చంద్రుడిని చేరుకోవడం ద్వారా ఈ రంగంలో భారత్ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాం. ఇది స్పేస్ టెక్నాలజీలో భారత్‌ను ముందుంజలో ఉంచడమే కాకుండా, భవిష్యత్తులో గ్రహాన్వేషణ, అక్కడి వనరుల వెలికితీతలో కీలక పాత్ర పోషించేందుకు సాయపడుతుంది. గతంలో భారత్‌కు తగిన వనరులు లేక అంతరిక్ష, అణుశక్తి విభాగాలతో పాటు ఇతర రంగాల్లో సాంకేతికత కోసం ఇతర దేశాలపై ఆధారపడ్డాం. పలు సందర్భాల్లో సాయం అందించేందుకు ఆ దేశాలు నిరాకరించాయి. చంద్రయాన్-3 విజయం ఆ పరిస్థితిని పూర్తిగా మార్చేసింది' అని కస్తూరిరంగన్ అభిప్రాయపడ్డారు. కస్తూరిరంగన్ 1990-1994 వరకు యుఆర్‌ఎసి డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 యేళ్లపాటు ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు.

ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. ప్రస్తుత చంద్రయాన్-3 విజయం నేపథ్యంలో ఆయన ఆనాటి సంఘటనలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అంతరిక్ష పరిశోధనల్లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## 46 ఆసియా దేశాల్లో పెరిగిన పేదరికం!

**కరోనా, ద్రవ్యోల్బణం ప్రభావం**



**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** కరోనా మహమ్మారి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కూడా అతలాకుతలం చేసింది. దీంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. ద్రవ్యోల్బణం గతేడాది ఆసియాలో అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని దాదాపు 7 కోట్ల మందిని దుర్భరమైన పేదరికంలోకి నెట్టిందని ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నివేదిక గురువారం వెల్లడించింది. అభివృద్ధి చెందుతున్న ఆసియా దేశాల జనాభాలో 3.9 శాతానికి సమానమైన 15.5 కోట్ల మంది గతేడాది అత్యంత పేదరికంలో ఉన్నారని అంచనా వేసింది. వాస్తవానికి కరోనా సంభవించిన పరిస్థితుల్లో ఉండాల్సిన పేదల సంఖ్య కంటే ఇది 6.7 కోట్లు ఎక్కువ. ఆసియా-పసిఫిక్‌లో జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మినహా, ఆసియాలోని 46 ఆర్థిక దేశాల్లో ఈ సర్వే నిర్వహించింది. గత కొన్నేళ్లతో పోలిస్తే, 2022లో చాలా దేశాల్లో ద్రవ్యోల్బణం గరిష్టస్థాయికి చేరుకుంది. ఆర్థిక కార్యకలాపాలు పెరగడం, సరఫరా గొలుసుకు అంతరాయం కలగడం కూడా ఇందుకు కారణం. ధరల పెరుగుదల ప్రతిఒక్కరినీ ప్రభావితంచేసింది. పేదల ఆహారం, ఇంధనంపై అధికంగా ఖర్చు చేయాల్సి వచ్చింది. దీంతో వైద్య, విద్య, నిత్యావసరాల లభ్యత కష్టమైంది. 2017 గణాంకాల ప్రకారం రోజుకు 2.15 డాలర్ల కంటే తక్కువ ఆదాయం సంపాదించేవారు అత్యంత పేదరికంతో జీవిస్తున్నట్లు పేర్కొంది.

ఈ యేడాది ఆసియాలో 4.8 శాతం వృద్ధి కనిపిస్తోంది. గతంలోని 4.2 శాతం కంటే ఇది ఎక్కువ. ఆసియా ప్రాంతం పేదరికం నుంచి పురోగతి సాధిస్తుందని భావిస్తున్నప్పటికీ, 2030 వరకు 30.3 శాతం లేదా 1.26 బిలియన్ల జనాభా ఆర్థికంగా బలహీనంగానే ఉండవచ్చని ఎడిబి అంచాన వేసింది. 'ప్రపంచంలోని చాలా దేశాలపై కరోనా తీవ్రప్రభావం చూపింది. అయినప్పటికీ ఆసియా-పసిఫిక్‌లోని దేశాలు కోలుకున్నాయి. కానీ అధిక జీవన వ్యయాల భారం పురోగతిని దెబ్బతీస్తోంది. సామాజిక భద్రతను బలోపేతం చేయడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం, పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా తిరిగి అభివృద్ధి పుంజుకోవచ్చు' అని కూడా ఎడిబి ప్రముఖ ఆర్థికవేత్త ఆల్బర్ట్ పార్క్ తెలిపారు.

## అక్టోబరు2నుంచి రెండోవిడత భారత్ జోడోయాత్ర

**గుజరాత్‌నుంచి ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో పర్యటన**

**ఈశాన్యంలోని అరుణాచల్, అసోంలో కూడా**



**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు, వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ రెండో విడత భారత్‌జోడో యాత్రను ప్రారంభిస్తున్నారు. మొదటి విడత విజయవంతం అయిన ఈ జోడో యాత్రను ఈసారి గుజరాత్‌లోని పోర్బందర్‌నుంచి ప్రారంభిస్తారని, అదికూడా మహాత్మా జయంతిరోజునుంచే ప్రారంభించాలని నిర్ణయించారు. ఈసారి ప్రారంభించే భారత్‌జోడో యాత్రలో ఎక్కువభాగం ఉత్తరప్రదేశ్‌ను కవర్ చేస్తారని పార్టీ ప్రతినిధులు చెపుతున్నారు. యుపి కాంగ్రెస్ అధ్యక్షుడు బ్రిజ్‌లాల్ ఖాబ్రి జోడోయాత్ర వివరాలను వెల్లడించారు. మొదటి విడత యాత్రలో రాహుల్ మూడు జిల్లాలు కవర్‌చేసారు ఘజియాబాద్, భాగ్‌పట్; శామిలి జిల్లాల్లో పాదయాత్రను నిర్వహించారు. తమిళనాడులోని కన్యాకుమారి ప్రాంతం వద్ద ఉన్న అగస్తీశ్వరంనుంచి జోడోయాత్రనుప్రారంభించి జమ్ము కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ముగించారు. గుజరాత్ నుంచి ప్రారంభించి ఎన్నికలకు వస్తున్న నాలుగు రాష్ట్రాల్లో పర్యటిస్తారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, మిజోరమ్ రాష్ట్రాల్లో జోడోయాత్ర జరుగుతుందని పార్టీనేతలే చెపుతున్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని లోహిత్‌జిల్లాలో ఉన్న పవిత్ర స్థలం పరశురామ్‌కుండ్‌వద్ద యాత్రను ముగిస్తారని పార్టీ శ్రేణులు ప్రకటించాయి. డిసెంబరులో ఎన్నికలకు వస్తున్న తెలంగాణను కూడా మరోసారి టచ్‌చేస్తారని అంచనా.

పార్టీ నేతలు కెసి వేణుగోపాల్ జైరామ్ రమేష్‌లు ఈ రూట్‌ను ఖరారుచేస్తున్నారు. ఆ రాష్ట్రాల నాయకులను కూడా సంప్రదించారు. గువాహతిలోని కామాఖ్యదేవి మందిరాన్ని కూడా సందర్శించి పూజలుజరిపేవిధంగా యాత్రను రూపొందించారు. మణిపూర్‌లో హింస పెచ్చుమీరుతున్నందున ఈ యాత్రను ఇతర ఈశాన్య రాష్ట్రాలకు విస్తరించారు. జోడోయాత్ర నాలుగు నెలలపాటు జరుగుతుందని అంచనా. ముగింపుజరిగే పరశురామ్ కుండ్ హమేళా ప్రాంతంలో వేలాదిమంది మకర సంక్రాంతి సందర్భంగా ఇక్కడకు వస్తారు. అందువల్ల పార్టీనేత కూడా అక్కడే జోడోయాత్రను ముగించాలనిచూస్తున్నారు.

## కిమ్‌కు మళ్లీ ఎదురుదెబ్బ.. నిఘా ఉపగ్రహం ప్రయోగం విఫలం

**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 24:** అంతరిక్షంలోకి నిఘా ఉపగ్రహాన్ని చేర్చాలనుకొన్న ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌కు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఆ దేశం గురువారం ఉదయం చేపట్టిన నిఘా ఉపగ్రహ ప్రయోగం విఫలమైంది. మూడు నెలల క్రితం తొలిసారి ఉత్తరకొరియా చేసిన ప్రయోగం విఫలమై రాకెట్ సముద్రంలో కూలిపోయిన సంగతి విదితమే. తాజాగా జరిగిన ప్రయోగంలో రాకెట్ మూడో దశలో విఫలమైనట్లు ఆ దేశ మీడియా సంస్థ వెల్లడించింది. యుద్ధ సమయంలో శత్రుదేశాలపై నిఘా పెట్టేందుకు, తమ దేశ పైలట్లకు సహాయకారిగా ఉండేందుకు నిఘా ఉపగ్రహ ప్రాజెక్టును కిమ్ సర్కారు చేపట్టింది. తాజా ప్రయోగ వైఫల్యంపై ఆ దేశ స్పేస్ ఏజెన్సీ స్పందిస్తూ, అక్టోబర్‌లో మరో ప్రయోగం చేపడతామని వెల్లడించింది. రాకెట్ మూడో దశ ఎమర్జెన్సీ బ్లాస్టింగ్ వ్యవస్థలో లోపం కారణంగా ఈ ప్రయోగం విఫలమైందని కూడా వెల్లడించింది. ఇదేమీ పెద్ద సమస్యకాదని వెల్లడించింది. దక్షిణ కొరియా నిఘా వర్గాల కథనం ప్రకారం, ఎల్లో సీ మీదుగా ఉత్తరకొరియా రాకెట్‌ను ప్రయోగించింది. దీంతో జపాన్‌లో గగనతల రక్షణ వ్యవస్థలు స్పందించి ప్రజలకు అత్యవసర హెచ్చరికలు జారీచేశాయి. ప్రజలు ఇళ్లలో తలదాచుకోవాలని పేర్కొ న్నాయి. 20 నిమిషాల తర్వాత ఈ హెచ్చరికలను ఉపసంహ రించుకొన్నారు. ఉత్తరకొరియా ప్రయోగాన్ని జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా ఖండించారు.'ఐక్యరాజ్యసమితి తీర్మానాలకు వ్యతిరేకంగా ఉత్తరకొరియా ప్రవర్తిస్తోంది. దీనికి తాము నిరసన వ్యక్తం చేస్తున్నాం' అని అన్నారు. మరోవైపు అమెరికా ఈ ప్రయోగంపై స్పందించింది. రెచ్చగొట్టే చర్యలను ఉత్తరకొరియా మానుకోవాలని సూచించింది. దౌత్యమార్గంలో సమస్యలు పరిష్కరించుకోవడంపై దృష్టిపెట్టాలనిపేర్కొంది. అమెరికా,జపాన్, దక్షిణ కొరియాదేశాలు వాషింగ్టన్‌లో భేటీ నిర్వహించిన అనంతరం ఈ ప్రయోగం జరగడం విశేషం.

## పసిఫిక్ సముద్రంలోకి అణుజలాల విడుదల షురూ!



**బీజింగ్, ఆగస్టు 24:** జపాన్ అణు జలాలను పసిఫిక్ సముద్రంలోకి విడుదల చేయడం మొదలు పెట్టింది. 2011లో ఫుకుషిమాఅణుకేంద్రం సునామీ కారణంగా దెబ్బతిన్న నాటి నుంచి ఈ నీటిని భారీ ట్యాంకుల్లో నిల్వ చేసింది. ఇక్కడ మొత్తం 1.34 మిలియన్ టన్నుల అణుజలాలు ఉన్నాయి. వీటిల్లో గురువారం 200 నుంచి 210 క్యూబిక్ మీటర్ల నీటిని శుద్ధి చేసిన సముద్రంలోకి వదిలేస్తున్నారు. శుక్రవారం నుంచి రోజుకు 456 క్యూబిక్ మీటర్ల నీటిని విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో) వెల్లడించింది. ఏదైనా అసాధారణ ఫలితాలు కనిపిస్తే తక్షణమే నీటి విడుదలను నిలిపివేసి దర్యాప్తు చేపడతామని కంపెనీ తెలిపింది. సునామీలో రియాక్టర్ దెబ్బతిన్న నాటి నుంచి జపాన్ ఈ అణు జలాలను నిల్వ చేసి ఉంచింది. కానీ ఇప్పుడు నిల్వకు చోటుసరిపోని పరిస్థితిని చేరుకొంది. దీంతో వీటిని వివిధదశల్లో శుద్ధి చేసి రానున్న కొన్నేళ్లపాటు సముద్రంలోకి విడుదల చేయనున్నారు. ఈ ప్లాంట్‌ను మూసివేయాలంటే నీటి విడుదల చేయాల్సిందే. టెప్కో ఈ నీటిని వడగట్టి 60 రకాల రేడియో యాక్టివ్ పదార్థాలను తొలగిస్తోంది.

కానీ ఈ నీటిలో ట్రీటియం, కార్బన్-14 మూలకాలు ఉంటాయని నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 2011లో 9తీవ్రతతో వచ్చిన భూకంపం ఈ ప్లాంట్‌ను దెబ్బతీసింది. తాజాగా ఈ నీటి విడుదల ఆసియా-పసిఫిక్ దేశాల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది.

ఈ నీటి కారణంగా ఇక్కడి మత్స్య సంపదకు డిమాండ్ పడిపోతుందని చాలా మంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జపాన్ అణు వ్యర్థ జలాలను పసిఫిక్ సముద్రంలో కలపడంపై చైనా, దక్షిణ కొరియా దేశాలు తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే సియోల్‌లో దీనిపై ఆందోళనలు జరుగుతున్నాయి.

జపాన్‌లో కూడా ఈ నీటి విడుదలను వివిధ వర్గాలు వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేపట్టాయి. రానున్న 17 రోజుల్లో జపాన్ మొత్తం 7,800 క్యూబిక్ మీటర్ల రేడియోయాక్టివ్ జలాలను నీటిలోకి విడుదల చేయనుంది.

**అణుజలాల విడుదలపై చైనా ఆగ్రహం**

జపాన్ అణు జలాలను పసిఫిక్ మహా సముద్రంలోకి విడుదల చేస్తుండడంపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అది స్వార్థపూరిత చర్య అని మండిపడంది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. 'మహా సముద్రం మానవాళి ఆస్తి. ప్రజా ప్రయోజనాలు పట్టించుకోకుండా బలవంతంగా అందులోకి ఈ నీటిని విడుదల చేస్తున్నారు. ఇది అత్యంత స్వార్థపూరిత, బాధ్యతారాహిత్య చర్య. అణు జలాలను శుద్ధి చేసే పరికరం సామర్థ్యాన్ని దీర్ఘకాలంలో జపాన్ నిరూపించలేదు' అని వెల్లడిస్తూ చైనా విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.

ఈ చర్యతో జపాన్ మానవాళిని ప్రమాదంలోకి నెడుతోందని, భవిష్యత్తు తరాలకు సమస్యలు సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేసింది. అలాగే జపాన్‌కు చెందిన పలు ప్రాంతాల నుంచి ఎగుమతి అయ్యే ఆహారపదార్థాలపై నిషేధం విధించింది.

## నిబంధనల పట్ల గందరగోళం, క్షమాపణలు చెప్పిన సునాక్!

**లండన్, ఆగస్టు 24:** బడ్జెట్‌లో కొత్త పాలసీని ప్రవేశపెట్టిన అంశంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిటన్ ప్రధానమంత్రి రిషిసునాక్‌పై పార్లమెంటరీ వాచ్‌డాగ్ విచారణ ముగిసింది. నిబంధనల విషయంలో తాను కాస్త గందరగోళా నికి గురైనట్లు సునాక్ తెలిపారు. అయితే నిబంధనలను ఉల్లంఘించినందుకు ప్రధాని క్షమాపణలు తెలిపారు. మార్చి ఆరంభంలో యూకె ప్రభుత్వం స్ప్రింగ్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టింది. అందులో చిన్నారుల సంరక్షణ ఆయాల సేవలను అందించే కంపెనీలకు ప్రోత్సాహకాలు కల్పించేలా నూతన పైలట్ పథకాన్ని ప్రకటించారు. కాగా ఇలాంటి సేవలనే అందించే కోరు కిడ్స్ లిమిటెడ్ అని కంపెనీలో రిషి సునాక్ సతీమణి అక్షతా మూర్తి వాటాదారుగా ఉన్నారు. దీంతో భార్య వ్యాపార ప్రయోజనాలకోసమే ప్రధాని ఈ పైలట్ ప్రాజెక్టును ప్రవేశపెట్టారంటూ ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No: 40/2023-24/SE(W-II)/EE-IV/DB/Dt.23-08-2023
Number of works - 7, Value of works Rs.943.84 Lakhs
Tender Opening Dt.24-08-2023, Closing Date 28-08-2023
Note : Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-IV Cell No.8187897572.
for Commissioner

# తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే ప్రత్యేక రైళ్లు సెప్టెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 24 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా దక్షిణ మధ్య రైల్వే వివిధ ప్రాంతాల మధ్య నడుపుతున్న పలు వారాంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సెప్టెంబర్ వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపారు. ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి అకోలాకు బయల్దేరే నెంబర్ 07605 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబర్ 29 వరకు పొడిగించగా, ప్రతి ఆదివారం అకోలా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07606 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 01 వరకు, ప్రతి సోమవారం పూర్ణా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07609 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 02 వరకు, ప్రతి మంగళవారం తిరుపతి నుంచి పూర్ణాకు బయల్దేరే నెంబర్ 07610 ఎక్స్‌ప్రెస్‌ను, ప్రతి మంగళవారం ఖాజీపేట నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07091 ఎక్స్‌ప్రెస్‌ను, ప్రతి మంగళవారం తిరుపతి నుంచి ఖాజీపేటకు బయల్దేరే నెంబర్ 07092 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను అక్టోబర్ 03 వరకు పొడిగించారు. ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి నర్సాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07631 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 30 వరకు, ప్రతి ఆదివారం నర్సాపూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07632 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 01 వరకు, ప్రతి సోమవారం హైదరాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07643 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 02 వరకు, ప్రతి మంగళవారం తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07644 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 03 వరకు, ప్రతి శుక్రవారం విజయవాడ నుంచి నాగర్ సోల్‌కు బయల్దేరే నెంబర్ 07698 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి శనివారం నాగర్ సోల్ నుంచి విజయవాడకు బయల్దేరే నెంబర్ 07699 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 30 వరకు పొడిగించారు. ప్రతి ఆదివారాల్లో మచిలీపట్నం-సికింద్రాబాద్-మచిలీపట్నంకు బయల్దేరే నెంబర్ 07185/86 ఎక్స్‌ప్రెస్ సర్వీసులను, అలాగే ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07481 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను అక్టోబర్ 01 వరకు పొడిగించారు. ప్రతి సోమవారం సికింద్రాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07482 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 02 వరకు, మచిలీపట్నం-ధర్మవరంల మధ్య వారానికి నాలుగు రోజులు (ఆది, సోమ, బుధ, శుక్రవారాల్లో) తిరిగే నెంబర్ 07095 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ధర్మవరం-మచిలీపట్నంల మధ్య వారానికి నాలుగు రోజులు (సోమ, మంగళ, గురు, శనివారాల్లో) తిరిగే నెంబర్ 07096 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 30 వరకు, ప్రతి గురువారం హైదరాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07509 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 28 వరకు, ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07510 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు పొడిగించారు.



## విజయవాడలో భారీ అగ్ని ప్రమాదం

# వందల సంఖ్యలో ద్విచక్రవాహనాలు దగ్ధం

**విజయవాడ, ఆగస్టు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో గురువారం తెల్లవారు జామున భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. నగరంలోని కేపీనగర్ ప్రాంతంలో ఉన్న టీవీఎస్ వాహనాల షోరూమ్‌లో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. షోరూమ్‌తో పాటుగా గోడౌన్‌లో ఉన్న సుమారు 300ల వరకు ద్విచక్రవాహనాలు దగ్ధమైనట్లు సమాచారం. తెల్లవారు జామున మొదటి అంతస్తులో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు వచ్చాయి. క్షణాల్లో అవి గొడౌన్‌కు విస్తరించాయి. ఇది గమనించిన సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే భద్రతా సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. మూడు ఫైరింజన్లు ఘటనా స్థలానికి చేరుకుని మంటల అదుపులోకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నించాయి. ఫ్రీఫ్యాబ్రిక్ పద్ధతిలో నిర్మించిన షోరూమ్ కావడంతో మంటల వేగంగా విస్తరించినట్లు అగ్నిమాపక సిబ్బంది చెబుతున్నారు. గోదాములో సాధారణ టూ వీలర్లతో పాటు ఎలక్ట్రిక్ వాహనాలు కూడా పెద్ద సంఖ్యలో ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయని తెలిపారు. విజయవాడలోని చెన్నయి- కోల్‌కత్తా జాతీయ రహదారిపై స్టెలా కాలేజీ సమీపంలో ఈ షోరూమ్ ఉంది. విజయవాడతో పాటు ఎన్టీఆర్, కృష్ణాజిల్లాలకు చెందిన టీవీఎస్ వాహనాలకు ఇదే ప్రధాన కార్యాలయం. దాంతో వందల సంఖ్యలో ద్విచక్రవాహనాలు ఇక్కడి గోడౌన్‌లో ఉంచుతారు. ద్విచక్ర వాహనాల షోరూమ్‌తో పాటు సర్వీస్ సెంటర్‌లను కూడా ఇదే ప్రాంతంలో నిర్వహిస్తున్నారు. పెట్రోలు మోటారు వాహనాలు ఉంచే గోడౌన్ పక్కన పెద్దసంఖ్యలో ఎలక్ట్రిక్ వాహనాలు ఉంచి, వాటికి చార్జింగ్ పెట్టడం వలన ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చునంటున్నారు. అందువలనే ఒకే ప్రాంగణంలో గోడౌన్, షోరూం, సర్వీసు సెంటరు ఉండటంతో వందల సంఖ్యలో ఇక్కడుంచి వాహనాలు దగ్ధమయ్యాయి. నష్టం ఏ మేరకు అనేది అంచనా వేస్తున్నారు.

# అలిపిరి కాలినడక దారిలో ఇసుప కంచె ఏర్పాటు చేయాలి

## హైకోర్టులో పిటిషన్ దాఖలు

**విజయవాడ, ఆగస్టు24, ప్రభాతవార్తప్రతినిధి** :తిరుమలకు అలిపిరి కాలినడక దారిలో ఇసుప కంచె ఏర్పాటు చేయాలని కోరుతూ టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు భాను ప్రకాశ్‌రెడ్డి ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. హైకోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది.

వచ్చే సోమవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిగే అవకాశం ఉంది. అలపిరి కాలినడక దారిలో ఇటీవల లక్షిత అనే బాలికను చిరుతపులి పొట్టనబెట్టుకుంది. అంతకు ముందు చిరుత దాడిలో ఒక బాలుడు గాయపడ్డారు. ఈ ఘటనలను భాను ప్రకాశ్‌రెడ్డి తన పిటిషన్‌లో ఉటంకిస్తూ ఇటువంటి భయానక పరిస్థితులనుంచి నడక దారి భకు ్తలకు రక్షణ కల్పించేందుకు మార్గమంతటా అడవి వైపుకు ఇనుప కంచేను నిర్మించాలని భాను ప్రకాశ్‌రెడ్డి తన పిటిషన్‌లో కోరారు. భక్తులను చిరుత పులుల బారి నుంచి కాపాడాలని కోరారు,

చిరుతదాడిలో ప్రాణాలు కొల్పోయని బాలిక లక్షి కుటుంబానికి రూ.1కోటి పరిహారం అందించాలని డిమాండ్ చేసారు. ఇనుప కంచె వేసేలా టీటీడీ, అటవీశాఖ అధికారులను ఆదేశించాలని తన పిటిషన్‌లో భాను ప్రకాశ్‌రెడ్డి కోరారు.,

# తిరుమల తొలి పౌరుడు తిరుమలనంబి

## ఆచార్య చక్రవర్తి రంగనాథన్

## వేడుకగా తిరుమలనంబి 1050వ అవతార మహోత్సవాలు

**తిరుమల, ఆగస్టు24ప్రభాతవార్త ప్రభాతవార్త:** తిరుమల శ్రీవారికి పుష్పకైంకర్యం, మంత్రపుష్ప కైంకర్యం, వేదపారా యణ కైంకర్యం, ఇతర కైంకర్యాలు చేసి తిరుమలతొలి పౌరుడిగా శ్రీతిరుమలనంబి నిలిచారని తిరుపతిలోని జాతీయ సంస్కత విశ్వ విద్యా లయం ఆచా ర్యులు ఆచార్య చక్రవర్తి రంగనాథన్ పేర్కొన్నారు. ప్రముఖ వైష్ణవాచార్యులు శ్రీతిరుమల నంబి 1050వ అవతార మహోత్సవం గురువారం తిరుమలలోని శ్రీవారి ఆలయ దక్షిణ మాడవీధిలో గల శ్రీ తిరుమలనంబి ఆలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కీలకోపన్యాసం చేశారు. శ్రీవారికి కైంకర్యాలు చేసేందుకు శ్రీ తిరుమలనంబి 973వ సంవత్సరంలో తిరుమలకు చేరుకున్నారన్నారు. తన జీవితం మొత్తాన్ని స్వామివారి కైంకర్యానికి అంకితం చేసి శ్రీవారిచేత తాత అని పిలిపించుకున్నారని దీంతో వారికి తాతాచార్య వంశీయులుగా పేరు వచ్చిందని వివరించారు. అనంతరం తిరుమలనంబి జీవితవశేషాలపై పండితులు ఉపన్యసించారు.



**- తిరుమలనంబి దివ్యచరితామృతం పుస్తకావిష్కరణ :** ఈ సందర్భంగా తిరుమలనంబికి సంబంధించిన విశేష అంశాలతో రచించిన తిరుమలనంబి దివ్యచరితామృతం పుస్తకాన్ని ఆవిష్కరించారు. విజయవాడకు చెందిన పాలకొలను వెంకటరామిరెడ్డి ఈ పుస్తకాన్ని తెలుగులో రచించారు. దీన్ని గిద్దలూరుకు చెందిన గంటా మోహన్ రెడ్డి ఆంగ్లంలోకి, బెంగళూరుకు చెందిన రంజని కన్నడ భాషలోకి అనువదించారు. కార్యక్రమంలో తిరుమలనంబి వంశీకులు కృష్ణమూర్తి తాతాచార్యులు, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పురుషోత్తం, తాతాచార్య వంశీయులు పాల్గొన్నారు.




## విఐటి విద్యార్థుల వైపు

# మొగ్గుచూపుతున్న కంపెనీలు

## డాక్టర్ జి.విశ్వనాధన్

**మంగళగిరి, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ప్రతిభావంతులైన విఐటి విద్యార్థుల వైపే దేశంలోని ప్రముఖ కంపెనీల చూపు ఉందని చాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాధన్ అన్నారు. విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో గురువారం ప్లేస్‌మెంట్స్, ఉన్నత విద్యలో విద్యార్థులు సాధించిన విజయాలపై అభినందన కార్యక్రమాని ్న నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విఐటి వ్యవస్థాపకులు చాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉపాది అవకాశాలను మెరుగుపరచడానికి కేరియర్ డెవలప్‌మెంట్ సెంటర్ దోహదపడుతుందన్నారు. ట్రైనింగ్ ్, నైపుణ్యాభివృద్ధికి వివిధ రకాల కోర్సుల్లో శిక్షణ ఇప్పిండంలో కేరియర్ డెవలప్‌మెంట్ సెంటర్ విద్యార్థులకు అండగా ఉంటూ దేశ, విదేశాల్లో అగ్రశ్రేణి కంపెనీల్లో ఉద్యోగం సంపాదించడానికి విద్యార్థులకు సహాయం చేస్తుందని తెలిపారు. అర్హులైన విద్యార్థిని విద్యార్థులకు 100శాతం అకడమిక్, హాస్టల్ ఫీజ్ లతోపాటు ప్రాధమిక వైద్య ఖర్చులను విఐటి యాజమాన్యమే భరిస్తుందని చెప్పారు. ఈఏడాది ఈ స్టార్స్ కార్యక్రమం ద్వారా చదువుకున్న విఐటి విద్యార్థుల్లో 100మంది, విఐటి- ఏపి విశ్వవిద్యాలయ విద్యార్థుల్లో 90శాతం మంది జాతీయ, బహుళజాతి కంపెనీల్లో ఉద్యోగాలను సాధించారని తెలియజేశారు. విఐటి డైరెక్టర్ కేరీర్ డెవలప్‌మెంట్ డాక్టర్ శామ్యూల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్లేస్‌మెంట్ సెల్ విద్యార్థులకు వారి కోర్సు ముగిసిన తర్వాత వారికి నచ్చిన కంపెనీల్లో ఉద్యోగం పొందేందుకు అనేక రకాల అవకాశాలను అందించడానికి కట్టుబడి ఉందన్నారు. ప్రతి సంవత్సరం రిక్రూటింగ్ కంపెనీలు కా ్యంపస్‌కు వచ్చి విస్తృత శ్రేణి ఉద్యోగ అవకాశాల కోసం ప్లేస్‌మెంట్ ప్రక్రియ ప్రారంభిస్తాయని, చాల మంది విద్యా ర్థులు సూపర్ డ్రీమ్ (సంవత్సరానికి 10లక్షలకు పైగా జీతం డ్రీమ్ ఆఫర్‌లతో ఉద్యోగాలను సాధిస్తారని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సంస్థలు ప్రాంగణ ఎంపికల్లో విఐటి విద్యార్థులనే అధికంగా ఎంపిక చేస్తున్నాయని వివరించారు. 2022-2023లో విఐటి ప్రాంగణ ఎంపికల్లో 900కంపెనీలు దాదాపు 14500ప్లేస్‌మెంట్ ఆఫర్‌లను అందించగా, అందులో దాదాపు 4500మంది విద్యార్థులు సూపర్ డ్రీమ్ (సంవత్సరానికి 10లక్షలకు పైగా జీతం, 3500మంది విద్యార్థులు సంవత్సరానికి 6లక్షలకు పైగా జీతంతో, 6500 విద్యార్థులు రెగ్యులర్ ఆఫర్‌లతో ఉద్యోగాలను సాధించారని తెలిపారు. గరిష్టంగా 1.02కోట్ల ప్యాకేజిని మోటార్ కంపెనీ ఆఫర్‌చేసిందని వివరించారు. విఐటి-ఏపి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్ వి కోటారెడ్డి మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ కంపెనీలు, బహుళజాతి సంస్థలు విఐటి-ఏపి విశ్వవిద్యాలయ విద్యార్థులపై చూపుతున్న విశ్వాసం పట్ల హర్షం వ్యక్తంచేశారు. వరి ్సటీ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ దేశంలోని రిక్రూటర్లు అత్యధికంగా కొరుకునే క్యాంపస్‌లలో విఐటి-ఏపి విశ్వ విద్యాలయం ఒకటన్నారు. విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో ప్రతిబ్యాచ్‌లో మహిళా అభ్యర్థుల అగ్రశ్రేణి కంపెనీల నుండి గొప్ప ప్లేస్‌మెంట్ సాధిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టీ, విఐటి-భోపాల రమణి బాలసుందరం, డాక్టర్ ఎస్ఎ ంఒకె ఆజాద్, డాక్టర్ అనుప్రియ, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ అనిల్ నేగి, విద్యారు ్థలు, డీన్స్, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య రామకృష్ణారెడ్డికి ప్రపంచ శాస్త్రవేత్తల జాబితాలో చోటు

**అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త బ్యూరో** సాన్ఫోర్డ్ వర్సిటి (అమెరికా) రూపొందించే ప్రపంచ శాస్త్ర వేత్తల జాబితాలో ఎస్కేయూ ఫిజిక్స్ విభాగం విశ్రాంత ఆచార్యులు రాజూరు రామకృష్ణరెడ్డికి, రెండు సంవత్సరాలు వరుసగా చోటు దక్కింది. 2023 సంవత్సరానికి ఈ నెలలో విడుదల చేసిన లిస్ట్‌లో ఈయనకు స్థానం దక్కింది. సాన్ఫోర్డ్ యూనివర్సిటీ పేర్కొన్న మోస్ట్ ఇనుఫ్‌వెన్సల్ (మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్) సెంటెస్ట్ జాబితాలో యస్‌కెయు మాజీ ప్రొఫెసర్‌కు ఈ అరుదైన గుర్తింపు దక్కింది. భారతదేశంలో అన్ని శాస్త్ర శాఖల్లోను కలిపి 3,500 మందికి ఈ స్థానం దక్కింది. ఈ జాబితాను రూపొందించడంలో రెండు లక్షలకు పైగాప్రపంచ శాస్త్రవేత్తల డేటాను పరిగణలోకి తీసుకోవడం జరిగింది. యస్‌కెయులో 30 సంవత్సరాలు భౌతిక శాస్త్ర విభాగంలో పరిశోధనలు చేసి, ఇస్రో , డియస్‌టి, యుజిసి సంస్థల ఆర్థిక సాయంలో భారీ రీసెర్చి ప్రాజెక్టలను చేపట్టారు. మెటీరియన్, సెపోక్ట్రోస్కోపీ, వాతావరణ శాస్త్ర రంగాల్లో పరిశోధనలు చేసి 252కుపైగా అంతర్జాతీయ, జాతీయ జర్నల్ ్సలో రిసెర్చి ఆర్టికల్స్‌ను ప్రచురించారు. వీరికి హెచ్ ఇండెక్స్ 42, గూగుల్ స్కాలర్ (అనులేఖనాలు) 5865 కలిగియున్నారు. యుజిసి రీసెర్చి అవార్డు, ఎన్విరాన్‌మెంటర్ శాస్త్ర వేత్త అవార్డు, హు ఈజ్ హు సైన్స్ అండ్ ఇంజినీరింగ్ గుర్తింపు, ఉత్తమ అధ్యాపక అవార్డు, యుజిసి, బిఎస్ఆర్, ఫ్యాకల్టీ ఫెలోషిప్ పురస్కారాలను వీరు పొందారు. 22 పిహెచ్‌డిలు, 10 ఎంఫిల్‌లు ఈ పర్యవేక్షణలో పొందారు. సాహిత్యం, శాస్త్రీయ అంశాలలో నిండిన 12కు పైగా పుస్తకాని ్న, పరిశోధనకు సంబంధించిన 11 పుస్తకాలు అమెరికా, జర్మనీలలో ప్రచురించడం జరిగింది. అమెరికా, రటేగ్గర్స్, దక్షిణాఫ్రికా యూనివర్సిటీ ఆఫ్ క్వాజుల్ నటాల్‌ల సదస్సులో ముఖ్యవక్తగా ప్రసంగించారు. యోగి వేమన, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాలకు రిజిస్ట్రార్‌గా పని చేశారు.



# దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రంతో రూ.100నాణెం 28న ఆవిష్కరణ

## దగ్గుపాటి పురందేశ్వరి, చంద్రబాబుతో పాటు హాజరవుతున్న ఎన్టీఆర్ కుటుంబసభ్యులు

**విజయవాడ, ఆగస్టు28, ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రంతో రూపొందించిన రూ. 100 నాణెంను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరిస్తారు. రాష్ట్రపతి భవనంలో జరిగే ఈ కార్యక్రమానికి ఈ నాణెం ముద్రణకు కీలకంగా వ్యవహరించిన మాజీ కేంద్రమంత్రి దగ్గుపాటి పురంద్రేశ్వరితో పాటు ఎన్టీఆర్ కుమారులు, కుమార్తెలు, వారి పిల్లలు ఇతర కుటుంబ సభ్యులు హాజరవుతారు. ఏపీ మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమానికి హాజరవుతారు. ఇదే కార్యక్రమానికి ఎన్టీఆర్ కుమారులతో పాటు, ఆయన మనవలు హాజరవుతారు, ఎన్టీఆర్ కుమారుల్లో ఒకరైన నటుడు, ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణతో పాటు ఆయన సోదరులు సాయికృష్ణ, రామకృష్ణ తదితరులు హాజరవుతారు. ఎన్టీఆర్ కుమారుల్లో ఒకరైన దివంగత హరికృష్ణ కుటుంబం నుంచి ఆయన కుమారులు హీరో నందమూరి తారకరామారావు, ఆయన అన్న మరో హీరో నందమూరి కల్యాణ్‌రామ్‌లు ఎన్టీఆర్ నాణెం ఆవిష్కరణ హాజరవు తారంటున్నారు, మొత్తంగా 100మంది ఈ కార్యక్రమానికి హాజరవుతారని ఎన్టీఆర్ కుమార్తె, ఏపీ బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంద్రేశ్వరి తెలిపారు. ఇది ఎన్టీఆర్‌కు లభించిన విశేష గౌరవం అన్నారు. తమ విజ్ఞప్తిని మన్నించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఎన్టీఆర్ కుమార్తెగా తన తండ్రికి దక్కిన అరుదైన గౌర వంగా తాను భావిస్తున్నట్లు తెలిపారు. ఈ నాణెం ముద్రణకు గతంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హైదారాబాద్‌లో మింట్‌కు ఆదేశాలు జారీ చేసారు. 50శాతం వెండి. 40శాతం రాగి. 5శాతం నికెల్, 5శాతం రాగితో ఈ నాణెం రూపొందింది. అధికారికంగా ఈ నాణెంను రాష్ట్రపతి భవన్‌లో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ద్రౌపది ముర్ము ఆవిష్కరిస్తారు.

# శ్రీశైలదేవస్థానానికి ఐ.ఎస్.ఓ ధృవీకరణ

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు24, ప్రభాతవార్త** శ్రీశైలదేవస్థానానికి పలు ఏడు విభాగాలలో ఐ.ఎస్.ఓ దృవికరణలు లభించాయి. కాగా గురువారం నాడు ఏపి ఉపముఖ్యమంత్రి మరియు దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, శ్రీశైల దేవస్థానం ఈఓ ఎస్.లవన్నలకు సంయుక్తంగా హెచ్.వై.ఎం.ధృవీకరణ సంస్థ ప్రతినిధుల బృందం దేవస్థాన అయా కార్యకలాపాలను క్షణంగా పరిశీలించి ఈ ధృవికరణలను అందిచడం జరిగింది. గతంలో జారీ చేయబడిన ధృవీకరణల కాలపరిమితి ముగిసిన కారణంగా తిరిగి ఈ ధృవీకరణలను అందజేయడం జరిగింది. ఐ.ఎస్.ఓ-9001: క్వాలిటి మేనేజ్‌మెంట్ ధృవీకరణ, ఐ.ఎస్.ఓ-14001: ఎన్విరాల్‌మెంటల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ధృవీకరణ, ఐ.ఎస్.ఓ-45001 ఆకుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టి మెజర్స్, ఐ.ఎస్.ఓ-22000:ఫుడ్‌సేఫ్టి మేనేజ్‌మెంట్ సిస్టమ్ ధృవీకరణ, ఐ.ఎస్.ఓ-27001: ఇన్ఫర్మేషన్ సెక్యూరిటి మేనేజ్‌మెంట్ ధృవీరణ, ఐ.ఎస్.ఓ-50001:ఎనర్జి మేనేజ్‌మెంట్ సిస్టమ్ ధృవీకరణ, దృవికరణు అందజేయడం జరిగింది.


# సిఎం జగన్‌ను కలిసిన విలువిద్యా క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖ



**విజయవాడ, ఆగస్టు24, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచస్థాయిలో విలు విద్యా క్రీడలో పలు పతకాలు సాధించిన మన రాష్ట్రానికి చెందిన వెన్నం జ్యోతి సురేఖను సీఎం జగన్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని విశ్వవిఖ్యాతం చేస్తున్న ఆమెను అభినందించారు. ప్రభుత్వపరంగా ఆమెకు అన్ని విధాలుగా సహకరింస్తామని తెలిపారు. వెన్నం జ్యోతి సురేఖ. తన తండ్రి వెన్నం సురేంద్రకుమార్‌తో కలిసి సీఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో కలుసుకున్నారు. ఇటీవల బెర్లిన్‌లో జరిగిన వరల్డ్ అర్చరీ చాంపియన్ షిప్, ప్యారిస్‌లో జరిగిన అర్చరీ వరల్డ్ కప్‌లో పలు పతకాలు జ్యోతి సురేఖ సాధించింది. తాను అంతర్జాతీయ స్థాయిలో సాధించిన పతకాలను ఆమె సీఎం జగన్‌కు చూపించింది. అంతర్జాతీయ వేదికలపై ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను ఎలుగెత్తి చాటడంపట్ల సురేఖను సీఎం జగన్ ప్రశంసిచారు. విలు విద్యలో ఆమె సాధిస్తున్న ప్రతి విజయాన్ని ఒక స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని అద్భుత విజయాలు సాధించాలన్నారు. ఆమె క్రీడల్లో రాణించడానికి ప్రభుత్వం సహకరిస్తామని తెలిపారు. సాధనకు అవసరమయ్యే రీతిలో సహకారాన్ని అందిస్తామన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెన్నం జ్యోతిరేఖకు డిప్యూటీ కలెక్టర్ పోస్టింగ్‌ను ఇచ్చింది. పలు సదుపాయాలు కల్పిస్తామని వెల్లడించారు. తనకు ఇంతగా సహకరిస్తున్న ముఖ్యమంత్రికి వెన్నం సురేఖ ధన్యవాదాలను తెలియజేసింది.

# రాజకీయాల్లో వ్యక్తిగత దూషణ తగదు

## సినీ నటుడు సుమన్



**తిరుపతి, ఆగస్టు24 ప్రభాత వార్తప్రతినిధి:** రాజకీయాల్లో వ్యక్తిగత దూషణ చాలా హేయ నీయమని సినీనటుడు సుమన్ ఉద్ఘాటించారు. తిరు పతికి వచ్చిన ఆయన మాట్లాడుతూ చంద్రబాబు విజన్ ఉన్న వ్యక్తి అని ఏపిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది చంద్రబాబేనని తెలిపారు. రాజకీయల్లో వ్యక్తిగత విమర్శలు సరైందికాదని రజనీకాంత్‌ను టార్గెట్ చేసి మాట్లాడటం బాధ కలిగించింది. రాజకీయాలతో సంబంధం లేని రజినీకాంత్‌పై బురద జల్లుతున్నారని చెప్పారు. పవన్‌కల్యాణ్ మూడు పెళ్లిళ్ళు చేసుంటే తప్పేంటని పెళ్ళి చేసుకున్నవారికి లేనిబాధ మీకెందుకని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో వ్యవహరించాలని సూచించారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా కేరళకు మరో జత ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 24 ప్రభాతవార్త** కరళ రాష్ట్ర ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఓనం పండుగ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే తెలుగు రాష్ట్రాల మీదుగా కాచిగూడ-కొల్లాం-కాచిగూడ మధ్య మరో జత ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 28న సోమవారం సాయంత్రం 5:30 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరే నెంబర్ 07044 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు కొల్లాంకు మంగళవారం రాత్రి 11:20 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణలో ఈ నెల 30న బుధవారం సాయంత్రం 7:00 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరే నెంబర్ 07045 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ గురువారం అర్ధరాత్రి (శుక్రవారం తెల్లవారుజామున) 12:30 గంటలకు కాచిగూడకు చేరుకుంటుంది. ఈ రైలు మార్గ మధ్యంలో సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, సేరం, చిత్తాపూర్, రాయచూరు, మంత్రాలయం రోడ్, గుంతకల్లు, తాడిపత్రి ఎర్రగుంట్ల, కడప, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, జోలార్ పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, ఆల్వే, ఎర్నాకులం టౌన్, కొట్టాయం, చెంగనస్సేరి, తిరువళ్ల, చెంగనూరు, మవేళికర, కాయకులం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# దక్షిణామూర్తికి ప్రత్యేకాభిషేకాలు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 24 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో గురువారం దక్షిణామూర్తికి భక్తులు దండాలుపెడుతూ మొక్కులు తీర్చుకోగా స్వామికి అభిషేకాలతో జనం కిట కిట లాడాయి. సాధారణంగా గురువారం గురుదక్షిణామూర్తికి షోడషాభిషేకాలు జరపటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో గురువారం ఆలయాలు కిట కిట లాడాయి. గురువుకు, హోమాలు అభిషేకాలు పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది. ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురు దక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.

# సామూహిక వరలక్ష్మీ వ్రతానికి ఘనంగా ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం నిర్వహించుటకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఇఓ కె వి సాగర్‌బాబు గురువారం తెలిపారు. ఆలయంలో నిర్వహించే ప్రత్యేక ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వివరించారు. గతంకన్నా మిన్నగా ఈ ఏడాది శ్రావణిలక్ష్మీ వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించుటకు చర్యలు తీసుకున్నామని ఇఓ తెలిపారు. మహిళల మనోభావాలతో కూడుకున్న ఈ వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసామని పేర్కొన్నారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతి ఏడాది నిర్వహించే సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఈ ఏడాది అక్కడ ఆలయ పునర్నిర్మాణం పనులు జరుగుతున్నందువల్ల ఈ ఏడాది ఆలయానికి సమీపంలోని బ్రహ్మగుడి వద్ద నిర్వహించుటకు నిర్ణయం తీసుకున్నామని ఇఓ సాగర్‌బాబు వివరించారు. ఇక్కడ ఎలాంటి ఇబ్బంది లేకకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో ఇక్కడ కంచికామకోటి పీఠాధిపతులు ఎన్నో సార్లు చాతుర్మాస వ్రతాలను నిర్వహించి ఈ ప్రాంతాన్ని పునీతం చేసారన్నారు. అలాంటి ప్రదేశంలో ఈ ఏడాది పూజలు ఏర్పాటుచేసామన్నారు. అంతేకాక ఈ ఏడాది బ్రహ్మగుడి వద్ద పూజలు జరుపుకున్న వారికి ఆలయంలోని అమ్మవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసామని వివరించారు. వరుణుడు మబ్బులేసుకొని ఉండటంతో వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. రాత్రి వేళల్లో వర్షం కురుస్తుందని కాబట్టి ముందుజాగ్రత్తగా రేకుల షెడ్డులను నిర్మించామని తెలిపారు. ఇప్పటికే చలువ పందిళ్ళు ఏర్పాటు చేసామన్నారు. కుంభవృష్టి కురిసినా మహిళా భక్తులకుఎలాంటి ఇబ్బంది లేకకుండా ప్రశాంతంగా పూజలు జరుపుకోవటానికి ఏర్పాట్లు చేసామన్నారు. 5వేల మంది హాజరౌతారనే అంచనాలతో ఏర్పాట్ల ను చేపట్టామని వివరించారు. పూజలు శుక్రవారం ఉదయం 7 గంటల నుంచే ప్రారంభిచుటకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. ఇక మహిళా భక్తులు వేచి ఉండటానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు కుర్చీలు ఏర్పాటు చేసామని వివరించారు. స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో ఇక్కడ వ్రతాన్ని నోచుకునే మహిళా భక్తులకు వాయనాలు అందించేందుకు కూడా ఏర్పాట్లుచేసామన్నారు. మహిళలు పూజా మండపానికి రావటానికి, బయటకువెళ్ళటానికి ంరెండు మార్గాలు ఏర్పాటు చేసామని వివరించారు. రెండేళ్ళుగా కరోనా కారణంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఏకాంతంగా నిర్వహించామని ఈ ఏడాది మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఇఓ సాగర్‌బాబు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం సారద్యంలో 'శ్రావణి లక్ష్మీ సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని' కొన్ని దశాబ్దాలుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఆలయాల్లో ఉత్సవాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆదేశించారని ఈ మేరకు తాముచర్యలు తీసుకుంటున్నామని ఇఓ సాగర్‌బాబు తెలిపారు. ఈ నేపథ్యంలోనే వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో పూజలు జరుగుతాయా? లేదా? అనే సందిగ్ధతను వీడి ప్రత్యేక ఏర్పాట్లు చేసామని వివరించారు.

# 'భగవంత్ కేసరి' మ్యూజికల్ ప్రమోషన్స్



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెసఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్‌స్క్రీన్స్ డెడ్లీ కాంబినేషనర్‌లో ఎదురుచూస్తున్న చిత్రం భగవంత్ కేసరి.. మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభం అయ్యాయి. సాహుగారపాటి, హరీష్‌పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్‌సింగిల్ గణేష్ సాంగ్ సెప్టెంబర్ 1న విడుదల కానుంది.. పోస్టర్‌లో మునుపెన్నడూచూడని విధంగా డ్రమ్స్ కొడుతూ బాలకృష్ణ కన్పించారు.. బాలకృష్ణ తెలంగాణ యాసలో డైలాగులు చెబుతూ అలరించారు. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలీల కీలక పాత్రలో కన్పించనుంది.. దసరా కానుగా ఈచిత్రం అక్టోబర్ 19న విడుదల కానుంది.

## మా 'పుష్ప'కు జాతీయ అవార్డు గర్వంగా ఉంది

### -మైత్రీమూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్



అల్లు అర్జున్‌గారికి జాతీయ ఉత్తమ నటుడు అవార్డు రావటం ఆనం దంగా ఉందని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్‌యెర్నేని, వై.రవి శంకర్ సంతోషం వ్యక్తంచేశారు.. 69 ఏళ్లలో తొలిసారి ఒక తెలుగు హీరోకి జాతీయ అవార్డు రావటం, అందులోనూ మేం నిర్మించిన పుష్పచిత్రంతో ఈ అవార్డు రావటం చాలా గర్వంగా ఉంద న్నారు. ఇదొక చరిత్రగా నిలిచి పోతుందన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించి పుష్ప దిరైజ్, ఉప్పెన చిత్రాలు 2021 సంవత్సరానికి మూడు జాతీయ అవార్డులను కైవసం చేసుకుంది.. పుష్పలో నటనకు గానూ జాతీయ ఉత్తమ నటుడు అవార్డును ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ సొంతం చేసుకున్నారు. జాతీయ అవార్డు అందుకున్న తొలి తెలుగు నటుడిగా ఆయన చరిత్ర సృష్టించారు. అలాగే పుష్ప చిత్రానికి సంగీతం అందించిన దేవిశ్రీ ప్రసాద్ ఉత్తమ సంగీత దర్శకుడిగా అవార్డు గెలుచుకున్నారు. అలాగే జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఉప్పెన చిత్రం అవార్డును కైవసం చేసుకుంది.

# జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్




69వ జాతీయ చలనచిత్ర అవార్డుల విజేతలను గురువారం రాత్రి న్యూఢిల్లీ లోని నేషనల్ మీడియా సెంటర్‌లో ప్రకటించారు. క్యాలెండర్ ఇయర్ 2021లో అన్ని భాషల్లో నిర్మించిన ఉత్తమ భారతీయ చిత్రాల కు అవార్డులను ప్రకటించారు. 1 జనవరి 2021 నుంచి 30 డిసెంబర్ 2021 మధ్య సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికెట్ (సిబి ఎస్‌సి) ద్వారా ధృవీకరించబడిన ఫీచర్, నాన్‌ఫీచర్ కేటగిరి సినిమాలు అవార్డులను అర్హమైనవి. 69వ జాతీయ చలనచిత్ర అవార్డుల పూర్తి విజేతల జాబితాలో ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటీమణు లుగా ఆలియా-కృతి అవార్డులను గెలుచు కున్నారు. ఆర్.మాధవన్ దర్శకత్వం వహిం చి నటించిన రాకేట్రీ చిత్రం ఉత్తమ చిత్రంగా జాతీయ అవార్డును గెల్చుకుంది.

## వివిధ విభాగాల్లో విజేతలు

ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: రాకేట్రీ, ఉత్తమ దర్శకుడు : నిఖిల్ మహాజన్, గోదావరి, సంపూర్ణ వినోదాన్ని అందించే ఉత్తమ ప్రజాదారణ పొందిన చిత్రం: ఆర్‌ఆర్‌ఆర్, నేషనల్ ఇంటిగ్రేషన్: ది కాశ్మీర్ ఫైల్స్‌కు ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా నర్గీస్‌దత్ అవార్డు, ఉత్తమ రాబారి, (ఛెలో షో), ఉత్తమ తొలి దర్శకుడిగా ఇందిరాగాంధీ అవార్డు: మెప్పడియాన్ (విష్ణుమోహన్), ఉత్తమ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (పుష్ప), ఉత్తమ సంగీత దర్శకత్వం (నేపథ్య సంగీతం): ఎంఎం కీరవాణి (ఆర్‌ఆర్‌ఆర్), ఉత్తమ నేపథ్య గాయకుడు: కాలభైరవ (ఆర్‌ఆర్‌ఆర్), ఉత్తమ నేపథ్య గాయని: శ్రేయా ఘోషల్( ఇరవిన్ విజల్), బెస్ట్ లిరిక్స్: చంద్రబోస్, కొండపొలం దమ్ డాండాం, ఉత్తమ కొరియోగ్రఫీ: ప్రేమ్‌రక్షిత్

**ఉత్తమ జాతీయ నటీమణులుగా ఆలియాభట్-కృతిసనోన్ ఎంపిక**

**6 అవార్డులు సొంతం చేసుకున్న ఆర్‌ఆర్‌ఆర్:**





నటుడు: అల్లు అర్జున్ (పుష్ప), ఉత్తమ నటి: ఆలియాభట్, గంగూబాయ్ కతియావాడి మరియు కృతిసనన్ (మిమీ), ఉత్తమ సహాయనటుడు: పంకజ్ త్రిపాఠి, మిమీ, ఉత్తమ సహాయ నటి: పల్లవి జోషి (ది కాశ్మీర్ ఫైల్స్). ఉత్తమ చైల్డ్ ఆర్టిస్టు భవిన్ (ఆర్‌ఆర్‌ఆర్), ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్: శ్రీనివాస్ మోహన్ (ఆర్‌ఆర్‌ఆర్), ఉత్తమ స్టంట్ కొరియోగ్రఫీ: ఆర్‌ఆర్‌ఆర్, ఉత్తమ తెలుగు చిత్రం: ఉప్పెనతోపాటు పలువిభాగాల్లో వివిధ భాషలకు చెందిన చిత్రాలు ఎంపికయ్యాయి. కాగా కోవిడ్-19 కారణంగా అవార్డుల వేడుకలు రెండేళ్లుగా ఆలస్యం అయ్యాయి. 2022లో 68 జాతీయ అవార్డులు, క్యాలెండర్ ఇయర్ 2020లో విడుదలైన ఉత్తమ భారతీయ చిత్రాలను సత్కరించారు. తమిళ చిత్రం సూరరై పొట్రు ఉత్తమ చిత్రంగా అత్యున్నత బహుమతిని గెల్చుకుంది. అందరూ ఎదురుచూసిన ఉత్తమ నటుడు అవార్డును పుష్ప మూవీలో నటించిన అల్లు అర్జున్ సొంతం చేసుకున్నారు.. దీంతో ఆయనపై ఫ్యాన్స్‌తోపాటు ఆడియెన్స్ అందరూ కూడ సోషల్‌మీడియా మాధ్యమాల ద్వారా ప్రశంసలు కురిపిస్తున్నారు. దర్శకదీరుడు ఎస్‌ఎస్ రాజమౌళి దర్శకత్వంలో యంగ్‌టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోలుగా తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ సెన్సేషనల్ మూవీ ఆర్‌ఆర్‌ఆర్.. గత ఏడాది రిలీజై బాక్సాఫీసు వద్ద సంచలన విజయం అందుకోవటంతోపాటు నాటు నాటు సాంగ్‌తో ఏకంగా ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఈమూవీ తాజాగా 69వ జాతీయ అవార్డుల్లో భాగంగా మొత్తం 6 కేటగిరీల్లో అవార్డులను సొంతం చేసుకుంది.

## సోనూసూద్ ప్రోత్సాహంతో పైలట్ అయ్యాడు..



సోనూసూద్ తన దాతృత్వంతో, సేవాగుణంతో నిజజీవితంలో హీరోగా పేరు తెచ్చుకున్నారు. ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపారు. కాగా పైలట్ కావాలనుకున్న ఒక సామాన్యుడి కలను సాకారం చేశారాయన.. ఆ వ్యక్తి పైలెట్‌గా ఏవియేషన్‌న అకాడమీలో గ్రౌండ్ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేస్తున్నారు. సోనూ సూద్ నాకు సహాయం చేశారు.. ఆయ స్ఫూర్తితోనే ఆయన ఫౌండేషన్‌కు అభ్యర్థించిన వెంటనే నేను ఆర్థికసాయం పొందాను.. అని అతను వివరించాడు.. అతన్ని ఒక పైలెట్‌ను చేసింది.

## 'స్కంద' ప్రీరిలీజ్ థండర్ డేట్

బోయపాటి శ్రీను మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో ఫ్యామిలీ ఆడియెన్స్‌ను మెప్పించటంలో దిట్ట.. ఇపుడు స్కంద కోసం ఎనర్జిటిక్, మాస్ ఉస్తాద్ రామ్ పోతినేనితో చేతులు కలిపారు. స్కంద మూవీ కోసం అన్‌బిలీవబుల్‌గా మాసన ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. రాపో డిఫరెంట్ షేడ్స్‌లో కన్పిస్తు న్నారు. పోస్టర్స్‌లో అల్ట్రా మాస్‌తో పాటు క్లాసన లుక్స్‌లోనూ అదరగొట్టారు. ఈసినిమా ప్రీరిలీజ్ థండర్ ఆగస్టు 26న విడుదల కానుంది.. పోస్టర్‌లో రామ్, శ్రీలీల బ్యూటిఫుల్



కెమిస్ట్రీ పంచుకున్నారు. రామ్ పంచెకట్టులో కన్పించారు, శ్రీలీల హాఫ్‌శారీలో హోమ్లీగా ఉంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తోశ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జీస్టూడియోస్ సౌత్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న విడుదల కాబోతోంది.

## మళ్లీ ఇంట్రడ్యూస్ అవుతున్నా:

కార్తికేయ గుమ్మకొండ, నేహాశెట్టి జంటగా నటించిన చిత్రం బెదరులంక 2012.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సి.యువరాజ్ సమర్పణలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించారు. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శుక్రవారం ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరో కార్తికేయ మాట్లాడుతూ, ఈచిత్రంలో మరోసారి ఇంట్రడ్యూస్ అవుతున్నానని అన్నారు. ఈ కథను ఆడియెన్స్ వందశాతం ఎంజాయ్ చేస్తారని,




ఆలోచిస్తారని అన్పించింది.. జీవితంపై క్లాక్స్‌కు ఉన్న క్లారిటీ సినిమాలో కన్పిస్తుందన్నారు. ప్రతిసినిమాకు కష్టపడుతున్నానని, ఈసినిమాకు రిలాక్స్ కావచ్చని అన్నారు. నిజాయితీగా ఓ కొత్త సినిమా తీశామనానరు. దీన్ని ప్రేక్షకులు సపోర్ట్‌చేస్తే ఇలాంటి ప్రయోగాలు చేయటానికి మరింత ఉత్సాహం వస్తుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు క్లాక్స్, బింబిసార దర్శకుడు వశిష్ట మల్లిడి, హీరోయిన్ నేహాశెట్టి, చిత్ర నిర్మాత బెన్నీ ముప్పానేని, కలర్‌ఫోటో దర్శకుడు సందీప్‌రాజ్, బేబీ దర్శకుడు సాయి రాజేష్, కార్తీక్ దండు, ఎల్బీ శ్రీరామ్, నటుడు అజయ్ ఘోష్ తదితరులు మాట్లాడారు.

## 'చీటర్' ఫస్ట్‌లుక్ రిలీజ్



యస్ ఆర్‌ఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి నిర్మాతగా, బర్ల నారాయణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం చీటర్.. ఈసినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని సెప్టెంబర్ 22న విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈసందర్భంగా ఈచిత్రం మొదటి ప్రచార చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు త్రినాధరావు నక్కిన ఆవిష్కరించారు. టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. దర్శకుడు నారాయణ మాట్లాడుతూ, యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందించినట్టు తెలిపారు. నిర్మాత శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, మేం అనుకున్నట్టు సినిమా వచ్చిందన్నారు. మా డైరెక్టర్ అనుకున్నదానికంటే బాగా కష్టపడి పనిచేశారన్నారు. ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. సెప్టెంబర్ 22న థియేటర్లలో ఈచిత్రం విడుదల కానుందని అన్నారు. రేఖా నిరోషా, చంద్రకాంత్ దత్త, నరేందర్ నటించారని తెలిపారు.

## సైకలాజికల్ థ్రిల్లర్ 'స్పార్క్ లైఫ్'



యంగ్ హీరో విక్రాంత్ హీరోగా నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ స్పార్క్ లైఫ్... మెహరీన్ ఫిర్జాదా, రుక్సర్ థిల్లాన్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. విక్రాంత్ హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రాన్ని ఆయనే డైరెక్టు చేయటం విశేషం.. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈసినిమాకు హృదయం ఫేమ్ హేషం అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. మలయాళ విల క్షణ నటుడు సోమ సుందరం విలన్‌గా నటించారు. షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈ భారీ పాన్ ఇండియా మూవీని వరల్డ్ వైడ్‌గా నవంబర్ 17న రిలీజ్ చేయనున్నారు. నాజర్, సుహాసిని మణిరత్నం, వెన్నెల కిశోర్, బ్రహ్మాజీ తదితరులు నటిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈసినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది.



# ఫిడే చెస్‌ఛాంపియన్‌గా కార్ల్‌సన్



**బాకు(అజర్‌బైజాన్):** ఫిడే చెస్ ప్రపంచకప్ ఛాంపియన్‌గా ప్రపంచనంబర్‌వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్ నిలిచాడు. భారత యువ ఆటగాడు ప్రజ్ఞానంద చివరిలోఒత్తిడికి గురికావడంతో విజేతగా రాణించలేకపోయాడు. ట్రైబ్రేక్‌కువెళ్లిన ఫైనల్‌లో కార్ల్‌సన్ దూకుడు చూపించాడు. తొలి రెండుమొదటి మ్యాచ్‌లోనే విజయం సాధించిన కార్ల్‌సన్ రెండోమ్యాచ్‌లోప్రజ్ఞానందకు అవకాశం ఇవ్వలేదు. దీనితోడ్రాకు ఇద్దరూ అంగీకరించారు. ప్రపంచ ఛాంపియన్‌గా నిలవాలని భావించినప్రజ్ఞానంద రన్నరప్‌గా వెనుదిరిగాడు. విజేతగా నిలిచిన కార్ల్‌సన్‌కు రూ.91 లక్షలు, రన్నరప్ ప్రజ్ఞానంద రూ.66 లక్షల ప్రైజ్‌మనీని సొంతంచేసుకుంటారు. కార్ల్‌సన్‌కి ఇదే తొలి వరల్డ్‌కప్ కావడం గమనార్హం. ఫైనల్‌మ్యాచ్ మొత్తం చివరివరకూ ఉత్కంఠగానే సాగింది. తొలుత తెల్లపావులతో పాడిన ప్రజ్ఞానంద ఆరంభంలో కార్ల్‌సన్‌ను ఒత్తిడికిగురిచేసాడు. అయితే సమయం ముగిసేకొద్దీ కార్ల్‌సన్ తన సీనియారిటీని చూపించాడు. దీనితో ఇదే రౌండ్‌లోరెండోమ్యాచ్‌లో విజయం సాధించి ప్రజ్ఞానంద పుంజుకోవాల్సిన అవసరం వచ్చింది. ఇక రెండోగేమ్‌లో కార్ల్‌సన్ తెల్లపావులు, ప్రజ్ఞానంద నల్లపావులతో బరిలోకి దిగారు. అంతకుముందు కార్ల్‌సన్, ప్రజ్ఞానంద మధ్య ఫైనల్‌లో రెండు క్లాసికల్‌గేమ్‌లు డ్రాగా ముగియడంతో ట్రైబ్రేక్లఓభాగంగా ఈరోజు ర్యాపిడ్‌రౌండ్ నిర్వహించారు. తొలిగేమ్ కార్ల్‌సన్ విజేతగా వస్తే రెండోగేమ్‌డ్రాగాముగిసింది. ఒకవేళ రెండోగేమ్ ప్రజ్ఞానంద గెలిస్తే పోరు బ్లిట్జ్‌రౌండ్‌కు వెళ్లేది. కానీ ప్రజ్ఞానంద డ్రాచేసుకోవడంతో కార్ల్‌సన్ విజేతగా నిలిచాడు. ఇప్పటికే ఐదు పర్యాయాలు వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్ గెలిచిన 30 ఏళ్లనార్వే గ్రాండ్‌మాస్టర్ కార్ల్‌సన్‌కు కెరీర్‌లో ఇదే తొలి ఫిడే వరల్డ్‌కప్ టైటిల్.అటు గతంలో పలుమార్లు కార్ల్‌సన్‌ను ఆన్‌లైన్‌చెస్‌లో ఓడించిన ప్రజ్ఞానంద ప్రపంచకప్ సమరంలోముఖాముఃపోరులో ఓడించలేకపోయాడు. దీనితో ప్రపంచకప్ గెలవాలన్న కలలు నెరవేర్చుకోలేకపోయాడు.

## మణికట్టు స్పిన్నర్ చాహల్ లేకపోవడం మంచిదే

### పాక్ మాజీ బౌలర్ డానిష్ కనేరియా



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ కోసం టీమిండియాలో మణికట్టు స్పిన్నర్‌యుజ్వేంద్ర చాహల్‌కు స్థానం లభించకపోవడంపై పలువురుమాజీలు విమర్శలు గుప్పిస్తుంటే పాక్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా మాత్రం బిసిసిఐ,సెలక్టర్ల తీరును సమర్థించాడు.

మిడిల్ ఓవర్లలో వికెట్లు తీస్తూ జట్టుకు అవసరమైన సమయంలో రాణిస్తున్నాడని, చాహల్‌ను కాదని సెలక్టర్లు కుల్దీప్‌ను ఎంపికచేసి సరైన నిర్ణయం తీసుకున్నట్లు ఈ మాజి బౌలర్ కనేరియా అన్నాడు.



ఆసియాకప్‌లో మణికట్టు స్పిన్నర్‌ఉ ఎంపికచేయకపోవడమే మంచిదయిందని ఈ లెగ్‌బ్రేక్ స్పిన్నర్ సంచలన వ్యాఖ్యలు చేసాడు. అయితే ఇద్దరు మణికట్టు స్పిన్నర్లకు స్థానంలేదని ఇకపై కుల్‌చా ద్వయాన్ని ఒకేసారి చూడలేమన్నారు. ఆలాగే మాజీ స్పిన్నర్ హర్బజన్, సునీల్ గవాస్కర్‌వంటి దిగ్గజాలు చాహల్‌ను జట్టులోకి తీసుకోకపోవడంపై విమర్శలుచేసారు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో టీమిండియా స్పిన్నర్లలో చాహల్‌కు మించిన మొనగాడులేడని అలాంటిది తనకు జట్టులో చోటు లేకపోవడం ఏంటని బజీ ఫైర్ అయ్యాడు. ఈనేపథ్యంలోకనేరియా సెలక్టర్ల నిర్ణయాన్ని సమర్థిస్తూ వ్యాఖ్యలుచేయడం గమనార్హం.

## ఈఫిల్‌టవర్ వద్ద ఊర్వశి ప్రపంచకప్ ట్రోఫీ ఆవిష్కరణ




**ముంబయి:** క్రికెట్‌ప్రేమికులకుపరిచయం అక్కర్లేని బాలివుడ్ నటి ఊర్వశిరౌతేలా. రిషబ్‌పంత్‌ను నెట్టింట తనదైనశైలిలో ఆటాడుకున్న ఊర్వశి ఇపుడు వరల్డ్‌కప్‌ప్రమోషన్‌లో భాగంగా ట్రోఫీని అన్నిదేశాల్లోను తిప్పుతోంది. తాజాగాఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌కు చేరిన ప్రపంచకప్‌ట్రోఫీని చారిత్రక ఈఫిల్‌టవర్‌ముందు ఊర్వశి ఆవిష్కరించింది.ప్రపంచకప్‌నును విదేశాల్లో ఆవిష్కరించిన తొలినటిగా ఊర్వశి రికార్డుసాధించింది. ఇలా వరల్డ్‌కప్ ట్రోఫీతో ఉన్న ఫోటోలను ఊర్వశి తన సోషల్‌మీడియా ఖాతాల్లో పంచుకుంది. తనకు అవకాశం ఇచ్చిన ఐసిసికి ధన్యవాదాలుతెలిపింది. ప్రపంచకప్ 2023 ట్రోఫీని ఆవిష్కరించిన తొలి యాక్టర్ ప్యారిస్‌లోని ఈఫిల్‌టవర్‌వద్ద థాంక్యూ ఐసిసి అని ఆమె ఫోటోలు షేర్‌చేసింది. ఊర్వశి షేర్‌చేసిన ఫోటోలతో ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేసారు. నువ్వు భారత్ గర్వించదగ్గ వజ్రానివి అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరికొందరయితే ఇప్పటివరకూ నువ్వుషేర్‌చేసిన ఫోటోల్లో ఇదే బెస్ట్ అంటూ మెచ్చుకుంటున్నారు. వరల్డ్‌కప్ ఆవిష్కరించే ఘనత సాధించడంతోనే ఊర్వశి రౌతేలా ఘనత అర్థం అవుతోందని మరికొందరుఫ్యాన్స్ షేర్‌చేసారు.

## యోయోటెస్ట్‌లో కోహ్లీకి మంచి స్కోర్!




**ముంబయి:** ఆసియాకప్ టోర్నీకోసం నిర్వ హించిన యోయో టెస్ట్‌లో మాజీ కెప్టెన్ రన్‌మెషీన్ విరాట్‌కోహ్లీ మంచి స్కోరు సాధిం చాడు. టీమిండియాకు మొత్తంగా యోయో టెస్టనిర్వహించారు. ఒకప్పుడు జట్టులోకి ఎంట్రీ కావాలంటే యోయోటెస్టులో బిసిసిఐ నిర్దేశించిన స్కోరును తప్పనిసరిగా సాధించాలి. కానీ ప్రస్తుతం ఈటెస్టుకు ప్రాధాన్యత ఇవ్వడంలేదర. ఈ టెస్టులు మరీ కఠినంగా ఉన్నాయన్న విమర్శలనేపథ్యంలో ఈనిర్ణయం తీసుకున్నారు. అయితే ఫిట్‌నెస్‌పరంగా విరాట్‌కోహ్లీ ఎంతో కఠినంగా ఉంటాడు. అందుకే మైదానంలో చిరుతలా కదులుతుంటాడని చెపుతుంటారు. తాజాగా తన యోయోటెస్ట్ ఫలితాలను సోషల్‌మీడియాలో పోస్టుచేసాడు. ఈ టెస్టులో తన స్కోరు 17.2గా వచ్చిందని విరాట్ తెలిపాడు. బిసిసిఐ కనీసం 16.5 పాయింట్లు రావాలని ఆటగాళ్లకు చెపుతోంది. మినీ టోర్నీ సన్నద్ధతకోసం బెంగళూరు క్యాంప్‌కువెళ్లిన ఆటగాళ్లు యోయోటెస్ట్‌ను పాటించారు. ఐర్లాండ్ వెళ్లిన టీమిండియా జట్టు బ్యాటర్లుమినహా ఇతరులంతా జట్టులోకి వస్తారని బిసిసిఐ వెల్లడించింది. ప్రధాన కోచ్‌రాహుల్‌ద్రవిడ్‌తోపాటు ఇతర సిబ్బంది మొత్తం అందుబాటులో ఉంటారని బిసిసిఐ వెల్లడించింది. ఐర్లాండ్ సిరీస్ ఆడిన వారు మినహా ఇతరులంతా ఎన్సీఏకు రావాలని ఆదేశాలు జారీ అయిన సంగతి తెలిసిందే.




## భారత రెజ్లింగ్ సమాఖ్య సభ్యత్వం నిరవధిక రద్దు

**న్యూఢిల్లీ:** రెజ్లింగ్ విభాగంలో ప్రపంచవేదికపై భారత్‌కు షాక్ తగిలింది. భారత రెజ్లింగ్ సమాఖ్య సభ్యత్వాన్ని నిరవధికంగా సస్పెండ్‌చేస్తున్నట్లు యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్‌ప్రకటించింది. సమాఖ్య ఎన్నికలు నిర్వమించడంలో డబ్ల్యుఎఫ్ఐ విఫలం అయినందుకు ప్రతిగా ఈనిర్ణయం తీసుకున్నట్లు యూడబ్ల్యుడబ్ల్యు వెల్లడించింది. ఈ పరిణామాలతో భారత రెజ్లర్లు రాబోయేప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో దేశం తరపున ప్రాతినిధ్యం వహించేందుకు వీలు ఉండదు. సెప్టెంబరు 16 నుంచి ప్రారంభం అయ్యే ప్రపంచ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారతరెజ్లర్లుతటస్థ అథ్లెట్లుగా పోటీ పడాల్సి ఉంటుంది. డబ్ల్యుఎఫ్ఐ ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఎన్నికలు నిర్వహించనందుకుగాను సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు యుడబ్ల్యుడబ్ల్యు భారత సమాఖ్యకు రాత్రి సమాచారం ఇచ్చిందని భారత ఒలింపిక్‌అసోసియేషన్ ప్రతిని ధులు తెలిపారు. మాజీ చీఫ్‌బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై వమిళా రెజ్లర్లు చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలతో డబ్ల్యుఎఫ్ఐ వివాదంలో చిక్కుఉంది. ఈక్రమంలోనే శరణ్‌సింగ్‌ను పదవినుంచి తప్పించాలని ఆందోళనచేయడంతో డబ్ల్యుఎఫ్ఐ ప్యానెల్‌ను ఐఒఎ రద్దుచేసింది.ఇ తర్వాత నిర్వహణభాధ్యతను అడ్‌హాక్‌కమిటీకి అప్పగించింది. ఆగస్టు 27న ఈ కమిటీ ఏర్పాటుకాగా అక్కడినుంచి 45 రోజుల్లోగా డబ్ల్యుఎఫ్ఐ ప్యానెల్‌కు ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని తేలింది.

దీనిపై ఏప్రిల్ 28న యునైడెట్ వరల్డ్ రెజ్లింగ్ స్పందిస్తూ గడువులోగా ఎన్నికలు పూర్తిచేయాలని లేదంటే సస్పెన్షన్‌వేటు వేయాల్సి ఉంటుందని హెచ్చరించింది. అయితే అప్పటినుంచి పలుకారణాలతో ఈ ఎన్ని కలు వాయిదాపడుతూ వస్తున్నాయి. చివరిసారిగా ఆగస్టు 12వ తేదీ ఎన్నికలు నిర్వహిస్తామనిప్రకటించగా దానికి ఒకరోజు ముందు పంజాబ్ హరియాణా హైకోర్టు ఈ ఎన్నికలపై స్టే విధించింది. దీనితో ఎన్నికలు మరోసారి వాయిదాప డ్డాయి. ఈ క్రమంలోనే ప్రపంచ రెజ్లింగ్ సంఘం భారత సభ్యత్వంపై వేటువేసింది.

## వన్డేప్రపంచకప్ ధోనీ ఒక్కడివల్లే రాలేదు: గౌతమ్ గంభీర్

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఒక్కడివల్లనే వన్డేప్రపంచకప్ రాలేదని, జట్టు సమిష్టి ప్రదర్శనతోనే చరిత్రాత్మక విజయం సాధించామని మాజీఓ పెనర్ గౌతమ్‌గంభీర్ స్పష్టంచేసాడు. జట్టులో వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతమాత్రం మంచిదికాదన్నాడు. దురదృష్టంకొద్దీ భారత్‌లోజట్టుకంటే వ్యక్తులకే అధికప్రాధాన్యత ఇస్తారని తెలిపాడు. వ్యక్తిపూజ ఎక్కువకావడంతోనే టీమిండియా పదేళ్లుగా ఒక్క ఐసిసి టైటిల్ గెలవలేకపోయిందన్నాడు. జాతీయ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన గంభీర్ 2011 వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టులోప్రతి ఒక్కరూ రాణించారని, కానీ అందరూ ధోనీ కొట్టిన విన్నింగ్ సిక్స్‌గురించేమాట్లాడతారని అసహనం వ్యక్తంచేసాడు. యువరాజ్‌సింగ్‌కు ఇచ్చే క్రెడిట్ ఇవ్వలేదని, జహీర్‌ఖాన్, సురేష్‌రైనా, మునాఫ్ పటేల్‌ల పరిస్థితికూడా అదేనని చెప్పిన గంభీర్ ఆటోర్నీలో సచిన్ టెండూల్కర్ అత్యధికపరుగులు చేసాడని, దానిగురించి ఎవ్వరూ మాట్లాడరని అన్నాడు. ధోనీ కొట్టిన ఒక సిక్సర్‌గురించే మీడియా మాట్లాడుతుందని ఈనేపథ్యంలో జట్టును విస్మరించారన్నారు. ఆనాడు శ్రీలంకతో వాంఖడేలో జరిగిప ఫైనల్‌లో ధోనీ కొట్టిన సిక్స్‌తో టీమిండియా కప్ గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 50ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 2764 పరుగులుచేసింది.కెప్టెన్ మహేల జయవర్ధనే 88 బంతుల్లో 13 ఫోర్లతో 103 నాటౌట్‌గా నిలిచాడు. లక్ష్యఛేదనలోభారత్ వీరేంద్ర సెహ్వాగ్ ఔట్ అయ్యాడు.సచిన్ టెండూల్కర్ వికెట్లునష్టపోయి కష్టాల్లోపడింది. ఈస్థితిలో గౌతమ్ గంభీర్ 122 బంతుల్లో 9 ఫోర్లుతో 97 పరుగులుచేసాడు. ఆనాటి యువప్లేయర్ కోహ్లీతో 35 పరుగులుచేసి ఇన్నింగ్స్‌ను చక్కబరిచాడు. చివరకు 48.2 ఓవర్లలోనే 277/4 స్కోరుతో మ్యాచ్‌ముగించారు.

TRUE VALUE
MARUTI SUZUKI
A TRUE MILESTONE! TRUE VALUE CELEBRATES THE TRUST OF OVER
50 LAKH HAPPY CUSTOMERS.




CELEBRATING
50 LAKH
HAPPY FAMILIES
Scan to Buy or Sell your car now
376 QUALITY CHECK POINTS
VERIFIED CAR HISTORY
UPTO 1 YEAR WARRANTY & 3 FREE SERVICES*
For enquiry, call 1800 102 1800 | Visit www.marutisuzukitruevalue.com
TRUE VALUE CERTIFIED
*Terms and Conditions apply. Black glass shade on the vehicle is due to lighting effect. Cumulative Sales. Creative visualization. Images used are for illustration purposes only. Car colour may vary due to printing on paper.
**VIJAYAWADA:** MITHRA AUTO AGENCY: 8886063544 | VARUN MOTORS: 9885701729 | **ENIKEPADU:** VARUN MOTORS: 9885104222 | **KANURU:** SANTOSH AUTO: 7799787944, 7799787956 | 7799787967 | **ELURU:** NOVELTY REDDY & REDDY MOTORS: 9533290285 | **BHIMAVARAM:** NOVELTY REDDY & REDDY MOTORS: 9948828555 | **GUNTUR:** JAYALAKSHMI AUTOMOTIVES: 7396669031 | **NELLORE:** VISHNU CARS: 7995088876 | BHARGAVI AUTOMOBILES: 9248788999 | **ONGOLE:** JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433 | **ANDHRA PRABHA COLONY:** MITHRA AUTO AGENCY: 7337540033.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14